ఈనాడు
జోగులాంబ గద్వాల

సోమవారం 14 ఆగస్టు 2017 | 16 పేజీలు

గద్వాల : పిచ్చి మొక్కలు పెరిగి అధ్వానంగా మారిన పుష్కర ఘాట్



జ్ఞాపకాలు పదిలం..
పుష్కర పనులే అధ్వానం

- రూ.కోట్లు వెచ్చించారు.. వృథాగా వదిలేశారు
- తాత్కాలిక మరుగుదొడ్ల వినియోగం లేదు
- విద్యుత్తు సామగ్రి తరలింపుపై స్పష్టత కరవు

న్యూస్‌టుడే, ధరూర్

పుష్కరాలు ప్రతి 12 ఏళ్లకో సారి వస్తాయి.. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని వందల కోట్లు ఖర్చు చేసి ప్రతి పుష్కరాన్ని వైభవంగా నిర్వహిస్తుంది.. కృష్ణా పుష్కరాలు గతేడాది ఆగస్టు 12న ప్రారంభమై 24న ముగియగా.. నేటికి సంవత్సరం గడిచిపోయింది.. ఉమ్మడి పాలమూరు జిల్లాలో 178 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న కృష్ణా పరీవాహక ప్రాంతంలో పాతవి, కొత్తవి కలిపి 52 పుష్కర ఘాట్లు నిర్మించారు. వీటి పరిధిలో లక్షలాది మంది పుణ్యస్నానాలు చేశారు. వచ్చిన వారందరికి వసతులు కల్పించడం కోసం ప్రభుత్వం మొత్తం రూ.762 కోట్లు ఖర్చు చేయగా అందులో దాదాపు 50 శాతం మన పాలమూరు జిల్లాలోనే ఖర్చు చేసింది. మిగతా నిధులు నల్గొండతోపాటు ఇతర రవాణా వసతులు కల్పించటం కోసం ఖర్చు చేసింది. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అలంపూర్ జోగులాంబ ఆలయ సమీపంలోని గొందిమల్ల ఘాట్‌లో పుణ్యస్నానం ఆచరించారు. పుష్కరాల భక్తుల కోసం రహదారులు, తాగునీటి వ్యవస్థ తాత్కాలిక మరుగుదొడ్లు, విద్యుత్తు లైటింగ్ ఇలా ప్రతి అంశానికి రూ.కోట్లలోనే ఖర్చు చేశారు. సరిగ్గా సంవత్సరం తిరిగిన తరవాత రూ.కోట్లతో నిర్మించిన పుష్కర ఘాట్ల వద్ద ఒక్కసారి పరిశీలిస్తే వాటి అధ్వాన పరిస్థితి దర్శమిస్తుంది. పుష్కర ఘాట్ల వద్ద రూ.కోట్లు ఖర్చు చేసి వేసిన టైల్సు, ఇతర సామగ్రి కనిపించడం లేదు. పుష్కరాల 12 రోజుల వరకు అధికార యంత్రాంగం మొత్తం అక్కడే ఉండి కంటికి రెప్పలా చూసుకున్న వారు పుష్కరం పూర్తయిన మరుసటి రోజు నుంచే వాటిని గాలికి వదిలేయడంతో రూ.కోట్ల ప్రభుత్వ నిధులు మట్టిపాలయినట్లయ్యాయి.



కృష్ణమ్మ విగ్రహానికి తొలగించిన టైల్స్

- పుష్కరాల కోసం ఉమ్మడి జిల్లాలోని పలు పుష్కర ఘాట్లకు బీటీ రహదారులను నిర్మిస్తూ అనుసంధానం చేశారు. వాటి కోసం రూ.98 కోట్లు ఖర్చు చేశారు. కొన్ని రహదారులు ఇంకా సంవత్సరం కూడా గడవకముందే బీటీ లేచిపోయి గుంతలమయంగా మారడంతో వాటిని ఆర్‌అండ్‌బి, పంచాయతీరాజ్ శాఖ అధికారులు మళ్లీ మరమ్మతులు చేస్తున్నారు. కొన్ని సర్వీస్ రహదారులైతే మరి అధ్వానంగా ఉపయోగంలోకి రాకుండా పోయాయి.
- ఉమ్మడి జిల్లాలో 52 ఘాట్లను ..మిగతా 3లో

సర్కారు బడులు
సాంకేతిక సొబగులు

- మండల విద్యాధికారులకు సిమ్‌కార్డులు
- పాఠశాలల బలోపేతం లక్ష్యంగా అడుగులు

"మూత్రశాలలకు మరమ్మతులు లేక అలంకారప్రాయంగానే దర్శనం.. ఏళ్ల తరబడి నిధులు లేక శిథిలమే.. ఒకటి.. రెంటికి ఇక్కట్లే.. బాలికల పరిస్థితి మరింత దారుణం.."


– విద్యార్థుల ఆవేదన

"కృత్యాధార బోధనతో పాఠాలు బోధించాలన్నా, ఏ చిన్న కాగితం కొనుగోలు చేయాలన్నా నిధుల లేమితో ఇబ్బంది. పేద విద్యార్థులపై తప్పని ఆర్థికభారం.. సొంత ఖర్చులతోనే కాలం వెళ్లదీస్తున్నాం."

– ఉపాధ్యాయుల ఆందోళన

న్యూస్‌టుడే, గద్వాల గ్రామీణం

ఇవీ సర్కారు బడుల్లో చదువుకుంటున్న విద్యార్థుల వెతలు.. ఉపాధ్యాయుల ఆవేదన. ఈ నేపథ్యంలో మెరుగైన విద్య కోసం విద్యాశాఖ కొత్త విధానాలను అమలు చేస్తోంది. నాణ్యమైన బోధన అందించేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించింది. మౌలిక వసతుల కల్పన కోసం రూ.కోట్లు ఖర్చు చేస్తున్న విద్యాశాఖ మరో అడుగు ముందుకేసింది. బోధనలో ఆర్థిక చేయూతనందించేందుకు పాఠశాల నిర్వహణ నిధులు కేటాయించాలని నిర్ణయించింది. అత్యధిక పాఠశాలల్లో మరుగుదొడ్ల వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతోపాటు తదితర మరమ్మతుల కోసం సాంకేతికతను ఉపయోగించనున్నారు. అంతేగాక పాఠశాల పర్యవేక్షణ కోసం మండల విద్యాధికారులకు సిమ్ కార్డులను సరఫరా చేసింది. నూతన విధానాలతో విద్యా ప్రమాణాలు పెంచేందుకు కసరత్తు చేస్తోంది. పాఠశాలలకు కేటాయించిన ప్రతి పైసా పక్కాగా ఖర్చు చేసేందుకు చర్యలు చేపట్టింది. ఉత్తీర్ణత లక్ష్యంగా మెరుగైన ఫలితాల కోసం ఇటీవల జిల్లా సెక్టోరల్ అధికారులతో విద్యాశాఖ నిర్వహించిన సమావేశంలో అవగాహన కల్పించారు.



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పడిపోతుండడం అధికారులను ఆందోళన కలిగిస్తోంది. 11 ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో బోధన చేస్తున్నా తల్లిదండ్రులను ఆకర్షించలేకపోతున్నారు. మౌలిక వసతులు లేకపోవడంతో తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ఆసక్తి చూపడం లేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత ప్రమాణాలు పెంచేందుకు కొత్త విధానాలను ఆవిష్కరిస్తున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ పారదర్శకంగా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అడ్డంకులను అధిగమించే విధంగా కసరత్తు పూర్తి చేసిన విద్యాశాఖ పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశాలను జారీ చేసింది.

పారిశుద్ధ్యం మెరుగుకు ప్రత్యేక యాప్.. : ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. మరమ్మతులతో నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. అత్యధికంగా ఇదే పరిస్థితి నెలకొనడంతో విద్యార్థులు ఒకటికి, రెంటికీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మూత్రశాలలు, మరుగుదొడ్లను మెరుగుపర్చేందుకు విద్యాశాఖ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ప్రత్యేక యాప్‌ను రూపొందించనుంది. ప్రతి నెల సంబంధిత ప్రధానోపాధ్యాయులు మూత్ర, మరుగుదొడ్ల స్థితిగతులను ఈ యాప్ ద్వారా విద్యాశాఖకు ఛాయాచిత్ర వివరాలతో పంపాలి. మరుగుదొడ్ల ..మిగతా 3లో

రవాణాశాఖ ఆదాయం అదిరింది



విద్యా సంస్థల బస్సును తనిఖీ చేస్తున్న ఆర్టీఏ అధికారులు

- రాష్ట్రంలోనే జోగులాంబ గద్వాల జిల్లాకు మొదటి స్థానం
- రెండో స్థానంలో మహబూబ్‌నగర్
- వెనుకపడ్డ నాగర్‌కర్నూల్, వనపర్తి

న్యూస్‌టుడే, పాలమూరు

ఉమ్మడి జిల్లాలో రవాణాశాఖ ఆదాయం అదిరింది. రాష్ట్రంలోనే జోగులాంబ గద్వాల, మహబూబ్‌నగర్ జిల్లాలు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలవడం విశేషం. అదే సమయంలో నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాలు మాత్రం వెనుకబడి చివరి వరుసలో నిలిచాయి.. గతంలో నిజామాబాద్, మెదక్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలు మొదటి, ద్వితీయ స్థానాల్లో ఉండేవి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు టాప్-10లో చోటు దక్కేది. కాని ఈసారి ఆర్థిక సంవత్సరంలోని మొదటి నాలుగు నెలలకు సంబంధించిన వివరాలను రవాణాశాఖ విడుదల చేసింది. అందులో ఉమ్మడి జిల్లాలోని జోగులాంబ గద్వాల మొదటి స్థానాన్ని అక్రమించుకోగా, రెండోస్థానంలో మహబూబ్‌నగర్ జిల్లా నిలిచాయి. ఈ రెండు జిల్లాలకు అంతరాష్ట్ర సరిహద్దులు ఉండడంతో నిర్దేశించిన లక్ష్యానికి తగ్గట్లు ఆదాయం వచ్చింది. దీంతో మొదటి త్రైమాసికానికి సంబంధించిన లక్ష్యం కంటే ఎక్కువ ఆదాయాన్ని ఆర్జించడంలో ముందంజ వేశారు. మొత్తంగా నాలుగు జిల్లాలకు సంబంధించిన ఆదాయాన్ని పరిశీలిస్తే ..మిగతా 3లో



నవనీత చోరా.. నంద కిశోరా!

మధ్యపేజీల్లో..

పదోన్నతుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

అటవీశాఖ జూనియర్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగేంద్రబాబు

అచ్చంపేట పట్టణం, న్యూస్‌టుడే : అటవీశాఖలో పనిచేస్తున్న జూనియర్ అధికారులు, ఇతర సిబ్బంది సమస్యలు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అటవీశాఖ జూనియర్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగేంద్రబాబు తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా అటవీశాఖ జూనియర్ అధికారుల సంఘం కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఆదివారం పట్టణంలోని అటవీశాఖ కార్యాలయ దగ్గర నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ.. ఇప్పటికి కొంత మంది అటవీ ఉద్యోగులు పదవీ విరమణ పొందిన వారికి పింఛన్ రావడం లేదన్నారు. పదోన్నతుల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వుడు అటవీశాఖలో పనిచేస్తున్న సిబ్బంది ట్రావెలింగ్ అలెవన్స్, వేతనాలు సకాలంలో అందేలా ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామన్నారు. సిబ్బంది సమస్యలను డీఎఫ్‌వో దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఉద్యోగికి పదోన్నతి కల్పించాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా పోరాటం చేద్దామన్నారు. అటవీ, వన్యప్రాణి సంరక్షణకు అంకిత భావంతో పనిచేద్దామని తెలిపారు. దేశంలోనే ప్రత్యేకతను సంతరించుకున్న అమ్రాబాద్ టైగర్ రిజర్వు జోన్‌లో పనిచేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, కార్యనిర్వాహక కార్యదర్శి గోవింద్, కోశాధికారి రాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు.. వేదికపై మనోహర్

సభ్యుల ప్రమాణ స్వీకారం..

అటవీశాఖ జూనియర్ అధికారుల సంఘం జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు మనోహర్, ప్రధాన కార్యదర్శి పద్మరావు, ఉపాధ్యక్షుడు కన్న, కార్యనిర్వాహక కార్యదర్శి ఎండి ముజీబ్‌ఘోరీ, కోశాధికారి నఫీజ్, సంయుక్త కార్యదర్శి వాసవి ఎన్నికయ్యారు. వీరందరితో రాష్ట్ర నేతలు ప్రమాణ స్వీకారం చేయించారు.

EENADU CLASSIFIEDS

AGRIBUSINESS

POULTRY

నిన్నటిరోజు NECC, హైదరాబాద్ జోన్ 100 కోడిగుడ్ల ఫారంగేటు ధర రూ॥ 348/- చిల్లర ధర రూ॥ 4.10 ఫోన్: 23240329, కల్‌బర్డ్ ధర రూ॥ 61/-per KG, ఫర్‌బర్డ్ ఫోన్: 9000371404.

BUSINESS SERVICES

BUSINESS OFFER

తక్కువ పెట్టుబడితో ఇంట్లో ఉండి ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే మెషిన్స్ కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారయ్యేవి కొంటాం, అగ్రిమెంట్. నవదీప్ ఎంటర్‌ప్రైజెస్. ✆ 84668 78284.

థర్మాకోల్ & పేపర్ ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు పైగా ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్. స్కై ఇంజినీరింగ్ కం॥, ఉప్పల్, HYD. ✆ 81063 70234.

HEALTH CARE

AYURVEDIC

పురుషులకు మాత్రమే! ఆదివాసులు పూర్వకాలము నుండి అద్భుత వనమూలకల దివ్య ఔషదం నరాలకు శక్తి కలిగించి ధృడత్వాన్ని పెంచగలదు. వయస్సు పైబడిన వారు సైతం. 9989274075/9030102200.

UNANI

పురుషుల బలహీనతలు లింగము చిన్నదగుట, వంకరఅగుట, శీఘ్రస్ఖలనం వ్యాధులకు చికిత్స చేయబడును. రహతేసహత్ శఫాఖాన్, భూత్పూర్ రోడ్ మ.నగర్: 9948207009.

HEARING AIDS

వినికిడి మిషన్లు, స్పీచ్‌థెరపి మీ వినికిడి శాతానికి తగిన డిజిటల్, ఒరిజినల్ మిషన్లు కంపెనీ ధరలకు లభించును. మహబూబ్‌నగర్, శెట్టి కాంపెక్ల్ ఎదురుగా ✆ 9676804819.

MARRIAGE SERVICES

మున్నూరుకాపు, రెడ్డి, ముదిరాజ్, గౌడ్స్, SCకులాల ప్రభుత్వ మరియు ప్రైవేటు ఉద్యోగులు, బిజినెస్ వధూవరుల కొరకు సం॥జ్యోతి కళ్యాణ వేదిక. ✆ 9966903223.

REAL ESTATE

FLAT FOR SALE

మ.నగర్ టౌన్ వెంకటేశ్వర కాలనీ నందు కొత్తగా నిర్మించు అపార్ట్‌మెంట్‌లో 2 బెడ్‌రూమ్ ఫ్లాట్స్ అమ్మకానికి కలవు, Up to 80% వరకు Housing lone పొందగలరు, ఫ్లాట్స్ Rady for Occupancy Cell: 9553644993, 8464910162.

అత్మకూర్ మండల్ & విలేజ్ సరస్వతి నగర్ టౌన్‌షిప్ రాఘవేంద్ర రైస్ మిల్ దగ్గర, భార్గవి నగర్ ప్రక్కన రామన్‌పాడురోడ్ DTCP Approved layoutలో ప్లాట్లు అమ్మబడును, 150 yards 2.25 Lakhs నుండి ప్రారంభం. Cont: గోపాల్ యాదవ్, 9248517775.

HOUSE FOR SALE

HOUSES FOR SALE
2 BHK Independent Houses
@
Shadnagar Municipality
With all developments
Bank Loan available
Contact
8897374790

MBNR నందు మైత్రినగర్ నందు ఇల్లు అమ్మబడును, 140 గజాలు ఇల్లు, 9573778963.

మ.నగర్ పట్టణం బోయపల్లి గేట్ దగ్గర పాతబస్టాండ్ వెళ్ళేదారిలో 3 Floors క్రింద భాగము ఒక షాప్, 3 రూములు 1St floor 4 రూములు, 2nd floor 2 రూములు కల్గిన ఇల్లు అమ్మబడును, 9963647775.

PLOT FOR SALE

యం.నగర్ టౌన్ క్రిష్టియన్‌పల్లి ఈనాడు ఆఫీస్ ప్రక్కన 200గ॥ల తూర్పుప్లాటు అమ్మబడును. LRS కలదు. రోడ్డుకు అతి దగ్గర ఉన్నది. ✆ 9885152054.

SECONDS SALE

మెడికల్ షాప్ మరియు క్లినిక్ ఫర్నిచర్‌తో సహా శాశాబ్‌గుట్ట Xరోడ్స్ మ.నగర్‌లో అమ్మకానికి కలదు. కావలసినవారు సంప్రదించండి. ✆ 7799275858.

JOBS

మ.నగర్ జిల్లాలో 10th to Degree చదివి ఖాళీగా ఉన్న 39 మంది (స్త్రీ/పు)లకు మా సంస్థ యందు ఉద్యోగ అవకాశం, జీ. 9600+4000 TA+DA+ ఫ్రీరూం, సింధు ప్రమోషన్స్, పద్మావతి కాలనీ, హిమాలయ రెస్టారెంట్ దగ్గర 9963280512.

శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ (Orion PVT Ltd) నందు పనిచేయుటకు ట్రాలీ ఆపరేటర్స్ కావలెను, అర్హత 7th to ఇంటర్ జీతం+ OTలు కలవు, వివరలాలకు సంప్ర: 9133154411, 9441854493.

హోటల్ నందు **టిఫిన్‌మాస్టర్,** సౌత్‌ఇండియన్ దోసామాస్టర్ మరియు అసిస్టెంట్స్ అనుభవం కల్గినవారు వెంటనే కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 9177822472, 8886688442, 45.

మా కంపెనీలో నిరుద్యోగ స్త్రీ/పు.లకు శిక్షణ & ఉద్యోగ కల్పన. Q: 7th/10th/ ఇంటర్ (P/F). వ: 18-26 సం॥ లోపు. రూం ఫ్రీ. ఫీజు లేదు. బైక్ కలదు. Cell: 9866513665.

జడ్చర్ల లాడ్జిలో పనిచేయుటకు ఆడ పనిమనిషి కావలెను, శుభ్రత& ఆఫీసులో రాయుటయు మంచి జీతం, భోజనం వసతి కలదు, పని సమయం ఉ.9గం॥ నుండి సా॥ 5 గంల వరకు, Cell: 9849105047.

మ.నగర్ నాగర్‌కర్నూల్, జడ్చర్ల, వనపర్తిలలో మొబైల్ షాపులో వర్క్ చేయుటకు అబ్బాయిలు కావలెను, కావలసిన వారు సంప్రదించండి. 7780759332, 8500970430.

Wanted teacher Higher class Bio-Science Montessori Play way school (E/M) Pebbair Cont: 9704109798, 9441159944.

Wanted Additonal Trained teachers with Fluency in English to teach 5th to 10th Class for all Subjects Demo/ Interview Cont: 9849025778.

RR ట్రాక్టర్ షోరూంలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను, బ్రాంచ్: కొల్లాపూర్, కోడేరు, వీపనగండ్ల, కొత్తకోట, ఆత్మకూర్, అలంపూర్, ఆసక్తికరమైన జీతం TA+DA Incentive అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత. cell: 9676784848.

S.K.V.R. కంపెనీలో పనిచేయుటకు B.Sc (కెమిస్ట్రీ), ITI ఆల్ ట్రేడ్స్, హెల్పర్స్, ప్యాకింగ్‌బాయ్స్, సూపర్‌వైజర్, లేడి టెలికాలర్స్ కావలెను. జీతం: 10,000/- - 17,000/- PM డైరెక్ట్ సంప్ర॥ ✆ 9705549598/ 9553632447.

ఫీజులేదు Hyd లో ప్రముఖ MNC కంపెనీలకై హెల్పర్స్, ప్యాకింగ్‌బాయ్స్, సూ॥వైజర్స్ కా॥ జీ: 13-18 వేలు రూం + భో ॥ ఫ్రీ. ESI + PF చదువు లేకున్నా జాబ్. ✆ 9121910923.

హెవీ లైసెన్స్ కలిగిన లారీ డ్రైవర్లు కావలెను. మా వద్ద 12 టైర్లు మరియు 14 టైర్ల లారీలు ఉన్నవి. ఆసక్తి ఉన్నవారు శ్రీ కార్తికేయ ట్రాన్స్‌పోర్ట్ (KMT) ను సంప్రదించగలరు. 9705057376, 8897007071, 9502268827, 9700333249, 9603283011.

విలేఖరులు కావలెను, ఆంధ్రప్రభ దినపత్రిక జోగుళాంబ గద్వాల జిల్లాలోని గట్టు, మానవపాడు, అలంపూర్, వడ్డేపల్లి, అయిజటౌన్, జూరాలడ్యాం మం.లకు విలేఖరులు కావలెను, Cell: 9440936471, 9848154977.

Avanthi Hotel మ.నగర్ నందు పనిచేయుటకు (రూమ్ బాయ్స్) Room boys స్వీపర్లు మరియు బాత్‌రూమ్ క్లీనర్స్ కావలెను, సంప్ర: 9963788608, 9705368414.

Hydలోని ప్రముఖ లి॥కం॥లకై హెల్పర్స్, ప్యాకర్స్, క్యాటరింగ్ బాయ్స్ అర్జెంటుగా కా॥ జీ: 13-18 వేలు. రూం+మీల్స్ ఫ్రీ. చదువు లేకున్నా జాబ్ సంప్ర: 9515871636

పవన్ ట్రాక్టర్స్ షోరూమ్‌లలో సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్ బ్రాంచ్‌లలో అన్ని మండలాల వారిగా వెంటనే కావలెను. ఆసక్తికరమైన జీతం. TA+DA ఇవ్వబడును. అనుభవం గల వారికి ప్రాధాన్యత ✆ 7729972799, 7729972795.

FACULTY / TEACHERS

Wanted Pre-Primary Higher section all sub teachers E/M and traning (all Mdl) with placement freshar exp All Jobs. ✆ 8185099789, 9704511720, SVR Placement, MBNR.

DRIVERS

కేవలం Rs.30,000 డిపాజిట్ కట్టి UBERలో కారు యజమాని అవ్వండి. వెంటనే 040-39594688 పై కాల్ చేయండి.

TOURS & TRAVELS

Singapore & Malaysia @ 49,999/- Dubai & Abudabi @ 49,999/- Bangkok, Pattaya & Phuket @ 39,999/- Kakani Holidays P.Ltd., ✆ 97016 95555.

COLOUR AD
5 Lines - Rs. 230/-
Extra Line - Rs. 45/-
BLACK & WHITE AD
5 Lines - Rs. 195/-
Extra Line - Rs. 40/-
(GST Extra)
CONTACT
9652885847

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మీ చిన్నారి పుట్టినరోజు ప్రకటనను ఈనాడులో ఇవ్వండి

ఈనాడు

ఈనాడులో జన్మదిన శుభాకాంక్షలు ప్రకటన ఖర్చులు
బ్లాక్ & వైట్ రూ.500/-
కలర్ రూ.700/-
మాత్రమే (జిఎస్టీ అదనం)



CONTACT: * Conditions Apply Size: 3x5
ఈనాడు కార్యాలయం: మహబూబ్‌నగర్
9652885847

సంస్కృతీ, సంప్రదాయాలను భావితరాలకు అందజేయాలి

ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి



నృత్యాలు చేస్తున్న గిరిజన మహిళలు

వెల్దండ, న్యూస్‌టుడే : పాశ్చాత్య సంస్కృతి వెర్రితలలు వేస్తున్న నేటి రోజుల్లో దేశ సంస్కృతీ సంప్రదాయాలను భావి తరాలకు అందజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం వెల్దండ మండలంలోని దుబ్బతండాలో తీజ్ ఉత్సవాల ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కసిరెడ్డి మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతుందని, అదేవిధంగా యువత పాశ్చాత్య సంస్కృతికి ఆకర్శితులై మన దేశ సంస్కృతీసంప్రదాయాలను మరిచిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మన దేశ సంప్రదాయాలు భావితరాలకు ఎన్నో విధాలుగా ఉపయోగపడుతాయన్నారు. గిరిజన తండాల్లోని యువతులు తీజ్ వేడుకల్లో భాగంగా తొమ్మిది రోజులపాటు సంప్రదాయబద్ధంగా, నిష్టగా ఉండి భక్తిశ్రద్ధలతో నిత్యం పూజలను నిర్వహించడం అభినందనీయమన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి మాట్లాడుతూ దుబ్బతండాల్లో అధిక మంది శాతం విద్యావంతులున్నా.. సంప్రదాయాలను కాపాడటం గొప్ప విషయమన్నారు. అనంతరం గిరిజన యువతులు మొలకల బుట్టలను నెత్తిన పెట్టుకుని నిమజ్జనానికి వెళ్లారు. సంప్రదాయంలో భాగంగా గిరిజనులతోపాటు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే ఊయల ఊగి ఆకట్టుకొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, సర్పంచి ముత్యాలు, వైస్‌ఎంపీపీ వెంకటయ్య గౌడు, జడ్పీటీసీ సభ్యురాలు వెంకటమ్మ, డాక్టర్ శివరాం, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, బాలాజీసింగ్, భూపతిరెడ్డి, గోపాల్‌రెడ్డి, బాలేమియా, రాంచంద్రారెడ్డి, వాల్యానాయక్, భీమ్లానాయక్, నానక్‌రాం, హనుమంతు, అమర్‌సింగ్, శంకర్, ఫకీర, జయరాం తదితరులు పాల్గొన్నారు.



తలపై మొలకల బుట్టలతో గిరిజనులు

చిన్నారెడ్డికి దీక్ష చేసే నైతిక హక్కు లేదు

మంత్రి జూపల్లి కృష్ణారావు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి

నాగర్‌కర్నూలు, న్యూస్‌టుడే : వనపర్తి ఎమ్మెల్యే చిన్నారెడ్డి ఆర్డీఎస్‌కు పునర్జీవం కల్పించాలంటూ దీక్ష చేయడం హాస్యాస్పదమని, ఆయనకు దీక్ష చేసే నైతిక హక్కు లేదని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు విమర్శించారు. ఆదివారం నాగర్‌కర్నూల్‌లో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలమూరు జిల్లాలోని సాగునీటికి పునర్జీవం కల్పించడానికి మహత్తర కార్యక్రమం చేపట్టారని, ఇందులో భాగంగానే రూ. 35 వేల కోట్లతో పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు పనులను చేపట్టారన్నారు. రాష్ట్రంలోనే ఏ జిల్లాకు ఇవ్వనిరీతిలో ఉమ్మడి పాలమూరు జిల్లాకు ముఖ్యమంత్రి ప్రాధాన్యమిచ్చారని, దీంతో ఉమ్మడి పాలమూరు జిల్లాలో అధికంగా పంటలు సాగవుతున్నాయన్నారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రాజెక్టులు పూర్తి అయితే 18 లక్షల ఎకరాలకు సాగునీరు వస్తుందన్నారు. కాంగ్రెస్ హయాంలో గతంలో ఆర్డీఎస్ కింద ఏనాడూ 30 వేల ఎకరాలకు పైగా సాగునీరు అందలేదని గుర్తుచేశారు. వచ్చే రెండేళ్లలో తెరాస ప్రభుత్వం ఆర్డీఎస్ కింద పూర్తి స్థాయిలో నీళ్లు అందించే కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. గతంలో పాలించిన కాంగ్రెస్ నాయకులు, నడిగడ్డను ఏలినవారు ఆర్డీఎస్‌ను పట్టించుకున్నారా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే చిన్నారెడ్డి కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, ఆయన విడుదల చేసిన కరపత్రం తప్పులతడకగా ఉందన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలియకుండా ఉండేందుకే పసలేని మాటలు మాట్లాడుతున్నారన్నారు. తెరాస ప్రభుత్వం రానున్న యాసంగిలో పంటలకు 24 గంటల విద్యుత్తును అందజేస్తూ రైతులకు ఎకరాకు రూ.4 వేలను పంపిణీ చేయనుందని వివరించారు. ఈ సమావేశంలో నాగర్‌కర్నూల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెంకటయ్య, తెరాస మండల అధ్యక్ష, కార్యదర్శులు సుబ్బారెడ్డి, నాగయ్య, రమేష్ గౌడు, జడ్పీటీసీ నరేందర్‌రెడ్డి, భాస్కర్‌గౌడు, తిరుమల్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రవాణాశాఖ ఆదాయం అదిరింది

(మొదటిపేజీ తరువాయి) వందశాతం ఆదాయాన్ని ఆర్జించడంలో ఆర్టీఏ సఫలీకృతమైంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జులై 31 నాటికి రూ.46.57 కోట్లకుగాను ఆ శాఖ రూ.47.38 కోట్లు సాధించింది. ఇచ్చిన దాని కంటే ఎక్కువగానే అదనంగా రూ.81 లక్షలను వసూలు చేసింది. రవాణాశాఖకు వాహనాల త్రైమాసిక పన్నులు, జీవిత కాల పన్నులు, ఫీజులు, సేవల పన్ను, జరిమానాలు, తదితర వాటి ద్వారా ప్రతి ఏటా ఆదాయం వస్తోంది.

జోగులాంబ గద్వాలకు రికార్డు స్థాయిలో ఆదాయం

ఉమ్మడి జిల్లాలోని జోగులాంబ గద్వాల జిల్లాకు ఈ ఏడాది తొలి నాలుగు నెలల్లో వంద శాతానికి మించి 116 శాతం లక్ష్యాన్ని సాధించింది. అంటే 16 శాతం అదనంగా ఆదాయాన్ని ప్రభుత్వ ఖజానాకు జమ చేసింది. ఈ జిల్లా లక్ష్యం రూ.12.26 కోట్లు కాగా గత నెల చివరి నాటికి రూ.14.26 కోట్లు వసూలు చేసింది. మహబూబ్‌నగర్ జిల్లా కూడా 109 శాతం సేకరించింది. ఇక నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాలు 24, 25వ స్థానంలో ఉన్నాయి. ఇవి రెండు 85శాతం కంటే తక్కువగానే ఆదాయాన్ని ఆర్జించాయి. వాటి వివరాలు ఇలా ఉన్నాయి.

చెక్‌పోస్టులతో భారీగా ఆదాయం.. : ఉమ్మడి జిల్లాలో రెండు ప్రధాన మార్గాల్లో రవాణాశాఖ అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులు ఉన్నాయి. అందులో ప్రధానమైనది జోగులాంబ గద్వాల జిల్లాలోని అలంపూర్ వద్ద ఉంది. ఆంధ్రప్రదేశ్-తెలంగాణ సరిహద్దున ఉన్న ఈ జాతీయ రహదారి నుంచి నిత్యం వేలాది వాహనాలు ఇతర రాష్ట్రాలకు వెళ్తుంటాయి. ప్రధానంగా బెంగళూర్, చెన్నై, తిరువనంతపురం, తిరుపతి, కడప, కర్నూల్ ఇతర ప్రాంతాలకు వాహనాలు వివిధ రకాల సరకులతో వెళ్తుంటాయి. ఇతర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా వాహనాలు అనుమతి పత్రాలను పొందాల్సి ఉంటుంది. దీని వల్ల ప్రభుత్వానికి భారీగా ఆదాయం వస్తోంది. ఈ చెక్‌పోస్టులో 15 మంది ఆర్టీఏ అధికారులు ఉన్నారు. అందులో 12 మంది ఏఎంవీఐలు కాగా ముగ్గురు ఎంవీఐలు ఉన్నారు. అదేవిధంగా మరో మార్గం మహబూబ్‌నగర్-కర్ణాటక రాష్ట్రాల్లోని కృష్ణా సమీపంలో అంతర్రాష్ట్ర రవాణా చెక్‌పోస్టు ద్వారా బాగానే ఆదాయం వస్తోంది. ఇక్కడ కూడా ఒక ఎంవీఐతోపాటు నలుగురు ఏఎంవీఐలు పని చేస్తున్నారు. ఈ రెండు చెక్‌పోస్టుల ద్వారా తెలంగాణ రాష్ట్రంలోకి రావాలన్నా, ఈ రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రాలకు వెళ్లాలన్నా చెక్‌పోస్టుల నుంచి అనుమతి పత్రాలను తీసుకోవాల్సిందే.



కృష్ణా చెక్‌పోస్టు వద్ద లారీలను తనిఖీ చేస్తున్న ఆర్టీఏ అధికారులు

డీటీవోలు లేకపోవడంతోనే.. : జిల్లా రవాణాశాఖ కార్యాలయాలకు అధికారులు లేకపోవడంతోనే నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాలకు తక్కువ ఆదాయం వస్తోంది. గద్వాల డీటీవోగా లక్ష్మీ పని చేస్తుండగా, మహబూబ్‌నగర్ జిల్లా డీటీవోగా మమత పని చేస్తూనే డీటీసీగా వ్యవహరిస్తున్నారు. వారిద్దరికే నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల బాధ్యతలను అప్పగించారు. ఈ రెండు జిల్లాలకు సంబంధించిన డీటీవోలు సర్దార్ అహ్మద్, మహేందర్‌సింగ్ గత జూన్‌లో ఉద్యోగ విరమణ చేశారు. నాటి నుంచి నేటి వరకు ఆ జిల్లాలకు ఆర్టీఏ అధికారిని ప్రభుత్వం నియమించలేదు. దీంతో ఆయా జిల్లాలకు సంబంధించిన దస్త్రాల పరిశీలనలో కొంత జాప్యం జరుగుతుంది. ఈ జిల్లాల్లో డీటీవో అధికారి అందుబాటులో లేకపోవడం ఇబ్బందికరంగా మారింది. దీనివల్ల రవాణాశాఖ సేవలకు అంతరాయం కలుగుతోంది. పర్యవేక్షణ, పరిశీలన, తదితర వాటిలో ఆర్టీఏ కొంత వెనుకబడి ఉంది. వనపర్తి పరిధిలోకి వచ్చే పెబ్బేరు, నాగర్‌కర్నూల్ జిల్లాలోకి వచ్చే కల్వకుర్తి ఎంవీఐ కార్యాలయాల్లో కూడా అధికారులు లేరు. ఆదాయం తగ్గడానికి ఇదీ ఒక కారణమేనన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

జిల్లా	లక్ష్యం (రూ.కోట్లలో)	వచ్చింది (రూ.కోట్లలో)
జోగులాంబ గద్వాల	12.26	14.26
మహబూబ్‌నగర్	18.80	20.00
నాగర్‌కర్నూల్	7.82	6.64
వనపర్తి	7.69	6.48

పర్యవేక్షణ చేస్తున్నాం : ఉమ్మడి జిల్లాలోని అన్ని ఆర్టీఏ కార్యాలయాల పరిధిలో రవాణాశాఖ సేవలను అందించడానికి కృషి చేస్తున్నాం. ఎక్కడ ఎలాంటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటున్నాం. వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో డీటీవో పోస్టులతోపాటు ఎంవీఐల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని భర్తీ చేయడానికి మంత్రి మహేందర్‌రెడ్డి దృష్టికి కూడా తీసుక వెళ్లాం. త్వరలోనే ఈ పోస్టులు కూడా భర్తీ అయ్యే అవకాశం ఉంది.

- మమత, డీటీసీ

విలువలతో కూడిన జీవితంతో ప్రశాంతత : ఎస్పీ

గద్వాల గ్రామీణం, న్యూస్‌టుడే : మనిషి అత్యాశలు వదిలి, విలువలతో కూడిన జీవితాన్ని గడిపితే ప్రశాంతంగా జీవించవచ్చని ఎస్పీ విజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం సాయంత్రం స్థానిక ఓం శాంతి పార్కులో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అక్రమంగా ఎన్ని ఆస్తులు సంపాదించినా అది ఎక్కువ కాలం నిలబడదని, నిరాడంబర జీవనం ఆదర్శప్రాయమన్నారు. మనిషి ఎంత ఎత్తుకు ఎదిగినా విలువలను మరువకూడదన్నారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారీలు ఎస్పీకి రాఖీ కట్టి సన్మానించారు. అనంతరం చిన్నారి హాసినిరెడ్డి పాడిన భక్తి గీతాలు భక్తులను అలరించాయి. కార్యక్రమంలో మౌంట్ అబు ప్రాంతీయ సమన్వయకర్త సురేంద్రభాయిజీ, మహాదేవి బెహన్‌జీ, బ్రహ్మకుమారి గద్వాల ప్రతినిధి మంజుల, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పటేల్ ప్రభాకర్ రెడ్డి, న్యాయవాది యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ విజయ్‌కుమార్

సీపీఎస్ రద్దుకు సంఘటిత పోరాటం

గద్వాల గ్రామీణం, న్యూస్‌టుడే : సంఘాలకు అతీతంగా అందరం ఏకతాటిపై సాగి సీపీఎస్ రద్దుకు పోరాడదామని కంట్రిబ్యూటరీ పింఛన్‌దారుల సంఘం (టీఎస్ సీపీఎస్ఈఎ) జిల్లా అధ్యక్షుడు నాగరాజు కోరారు. ఆదివారం సీపీఎస్ రద్దుకు వచ్చే నెల 1న సామూహిక సెలవు అనే అంశంపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు సెప్టెంబరు 1న సామూహిక సెలవులు పెట్టి ఆర్డీవో కార్యాలయం ఎదుట దీక్ష చేపట్టాలని ఏకగ్రీవంగా ఆమోదించాయి. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వివిధ సంఘాల జిల్లా అధ్యక్షులు సంఘీభావం తెలపడమే కాకుండా భాగస్వాములు కావాలని టీఎన్‌జీవో రాష్ట్ర కార్యదర్శి బీజాపూర్ ఆనంద్ అన్నారు. ఒకే వేదిక ఏర్పాటు చేసి జిల్లావ్యాప్తంగా సామూహిక సెలవులు పెట్టి దీక్షలో పాల్గొనాలని పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు నగేష్, గోపాల్, యూనుస్‌పాషా, ముజీబుర్ రహమాన్, శ్రీధర్‌రెడ్డి, ఫరీదాబాను, ఆంజనేయులు, స్వామి, ఈశ్వర్, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మరో నలుగురు బెట్టింగ్‌రాయుళ్ల అరెస్టు

గద్వాల న్యూటౌన్, న్యూస్‌టుడే : గద్వాల కేంద్రంగా బెట్టింగ్‌లకు పాల్పడుతున్న ముఠా ఆటకట్టించేందుకు పోలీసులు వరుస అరెస్టులతో హడలెత్తిస్తున్నారు. గద్వాల ప్రాంతానికి చెందిన మరో నలుగురిని ఆదివారం అరెస్టు చేశారు. గద్వాల ఇన్‌ఛార్జి సీఐ సురేశ్ కథనం మేరకు.. గద్వాల పట్టణం తెలుగుపేటకు చెందిన చిన్నా, అయిజ పట్టణానికి చెందిన రాము, గంగూలి, గద్వాల పట్టణం వేదనగర్‌కు చెందిన మాధవ్‌లు కూడా బెట్టింగ్ ముఠాలో సభ్యులుగా మారి బెట్టింగ్‌లకు పాల్పడుతున్నట్లు ఆధారాలు లభించడంతో పోలీసులు వారిని ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. రెండు, మూడు రోజుల్లో మరికొంత మందిని కూడా అరెస్టు చేసే అవకాశం ఉన్నట్లు తెలిసింది. బెట్టింగ్ ముఠాకు కీలక సూత్రధారి అయిన రాఘవాచారి విచారణలో కీలకమైన వ్యక్తులకు చెందిన పేర్లు సైతం వెల్లడి కావడంతో అరెస్టుల నుంచి తప్పించుకోవడంతో జిల్లాలో కీలకంగా వ్యవహరిస్తున్న ప్రజా ప్రతినిధులను ఆశ్రయించినట్లు తెలిసింది.



పోలీసుల అదుపులో నిందితులు

జ్ఞాపకాలు పదిలం.. పుష్కర పనులే అధ్వానం



గద్వాల : ఘాట్ వద్ద విద్యుత్తు స్తంభాలకు హైమాస్టు లైట్లు తొలగించడంతో ఖాళీగా స్తంభాలు

(మొదటిపేజీ తరువాయి) ఎంపిక చేయగా వాటిలో పాతవాటిని పెద్దవిగా చేయడం కొత్త వాటి నిర్మాణం కోసం రూ.112 కోట్ల వరకు ఖర్చు చేశారు. వచ్చే భక్తులకు ఇబ్బందులేకుండా ఉండాలని బీచుపల్లి, రంగాపురం, సోమశిల, జూరాల, కృష్ణా వద్ద ఘాట్లపై అందమైన టైల్స్ వేసి మరీ నిర్మించారు. అయితే ఇప్పుడు టైల్స్ అన్నీ ఊడిపోయి ఘాట్లు బోసిపోయి కనిపిస్తున్నాయి. కొన్ని ఘాట్ల వద్ద బురద పేరుకుపోయి స్నానఘట్టానికి కూడా పనికి రాకుండా కనిపిస్తున్నాయి. మరో 12 ఏళ్ల తరువాత పుష్కరం వస్తే మళ్లీ ఘాట్ల ఆధునికీకరణ కోసం మరో రూ.132 కోట్లు ఖర్చు చేయక తప్పదేమో అనిపిస్తుంది.

● 52 ఘాట్ల వద్ద విద్యుత్తు వెలుగుల కోసం విద్యుత్తు శాఖ ద్వారా రూ.42 కోట్ల వరకు ఖర్చు చేసి విద్యుత్తు స్తంభాలు, లైట్లు ఏర్పాటు చేశారు. అయితే పుష్కరాల తరువాత విద్యుత్తు శాఖ అధికారులు సామగ్రి మొత్తం తరలించామని చెబుతున్నారు. కాని వాటిని తిరిగి ఎక్కడెక్కడ అమర్చారో మాత్రం చెప్పడం లేదు. పెబ్బేరు మండలం రంగాపురం ఘాట్ వద్ద 800 విద్యుత్తు స్తంభాలు తిరిగి తీసుకెళ్లారు. ఆత్మకూరు జూరాల ఘాట్ వద్ద 450 విద్యుత్తు స్తంభాలను తీసుకెళ్లారు. ఇలా ప్రతి చోట 50 నుంచి 500 వరకు విద్యుత్తు స్తంభాలు వినియోగించి తిరిగి తరలించారు. వాటిని రైతులకు, గ్రామాల్లో ఇతర అవసరాల కోసం అందించామని చెబుతున్నారు. కాని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తేగాని వాస్తవాలు ఏమిటనేది తెలియని పరిస్థితి. విద్యుత్తు తీగలు సైతం పెద్దఎత్తున పక్కదారి పట్టినట్లు సమాచారం.

మరుగు దొడ్లకు దిక్కేది? : భక్తులు పుణ్య స్నానం తరవాత దుస్తులు మార్చుకోవడం కోసం గదులు, అవసరాల కోసం మరుగుదొడ్లు తాత్కాలికంగా నిర్మించారు. ఒక్కో దానికి రూ.20వేల వరకు ఖర్చు చేసి మరీ వాటిని ఏర్పాటు చేశారు. ఉమ్మడి జిల్లాలో పెద్ద ఘాట్లలో వందల సంఖ్యలో, చిన్న ఘాట్లలో పదుల సంఖ్యలో వీటిని ఏర్పాటు చేశారు. వాటిని పుష్కరాల తరవాత తొలగించి ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలకు అందజేశారు. అక్కడ వాటిని ఏర్పాటు చేసుకొని విద్యార్థులకు వసతులు కల్పించాల్సి ఉండగా కేవలం నిధుల కొరత సాకుతో వాటిని పాఠశాలల్లో మూలన పడేశారు. పుష్కరాల సమయంలో వీటిని ఏర్పాటు చేయడం కోసం గ్రామీణ నీటి సరఫరా శాఖ ద్వారా రూ.28 కోట్ల వరకు ఉమ్మడి జిల్లాలో ఖర్చు చేశారు. కాని అవి వినియోగించుకోకపోతే రూ.కోట్లు వృథా అయినట్లే.

అడ్రస్ లేని నీటి ట్యాంకులు : గ్రామీణ నీటి సరఫరాల శాఖ ద్వారా తాగునీటి ట్యాంకులు ఏర్పాటు చేయగా వాటిని పుష్కరాల తరవాత తొలగించినా, ఆ శాఖ వాటిని ఎవరికి అందజేసిందో కూడా తెలియని పరిస్థితి ఉంది. దాదాపు ఒక్కో ట్యాంకు రూ.10 వేల వరకు వెచ్చించి మొత్తం 200 ట్యాంకుల వరకు పుష్కర ఘాట్ల వద్ద ఏర్పాటు చేయగా వాటిని కొన్ని ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు తరలించుకుపోగా మరికొన్ని ఇతర అవసరాల కోసం తరలించారు. పుష్కరాల కోసం తాగునీటి వ్యవస్థ, కొళాయిలు ఏర్పాటు ఇతర పనుల కోసం అప్పట్లో రూ.16 కోట్ల వరకు ఉమ్మడి జిల్లాలో ఖర్చు చేశారు.



గద్వాల : నది అగ్రహారం ఘాట్ వద్ద స్నానం గదుల పరిస్థితి ఇలా..



బీచుపల్లి ఘాట్ వద్ద అధ్వానంగా మారిన సర్వీసు రోడ్డు

● దేవాలయాల ఆధునికీకరణ మాత్రం కొంత వరకు మేలయింది. పురాతన దేవాలయాలకు దిక్కులేకుండా పోయిన క్రమంలో వాటికి పుష్కర పుణ్యమా అని పుష్కలంగా నిధులు రావడంతో ఆధునికీకరణ జరిగి భక్తులకు వసతులు ఏర్పడ్డాయి. అయితే ఘాట్లకు సమీపంలో ఉన్న ఆలయాలు మాత్రం ధూప దీప నైవేద్యాలకు నోచుకోవడం లేదనే విమర్శలున్నాయి. జిల్లాలో మొత్తం అన్ని పనులకు కలిపి రూ.296 కోట్ల వరకు ఖర్చు చేయగా పుష్కరాల పేరుతో అందులో సగం నిధులు సామగ్రికే ఖర్చు అయ్యాయి. వాటిని తిరిగి వినియోగించుకుంటేనే అవకాశం ఉన్న నేపథ్యంలో వినియోగించుకుంటేనే నిధులు సద్వినియోగం చేసుకున్నట్లు అవుతుంది. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

విద్యుత్తు సామగ్రి గ్రామాలకు అందించాం : పుష్కరాల సమయంలో ఇక్కడ వేరే అధికారులు విధుల్లో ఉన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలో ఘాట్ల వద్ద విద్యుత్తు సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన స్తంభాలు తీగలు ఆయా గ్రామాల పరిధిలోని కాలనీల్లో అవసరమున్న చోట ఏర్పాటు చేయడం కోసం తరలించారు. కొన్ని స్తంభాలు ఘాట్ల వద్ద సీసీలో ఉండడం వల్ల వాటిని తొలగించడం సాధ్యం కాక అలాగే వదిలేశారు.

- మోహన్, డీఈ, విద్యుత్ శాఖ, గద్వాల

సర్కారు బడులు.. సాంకేతిక సొబగులు

(మొదటిపేజీ తరువాయి) నిర్వహణ ఎలా ఉంది.. ఏమైనా మరమ్మతులు అవసరమా.. లేదా.. అనే అంశాలతో చిత్రీకరించి నివేదించాలి. ప్రధానోపాధ్యాయులు తమ స్మార్ట్ ఫోన్ ద్వారా ఈ చిత్రాలను పంపాల్సి ఉంటుంది.

సిమ్ కార్డుల పంపిణీతో పర్యవేక్షణ సులువు : పాఠశాలలకు సంబంధించిన వివరాల కోసం మండల విద్యాధికారులు సక్రమంగా అందుబాటులో లేక ఉన్నతాధికారులు అసహనానికి గురవుతున్నారు. ఈ నేపథ్యంలో పర్యవేక్షణ సులభంగా ఉండేందుకు మండల విద్యాధికారులకు సిమ్ కార్డులు పంపిణీ చేశారు. విద్యాశాఖ నుంచి సిమ్‌కార్డులు అందడంతో అప్రమత్తత పాటించాల్సి ఉంటుంది. సమాచార సేకరణ, సలహాలు, ఇతర అంశాల్లో ఉన్నతాధికారులకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలి.

జీవన నైపుణ్యాల పెంపే లక్ష్యంగా.. : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యతోపాటు విద్యార్థులకు జీవన నైపుణ్యాలు కల్పించడమే లక్ష్యంగా విద్యాశాఖ ప్రణాళికలు సిద్ధం చేసింది. భవిష్యత్తులో ఉపయోగపడే రంగాల్లో శిక్షణ ఇవ్వాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. బాలురకు క్రాఫ్ట్, ఇతర వృత్తివిద్యా కోర్సులు విధిగా అమలయ్యేలా చర్యలు తీసుకోనున్నారు. బాలికలకు కుట్లు, అల్లికలు ఇతర సంప్రదాయ వృత్తులపై తర్ఫీదు ఇవ్వనున్నారు. దీనికి సంబంధించి పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు అధికారులు సమాయత్తమవుతున్నారు.

విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దేలా బోధన : పాఠశాలల్లో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. బోధనలో కొత్త ఒరవడులను అవలంబిస్తున్నాం. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు సర్వశిక్షా అభియాన్ ద్వారా నిధులు సమకూరుతున్నాయి. విద్యార్థుల జీవన నైపుణ్యాలు పెంచేలా ప్రణాళికలు తయారు చేస్తున్నాం. మరుగుదొడ్ల నిర్వహణకు రూపొందించిన ప్రత్యేక యాప్‌తో వెతలు తొలగనున్నాయి.

- వేణుగోపాల్, జిల్లా విద్యాధికారి

గద్వాల

రేపల్లిలో బండలాగుడు పోటీలకు ఏర్పాట్లు

రేపల్లి(గద్వాల గ్రామీణం), న్యూస్‌టుడే : కృష్ణాష్టమిని పురస్కరించుకుని రేపల్లి గ్రామంలో గురువారం నుంచి అంతర్ రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు హనుమంతు, ఈశ్వరన్న తెలిపారు. ఈ నెల 17న పాలపళ్ల విభాగంలో ప్రథమ నుంచి ఐదో స్థానం వరకు బహుమతులు ఇవ్వనున్నట్లు చెప్పారు. 18న న్యూ కేటగిరీ విభాగం నుంచి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

మార్కెట్‌లో కూరగాయల ధరలు

గద్వాల న్యూటౌన్, న్యూస్‌టుడే : గద్వాల కూరగాయల మార్కెట్‌లో ఆదివారం కూరగాయల ధరలు (కిలోకు రూ॥) ఇలా ఉన్నాయి. టమాట 40, బెండకాయ 40, దొండకాయ 30, వంకాయ 40, మిర్చి 60, కాకరకాయ 40, కాప్సికం 60, క్యారెట్ 80, క్యాబేజీ 30, ఉల్లిగడ్డ 40, ఆలుగడ్డ 30, బీన్స్ 60, బీట్‌రూట్ 40, గోబి 60, చెవులకాయ 40, బీరకాయ 30, దోసకాయ 30, సోరకాయ 10, చిక్కుడుకాయ 60, ముల్లంగి 40.

నెట్టెంపాడు నుంచి కొనసాగుతున్న ఎత్తిపోత

13 రోజుల్లో జలాశయాల్లో చేరిన 0.90 టీఎంసీల నీరు


కొనసాగుతున్న నీటి తోడిపోత

న్యూస్‌టుడే, ధరూర్

నెట్టెంపాడు పథకం నుంచి ర్యాలంపాడు జలాశయంలోకి నీటి తోడిపోత కొనసాగుతోంది. జూరాల ప్రాజెక్టుకు వరద నీటి రాక అంతంతమాత్రంగా ఉన్న క్రమంలో జూరాల జలాశయం తిరుగు జలాల నుంచి కేవలం 750 క్యూసెక్కులను మాత్రమే నెట్టెంపాడు పథకం లిఫ్ట్-1 ద్వారా తోడిపోస్తున్నారు. జులై 31న మొదలైన నీటి తోడిపోత 13 రోజులుగా నిరంతరం కొనసాగుతోంది. తోడిపోస్తున్న నీటిని ప్రధాన కాల్వ ద్వారా తరలించి నెట్టెంపాడు లిఫ్ట్-1 ద్వారా ర్యాలంపాడు జలాశయంలోకి తోడిపోస్తున్నారు గతేడాది ఇదే సమయానికి ర్యాలంపాడు జలాశయం కుడి, ఎడమ కాల్వల ద్వారా సాగునీటిని ఆయకట్టుకు విడుదల చేయగా ఈసారి మాత్రం మరో 15 రోజులు ఆలస్యం కానున్నట్లు ఇప్పటికే సాగునీటి శాఖ అధికారులు ప్రకటించారు. నెట్టెంపాడు కింద కేవలం ఖరీఫ్ పంటకు మాత్రమే నీటిని విడుదల చేస్తున్న క్రమంలో ఈసారి అది కూడా ఆలస్యం అవుతుండడంతో రైతులు ఆయకట్టు కింద వరి నాట్లు వేసే దానికి ఆలస్యం అవుతున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు గుడ్డెందొడ్డి జలాశయం కింద ఇంకా మిగులు పనులు పూర్తి కాకపోవడం వల్ల కేవలం ఎడమ కాల్వ కింద మాత్రం ఆయకట్టుకు నీటిని అందించే అవకాశం ఉంది. ర్యాలంపాడు జలాశయంలో కనీసం నాలుగు టీఎంసీల మేర నీటి నిల్వ ఉంటే కాని పూర్తిగా ఒక పంటకు లక్ష ఎకరాలకు సాగు నీటిని అందించటానికి అవకాశం ఉంటుంది. కాని ఈ ఏడాది ఆ పరిస్థితి కనిపించడం లేదు. జూరాలకు నీటి రాక నిలిచిపోతే నీటి ఎత్తిపోత నిలిపి వేస్తే ఉన్న నీటితో సాగు ముందుకు సాగటం కష్టం కానుంది. గత మూడేళ్ల వ్యవధిలో నెట్టెంపాడు కింద సాగు నీటి సమస్య లేకపోగా ఈసారి ఆ సమస్య రావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

జలాశయాల్లోకి 0.90 టీఎంసీలు..

13 రోజులుగా నీటి తోడిపోత కొనసాగిన క్రమంలో ర్యాలంపాడు జలాశయంలోకి 0.70 టీఎంసీలు గుడ్డెందొడ్డి జలాశయంలోకి 0.20 టీఎంసీల మేర నీరు చేరినట్లు అధికారులు చెబుతున్నారు. అయితే ర్యాలంపాడు జలాశయం నిండాలంటే ప్రస్తుతం జూరాలకు వస్తున్న వరద నీటి ఆధారంగా అయితే కనీసం మరో 50 రోజులు పంపింగ్ చేస్తే కాని నిండే అవకాశం లేదు. కనీసం ఆగస్టు నెలాఖరు వరకు జలాశయాల నుంచి నీటిని ఆయకట్టుకు విడుదల చేయాలని ప్రభుత్వం నిర్దేశించిన క్రమంలో సాధ్యాసాధ్యాలపై సాగునీటి శాఖ అధికారులు సంశయం వ్యక్తం చేస్తున్నారు.

పట్టణాన్ని పచ్చదనంగా మారుద్దాం


గడ్డిని పరిశీలిస్తున్న ఛైర్‌పర్సన్ కృష్ణవేణి, తదితరులు

గద్వాల గ్రామీణం, న్యూస్‌టుడే : హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి పట్టణాన్ని పచ్చదనంగా మారుద్దామని పురపాలిక ఛైర్‌పర్సన్ కృష్ణవేణి అన్నారు. ఆదివారం పట్టణంలోని రామానందతీర్థ విగ్రహం, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల దగ్గర ఏర్పాటుచేయనున్న మినీ పార్కులో రూ. 10 లక్షలతో కొరియన్ గ్రీన్‌గ్రాస్ అనే రకం గడ్డిని, పలు రకాల పూలమొక్కలను నాటే కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ శంకర్, రామాంజనేయులు, కౌన్సిలర్ చంద్, తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థుల ఉపకార వేతనాలు పెంచాలి

గద్వాల గ్రామీణం, న్యూస్‌టుడే : పేద విద్యార్థుల ఉపకార వేతనాలు పెంచాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ నాగరాజు అన్నారు. ఆదివారం నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెంచాల్సింది తెలంగాణ రాష్ట్రపబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ ఘంటా చక్రపాణి వేతనం కాదని, పేద విద్యార్థులకు సంబంధించిన ఉపకార వేతనాలు, ఫీజు రీఎంబర్స్‌మెంటును పెంచాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు శాపంగా మారిన టీఎస్ పీఎస్సీ ఛైర్మన్‌ను తక్షణమే తొలగించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే మూడేళ్లలో ఇంటికో ఉద్యోగం ఇస్తామని హామీఇచ్చిన ముఖ్యమంత్రి, ఇప్పటివరకు ఎన్ని ఉద్యోగాలు కల్పించారో బహిరంగ ప్రకటన చేయాలన్నారు. సమావేశంలో భాగ్ కన్వీనర్ సతీశ్, వెంకటేశ్వర్‌రెడ్డి, జితేందర్, శివరాజు, ప్రసాద్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కన్వీనర్ నాగరాజు

రేపటి నుంచి రేపల్లెలో కృష్ణాష్టమి వేడుకలు

రేపల్లె(గద్వాల గ్రామీణం), న్యూస్‌టుడే : రేపల్లెలో ఈనెల 15 నుంచి కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు గ్రామస్థులు ప్రకటనలో తెలిపారు. 15న రాత్రి స్వరమాధురి సంస్థ ఆధ్వర్యంలో సినీ ఆర్కెస్ట్రా నిర్వహించనున్నారు. 16న శ్రీరుక్మిణీ సత్యభామ సమేత శ్రీకృష్ణుని కల్యాణ మహోత్సవం, రాత్రి రథోత్సవం, ఉట్ల ఉత్సవం నిర్వహించేందుకు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 17న పల్లకీసేవ, దేవుని ఊరేగింపు నిర్వహిస్తారు.



ముస్తాబైన రేపల్లె వేణుగోపాల స్వామి ఆలయం.. స్వామివారు

మట్టిని అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

గద్వాల గ్రామీణం, న్యూస్‌టుడే : మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్లు, టిప్పరును, డోజర్‌ను గద్వాల గ్రామీణ పోలీసులు ఆదివారం పట్టుకున్నారు. గ్రామీణ ఎస్సై అంజద్ అలీ కథనం ప్రకారం.. వీరాపురం శివారు నుంచి ఇటుక బట్టీలకు మట్టిని తరలిస్తున్నారన్న గ్రామస్థుల సమాచారం మేరకు పోలీసులు అక్కడికి చేరుకున్నారు. అక్రమంగా మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్లు, టిప్పరు, డోజర్‌ను అదుపులోకి తీసుకుని, రెవెన్యూ అధికారులకు సమాచారమిచ్చారు. వాల్టా చట్టం ప్రకారం జరిమానా విధించనున్నట్లు చెప్పారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్టు

ధరూర్, న్యూస్‌టుడే : గద్వాల పట్టణంలోని పీజేపీ క్యాంపు కాలనీలో ఉన్న ఆలయంలో నెల కింద హుండీ పగులగొట్టి చోరీ చేసిన కేసులో నిందితుడు ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడు. పట్టణ ఎస్సై శ్రీనివాస్ కథనం మేరకు.. గద్వాల పట్టణానికి చెందిన జయరాజు పీజేపీ క్యాంపు కాలనీలో ఉన్న ఆలయం వద్ద అనుమానాస్పద రీతిలో శనివారం రాత్రి తచ్చాడుతుండగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కొంత కాలంగా జల్సాలకు అలవాటుపడిన జయరాజు డబ్బుల కోసం చోరీకల పాల్పడుతున్నట్లు విచారణలో వెల్లడైంది. హుండీ చోరీ కూడా జయరాజే చేశాడని ఎస్సై తెలిపారు.

ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి

గద్వాల న్యూటౌన్, న్యూస్‌టుడే : ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన పట్టణంలో చోటుచేసుకుంది. పట్టణ ఎస్సై శ్రీనివాస్ కథనం మేరకు.. పట్టణానికి చెందిన విశ్రాంత ఉద్యోగి కృష్ణ (62) శనివారం సాయంత్రం నదీఅగ్రహారం రోడ్డుకు నడకకు వెళ్లగా ద్విచక్ర వాహనదారుడు వెనక నుంచి ఢీకొట్టాడు. దీంతో కృష్ణకు తీవ్ర గాయాలయ్యాయి. మెరుగైన చికిత్స కోసం అంబులెన్సులో మహబూబ్‌నగర్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించాడని ఎస్సై తెలిపారు. ద్విచక్ర వాహనదారుడికి కూడా తీవ్ర గాయాలవ్వగా చికిత్స పొందుతున్నాడని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మైనార్టీ ఉప ప్రణాళిక అమలు చేయండి

గద్వాల గ్రామీణం, న్యూస్‌టుడే : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మేరకు మైనార్టీ ఉప ప్రణాళిక అమలు చేయాలని వైకాపా జిల్లా కన్వీనర్ అతికూర రహమాన్ ఒక ప్రకటనలో తెలిపారు. 12 శాతం రిజర్వేషన్‌ను అమలు చేయాలన్నారు. సమస్యల సాధనకు వచ్చేనెలలో హైదరాబాద్‌లో రాస్తారోకో, ధర్నాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

గొర్రెలు అమ్మినట్లు ఫిర్యాదులు లేవు

అలంపూర్ పట్టణం : జిల్లాలో ఇప్పటికి 3,315 యూనిట్లకు గాను 69 వేల 615 గొర్రెలని లబ్ధిదారులకు పంపిణీ చేశామని పశుసంవర్ధక శాఖ జిల్లా సహాయ సంచాలకుడు వరదరాజులు తెలిపారు. 20 గొర్రెలు, ఒక పొట్టేలు చొప్పున అందజేశామన్నారు. గొర్రెలు అమ్మినట్లు ఇంతవరకు ఎవరి నుంచి ఫిర్యాదు అందలేదని పేర్కొన్నారు. కొందరు తమ ఇళ్ల వద్ద వసతి లేక చుట్టు పక్కల గ్రామాల్లో మేపు కోసం గొర్రెలను తరలించినట్లు సమాచారం ఉందని చెప్పారు. నియోజకవర్గంలోని ఇటిక్యాల మండలం గోపల్‌దిన్నె 29, గార్లపాడు 50, వడ్డేపల్లి మండలం పైపాడుకు 12 యూనిట్లు రాయితీ గొర్రెలు ఆదివారం ఒక్క రోజు మొత్తం 103 యూనిట్లు పంపిణీ చేశామని చెప్పారు. గొర్రెల్లో ఉన్న ఆదాయం పంటల కంటే అధికంగా ఉంటుందని కాపరులు గ్రహించాలన్నారు. అమ్ముకోకుండా పోషించుకుంటే మంచి లాభాలు పొందవచ్చని సూచించారు.

హరితస్ఫూర్తి ఆవిరి

దర్పణం


మొక్కలు నాటుతున్న జిల్లా కలెక్టర్ రజత్‌కుమార్ సైనీ

రాష్ట్ర ప్రభుత్వం రూ. కోట్లు ఖర్చుచేస్తూ హరితహారం చేపట్టి భారీఎత్తున మొక్కలు నాటిస్తోంది. పచ్చదనం ప్రాధాన్యం ప్రచారం చేస్తోంది. కానీ ఆ స్ఫూర్తి ఇంకా మారుమూల పల్లెల్లో నిండలేదు. ఉమిత్యాలతండా, రంగాపురంతండాల మధ్య గుట్టల్లో అడవిని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా నాటిన మొక్కలు ఇంకా చిన్నగానే ఉన్నాయి. అయినా ఆ ప్రాంత ప్రజలు వాటిని కూడా వదలకుండా నరికి వంటచెరకుగా ఉపయోగిస్తున్నారు. ఏళ్లుగా పెంచిన మొక్కలను ఒక్క గొడ్డలి వేటుతో నరికేస్తున్నారు. అటవీ శాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి ఉన్న కొద్ది అడవినైనా కాపాడాల్సిన అవసరముంది.

– న్యూస్‌టుడే, రంగాపురంతాండ (కేటీదొడ్డి)


మొక్కలు నరుకుతున్న తండావాసి

తెరపై ఈనాడు

శ్రీనివాస : జయజానకి నాయక

వెంకటేశ్వర : పిఠా నవరంగ్ : లై



గద్వాల టౌన్

అవినీతి నిరోధక శాఖ : 9440446143;	రైల్వే ఎంక్వయిరీ నెం: 272777	గ్యాస్ ఏజెన్సీ : 272220	ఎమ్మార్వో ఆఫీస్ : 272247	పోలీస్ స్టేషన్ : 272333	మహిళల వేధింపుల ఫిర్యాదు: 1091	అగ్రికల్చరల్ ఆఫీస్ : 274649
విద్యుత్ ఎంక్వయిరీ : 272246	ప్రభుత్వాసుపత్రి : 272111	అంబులెన్స్ నెం: 108, 272111	ఆర్టీసీ ఎంక్వయిరీ : 272888	పోలీస్ కంట్రోల్ రూం: 100	ఫైర్ స్టేషన్ : 101	

గద్వాల

ఏడు మాసాలైనా అందని ఆర్థికసాయం



బీసీ కమిషన్ సభ్యుడు ఆంజనేయులుగౌడ్‌తో మొర పెట్టుకుంటున్న బాధితులు

ఆలూరు(గట్టు), న్యూస్‌టుడే : ఆలూరు గ్రామంలో ఏడు మాసాల కింద జరిగిన విద్యుత్తు ప్రమాదంలో దుర్మరణం పాలైన ముగ్గురు రైతులు ఉరుకుంద, ఈరన్న, బుడ్డన్నల కుటుంబాలకు ఇప్పటికీ ప్రభుత్వం నుంచి సాయం అందలేదు. ఆదివారం జిల్లా కేంద్రానికి వచ్చిన రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు ఆంజనేయగౌడ్‌ను రైతుల భార్యలు సుజాత, గోవిందమ్మ, సరోజ కలిసి వారి గోడు వెళ్లబోసుకున్నారు. పెద్దదిక్కును కోల్పోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి ఆదుకోవాలని మొరపెట్టుకున్నారు. ఈ విషయంపై ముఖ్యమంత్రిని సంప్రదించి ఆర్థికసాయం అందేలా చూస్తానని ఆంజనేయగౌడ్ హామీ ఇచ్చారు.

శుభాకాంక్షలు

మీ బంధువులు, మిత్రులు, ఆత్మీయులు, శ్రేయోభిలాషులకు, పుట్టినరోజు, వివాహ, పదవీ విరమణ సందర్భంగా తక్కువ ధరలో ప్రకటనల కోసం ఈనాడు ఏజెంటు ను సంప్రదించండి లేదా ఈ నెంబరుకు ఫోన్ చేయండి

Cell: 8008533277

సమస్యలు ఇలా.. పరిష్కరించాలి త్వరగా

ప్రజా సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకుపోయేందుకు చేపట్టిన 'ఈనాడు వాట్సాప్' కార్యక్రమానికి చక్కని స్పందన లభిస్తోంది. పాఠకులే పాత్రికేయులై తమ ప్రాంత సమస్యల వివరిస్తూ అందుకు అద్దం పట్టే చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపిస్తున్నారు. ఇలా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సమస్యల చిత్రాలను 'న్యూస్‌టుడే' అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చొరవచూపింది. ఆ వివరాలు ఇవీ..

– న్యూస్‌టుడే, గట్టు

వాట్సాప్ నంబర్లు : గద్వాల గ్రామీణం : 94404 19469, గద్వాల : 80085 73913, 80085 74903, 90522 11532, ధరూర్ : 94402 10869 , మల్దకల్ : 75690 80349 , గట్టు, కేటీదొడ్డి : 99089 21028

పాఠశాలకు మరమ్మతులు కరవు



సమస్య : పాఠశాల పైకప్పు ముందు భాగం పెచ్చులూడింది. దాదాపు ఆరేళ్లుగా రంగులు వేయటం లేదు. పాఠశాలకు మరమ్మతు చేయించి రంగులు వేయాలి.

– రమేష్, మిట్టదొడ్డి

సమాధానం : ఎస్ఎంసీ ఛైర్మన్, హెచ్ఎంతో మాట్లాడి మరమ్మతులు, రంగులు వేసేందుకు ఏర్పాట్లు చేస్తాం.

– కొండారెడ్డి, ఎంఈవో

చిత్తడి రహదారితో ఇబ్బందులు



సమస్య : తేలిక పాటి వర్షం కురిస్తే చాలు.. ప్రధాన రహదారిపై ఉన్న గుంతల్లో నీరు చేరుతోంది. వీధి చిత్తడిగా మారి నడిచేందుకు వీలు లేకుండా ఉంది. గుంతలు పూడ్చాలి.

– శ్రీనివాసులు, ఆరగిద్ద

సమాధానం : సర్పంచిని సంప్రదించి గుంతలు పూడ్చే ఏర్పాటుచేస్తాం.

– రాంమ్మోహన్‌రావ్, ఈవోఆర్డీ.

నిరుపయోగంగా నీటిట్యాంకు



సమస్య : బీసీ కాలనీలో గతంలో నిర్మించిన మినీ నీటిట్యాంకుకు నీటిని వదలటం లేదు. వృథాగా ఉంటున్న ట్యాంకును ఉపయోగంలోకి తేవాలి.

– రమేష్, రాయాపురం

సమాధానం : సర్పంచితో మాట్లాడి నీటి ట్యాంకును వినియోగంలోకి తెస్తాం.

– మోహిన్, ఏఈ

ప్రమాదకరంగా మూలమలుపు



సమస్య : గట్టు నుంచి గద్వాలకు వెళ్లే ఆర్ అండ్‌బీ రహదారి పెంచికలపాడుకు మళ్లేచోట ఉన్న బావి గుంత ప్రమాదకరంగా మారింది. ద్విచక్రవాహనాదారులు ప్రమాదాలకు గురవుతున్నారు.

– బాబు, పెంచికలపాడు

సమాధానం : సంబంధిత అధికారులను సంప్రదించి వేగ నియంత్రిక ఏర్పాటు చేసేలా చూస్తాం.

– నర్సింహులు నాయుడు, ఎంపీడీవో

యువజన సంఘం ఏర్పాటు

అంతంపల్లి(గట్టు), న్యూస్‌టుడే : అంతంపల్లిలో ఆదివారం యువకులు చైతన్య యువజన సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఎంవీఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అధ్యక్షుడిగా రమేష్, ఉపాధ్యక్షుడిగా శ్రీను, కోశాధికారిగా దానప్ప, సలహాదారుగా సత్యనారాయణలు ఎంపికయ్యారు. గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించినందున ఆయా కార్యక్రమాలకు తమ వంతుగా సహకారం అందిస్తామని సంఘం నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ఎంవీఎఫ్ సమన్వయకర్త కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



అంతంపల్లిలో సమావేశమైన యువకులు

వార్డు సభ్యురాలిని తొలగించటం తగదు

సల్కాపురం(గట్టు), న్యూస్‌టుడే : గట్టు పంచాయతీ పరిధి సల్కాపురం గ్రామ వార్డు సభ్యురాలు సంతోషమ్మ ఎన్నిక చెల్లదంటూ అధికారులు తొలగించటం తగదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హనుమంతు రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో ఓట్ల లెక్కింపు సమయంలో అధికారులు చేసిన తప్పిదాన్ని కప్పిపుచ్చుకుని, నాలుగేళ్ల తర్వాత నిష్కారణంగా ఆమెను తొలగించారని ఆరోపించారు. పూర్తిస్థాయి విచారణ చేపట్టి ఆమెకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

శాంతినగర్‌లో భారీ వర్షం

శాంతినగర్, న్యూస్‌టుడే : మండల కేంద్రమైన శాంతినగర్‌లో అదివారం ఉదయం 6 గంటల నుంచి 11గంటల వరకు భారీగా వర్షం కురిసింది. దీనితో వీధుల్లో నీళ్లు నిలిచిపోయాయి. పట్టణంలోని రామచంద్ర నగర్, జమ్మలమడుగు, కోయిలదిన్నె రోడ్డు సమీపంలో వర్షపు నీరు రోడ్డుపై ప్రవహించాయి. దీనితో ఆయా కాలనీవాసులు ఇబ్బందిపడ్డారు. రాజోలితో పాటు, టి.గార్లపాడు, పి.గార్లపాడు, తుమ్మిళ్ల, ముండ్లదిన్నె తదితర గ్రామాల్లో వర్షం కురిసింది. వాడు పడుతున్న పంటలకు జీవం వచ్చిందని అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వర్షం కారణంగా రహదారులన్నీ బురదమయంగా మారిపోయి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. డ్యాం రహదారి, పునరావాస గృహాలు, శాంతినగర్‌లో రహదారులు అధ్వానంగా మారాయి. వాహనదారులు నానా అవస్థలు పడ్డారు.

OPEN 10th ఒకే సం॥లో INTER
ఎలాంటి విద్యార్హత లేకున్నా OPEN DEGREE & PG
Cell: 90100 16464 73969 01351

మయూరాన్ని కాపాడిన యువకులు

విఠలాపురం(మల్దకల్), న్యూస్‌టుడే : జాతీయ పక్షి నెమలి కుక్కల బారిన పడకుండా ఆదివారం విఠలాపురం గ్రామ యువకులు రక్షించి అధికారులకు అప్పగించారు. గ్రామస్థుల కథనం మేరకు.. గ్రామ శివారులోని పొలంలో సంచరిస్తున్న ఓ నెమలి ఊరకుక్కల కంట పడింది. కుక్కలన్నీ అక్కడికి చేరుకుని నెమలిని వెంబడించాయి. నెమలి గ్రామం వైపు వస్తుండగా పొలాల్లో ఉన్న యువకులు రాందాస్, కిష్టన్న, శేఖర్‌లు గమనించారు. కుక్కలను తరిమి నెమలిని పట్టుకుని పోలీసులు, అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. అధికారులు గ్రామానికి నెమలిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు యువకులను అభినందించారు.



అధికారులకు నెమలిని అప్పగిస్తున్న యువకులు

గ్రామీణ వైద్యులకు న్యాయం చేయాలి

మల్దకల్, న్యూస్‌టుడే: పల్లె ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించి న్యాయంచేసే వరకు పోరాటం సాగిస్తామని తెలంగాణ పట్టణ, గ్రామీణ వైద్యుల ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాహేర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన జిల్లా ఆర్ఎంపీలు, పీఎంపీల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 70వేల మంది గ్రామీణ వైద్యులు పనిచేస్తున్నారని, వీరందరినీ ప్రభుత్వం గుర్తించేలా కృషి చేస్తున్నట్లు వివరించారు. పారా మెడికల్ బోర్డు ద్వారా గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇప్పించి ప్రభుత్వ ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.టీ .శంకర్, జిల్లా నేతలు భీష్మాచారి, షాకీర్, బీజే నాయుడు, ఇబ్రహీం, రాజు, ఖలీల్, అహ్మద్, గోవింద పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర నేత తాహేర్

123వ రైల్వే గేటును తెరిపించాలని వినతి

మానవపాడు : జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండల పరిధిలో ఉన్న 123వ రైల్వే గేటును సంబంధిత అధికారులు మూసివేయించారని, ఈ రైల్వే గేటును తెరిపించాలని కోరుతూ అలంపూర్ శాసనసభ్యులు సంపత్‌కుమార్‌తో పాటు చిన్నపోతులపాడు, పెద్దపోతులపాడు, బొంకూరు గ్రామాలకు చెందిన రైతులు, గ్రామ ప్రజలు ఎంపీ నందిఎల్లయ్యను కలిసి వినతిపత్రం సమర్పించినట్లు ఆదివారం తెలిపారు. రైల్వే అధికారులు మాత్రం 122వ రైల్వే గేటు ద్వారా రాకపోకలు జరుపుకోవాలని పేర్కొంటున్నా అధిక దూరం అవుతుందని ఎంపీకి వివరించారు. 123వ రైల్వే గేటు ద్వారా 80 ఏళ్ల నుంచి రాకపోకలు జరుగుతున్నాయని, రైల్వే అధికారులు స్పందించేలా చొరవ చూపాలని ఎంపీని కోరారు. ఆంజనేయరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, రాజశేఖర్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సంకీర్తన

ఎల్కూరు(మల్దకల్), న్యూస్‌టుడే : తితిదే, హిందూ ధర్మప్రచార పరిషత్తు ఆధ్వర్యంలో ఆదివారం ఎల్కూరులోని చెన్నకేశవస్వామి ఆలయంలో మనగుడి కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు, సాయంత్రం 7.00 గంటలకు గ్రామ వీధుల్లో తిరిగి సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించారు. పట్టాభి రామస్వామి భజన మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన సంకీర్తన ఆకట్టుకుంది. కార్యక్రమంలో రంగస్వామి, సురేష్, ఆంజనేయులు, నల్లారెడ్డి, వెంకట్రాములు, భజన బృందం పాల్గొన్నారు.

శ్రీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు

జోగుళాంబ గద్వాల జిల్లా ప్రజలకు, మా కస్టమర్లకు, శ్రేయోభిలాషులకు విద్యార్థిని, విద్యార్థులకు, ప్రజాప్రతినిధులకు శ్రీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు.

న్యూ మారుతి సప్లయర్స్
ఆంధ్రాబ్యాంక్ ప్రక్కన, గద్వాల
Cell: 9440545578, 7013931113
షామియాలు, ఫైబర్ కుర్చీలు, టేబుల్స్, జంకాణాలు, వంట సామాగ్రీ, జనరేటర్స్, గ్రయిండర్, చెమ్కికి, & ఫ్లవర్ డెకరేషన్స్
క్యాటరింగ్ సర్వీస్, మా ప్రత్యేకత



ఎ.శ్రీనివాస్‌రెడ్డి
గద్వాల

ఈనాడు దినపత్రిక కావలసినవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 99084 54448

ఈనాడు దినపత్రికలో ప్రకటనలు (యాడ్స్) ఇవ్వదలచినవారు ఈనాడు ఏజెంటును సంప్రదించండి లేదా ఈ నెంబరుకు ఫోన్ చేయండి 96528 85847

1800-425-8888 ఈనాడు టోల్ ఫ్రీ ఉచితంగా ఫోన్ చేయండి

ప్రతిరోజూ ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు

మొక్కవోని సంకల్పం..

హరితమిత్ర పురస్కారం

- రాష్ట్ర స్థాయి అవార్డుకు కొత్తకోట కస్తూర్బా ఎంపిక
- ఆగస్టు 15న ప్రదానం



కస్తూర్బాలో మొక్కలు నాటుతున్న విద్యార్థులు (పాతచిత్రం)

రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో 22 శాతం ఉన్న అడవులను విస్తృతంగా పెంచేందుకు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన తెలంగాణకు హరిత హారం కార్యక్రమం ముఖ్యమంత్రి కేసీఆర్ మానసపుత్రిక.. ఇందులో భాగంగా ప్రతి ఒక్కరు కనీసం పది మొక్కలైనా నాటి వాటిని సంరక్షిం చాల్సిన బాధ్యతలను తీసుకోవాలి. అప్పుడే హరితహారం కార్యక్రమం విజయవంతమవుతుంది.

● గతేడాది జులై 25న కొత్తకోట (అమడబాకుల) కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో హరితహారంలో చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్న మాటలివి.



కస్తూర్బా ఆవరణలో ఏపుగా పెరిగిన నీలగిరి, వేప, పూల మొక్కలు

న్యూస్‌టుడే, అమడబాకుల (కొత్తకోట గ్రామీణం)

'ఈనాడు, ఈటీవీ తెలంగాణ' ఆధ్వర్యంలో 'వనభారతి, జనహారతి' కార్యక్రమంలో భాగంగా కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం ఆవరణలో అధికారుల సహకారంతో విద్యార్థినులు మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మొక్కలు నాటి ఏడాది కావడంతో కస్తూర్బాలో నీలగిరి, కాగితం పూలు, మామిడి, వేప కానుగ, గన్నేరు, దానిమ్మ, బాదం వంటి 1650 మొక్కలు ఏపుగా పెరిగి నేడు పచ్చదనాన్ని సంతరించుకున్నాయి. హరితహారం - 2లో భాగంగా 'ఈనాడు - ఈటీవీ' సౌజన్యంతో జులై 25న మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే ఆల గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి జూపల్లి కృష్ణారావు, జడ్పీ ఛైర్మన్ బండారి భాస్కర్ వంటి ప్రముఖులు పాల్గొని ఒకే రోజు రెండు వేల మొక్కలు నాటారు. గుంతలను ముందు రోజు సిద్ధం చేయగా విద్యార్థులు మొక్కలను దత్తత తీసుకొని సంరక్షిస్తున్నారు. నిత్యం ఉపాధి హామీ కూలీలతో పాటు కస్తూర్బా విద్యార్థులు ఆలనపాలన చూస్తుండటం విశేషం. వేసవిలోను మండలాభివృద్ధి అధికారి, ఉపాధి హామీ అధికారులు ప్రత్యేక శ్రద్ధతో మొక్కలకు నీళ్లు పోయిస్తున్నారు. సంరక్షణ కోసం జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అధికారుల కృషి విద్యార్థుల సంకల్పం వెరసి కస్తూర్బా విద్యాలయం రాష్ట్రస్థాయిలోనే హరితమిత్ర అవార్డు - 2017కు ఎంపికైంది. ఈ సందర్భంగా అధికారులు, విద్యార్థులు తమ అభిప్రాయాలను 'న్యూస్‌టుడే'తో పంచుకున్నారు.



గతేడాది జులై 25న కస్తూర్బా పాఠశాలలో మొక్కలు నాటుతున్న మంత్రులు తుమ్మల, జూపల్లి, ఎమ్మెల్యే ఆల



పది మొక్కలను పెంచుతున్నాం.. : మా విద్యాలయానికి వచ్చిన మంత్రి ప్రతి విద్యార్థి పది మొక్కలను తీసుకొని సంరక్షించాలని పిలుపు ఇవ్వడంతో నేను మా స్నేహితులందరం ఆ మాటలను అక్షరాల అమలు చేస్తున్నాం. మేమిద్దరం కలిసి నాటిన మొక్కలను దత్తత తీసుకొని వారం చివరిలో వాటి బాగోగులు చూసుకుంటున్నాం. మా పాఠశాల రాష్ట్ర స్థాయిలో హరిత మిత్ర అవార్డుకు ఎంపిక కావడం మాకెంతో సంతోషాన్నిచ్చింది. **- రేవతి, శివప్రియ, తొమ్మిదో తరగతి**



వనభారతి - జనహారతి స్ఫూర్తితో.. : 'ఈనాడు, ఈటీవీ తెలంగాణ' ఆధ్వరంలో చేపట్టిన వనభారతి జనహారతి స్ఫూర్తితో విద్యార్థులందరం మొక్కల సంరక్షణ చేపట్టాం. కస్తూర్బా విద్యాలయంలో పెద్ద ఎత్తున ఒకే రోజు మొక్కలు నాటడం మరిచిపోలేం. ఇప్పుడు మా పాఠశాల ఆవరణ పచ్చదనం పరుచుకొని అందంగా తయారైంది. రోజూ మొక్కలను పరిశీలించి రక్షణ బాధ్యతలు చూస్తాను. మొదళ్ల వద్ద పాదులు తీసి నీటిని పోసి వాటిని కాపాడుకుంటున్నాం. **- సింధుజ, తొమ్మిదో తరగతి**



బాధ్యతగా తీసుకున్నాం.. : మండలంలో తెలంగాణకు హరితహారంలో భాగంగా మొక్కలు నాటేందుకు అధికారులు సమన్వయంతో పని చేసుకుంటూ ముందుకు వెళ్తున్నాం. గతేడాది 'ఈనాడు, ఈటీవీ తెలంగాణ' ఆధ్వర్యంలో కస్తూర్బాలో చేపట్టిన హరితహారం కార్యక్రమంలో వేలాది మొక్కలు నాటి వాటిని ఎంత ఇబ్బందైనాసంరక్షించే బాధ్యత చేపట్టాలని నిర్ణయించాం. మా మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం రాష్ట్రస్థాయిలో హరిత మిత్ర అవార్డుకు ఎంపిక కావడంతో మా అధికారుల కష్టానికి తగిన గుర్తింపు లభించినట్లయింది. **- సుదర్శన్, ఎంపీడీవో, కొత్తకోట**



అందరి సహకారంతోనే.. : మండల అధికారులు, ఉపాధి హామీ అధికారులు, సిబ్బంది, కూలీలు, విద్యార్థులతో పాటు విద్యాలయ ఆవరణలో పెద్ద ఎత్తున మొక్కలు నాటేందుకు ప్రణాళిక రూపొందించిన 'ఈనాడు ఈటీవీ' సహకారంతోనే ఇంతటి ఘనత సాధ్యమైంది. పాఠశాలలో నాటిన ప్రతి మొక్కను రక్షించేందుకు అధికారులు తీవ్రంగా కృషి చేశారు. మా పాఠశాల రాష్ట్రస్థాయిలో హరితమిత్ర అవార్డుకు ఎంపిక కావడం ఆనందంగా ఉంది. మరిన్ని మొక్కలు నాటేందుకు ప్రణాళిక రూపొందించాం. **- శిరీష, ప్రత్యేక అధికారిణి, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, కొత్తకోట**

నేడు కొత్తకోటకు హోంమంత్రి నాయిని

కొత్తకోట, న్యూస్‌టుడే : రాష్ట్ర హోంశాఖ మంత్రి నాయిని నర్సింహా రెడ్డి వనపర్తి జిల్లా కొత్తకోటలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వస్తున్నట్లు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి క్యాంపు కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. సోమవారం ఉదయం 10 గంటలకు వెంకటగిరి గుట్ట వద్ద 33/11 కేవీ విద్యుత్తు ఉప కేంద్రం కోసం భూమి పూజ, అనంతరం మదనాపురం మండలం తిర్మలాయపల్లిలో ఆచార్య జయశంకర్ విగ్రహావిష్కరణ, అనంతరం కొత్తకోట మండలం రాయనిపేట వద్ద ఏర్పాటు చేసిన రాజబహద్దూర్ వెంకట్రామారెడ్డి విగ్రహావిష్కరణ, అనంతరం విలియంకొండ వద్ద ఆర్‌బీవీఆర్ రెడ్డి హాస్టల్ అనుబంధ ఉన్నత పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించే కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. రాజబహదూర్ వెంకట్రామారెడ్డి ఎడ్యుకేషనల్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసినట్లు సంస్థ అధ్యక్షులు డా. రఘుపతిరెడ్డి తెలిపారు. హోంమంత్రితో పాటు మంత్రులు జూపల్లి కృష్ణారావు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు నిరంజన్‌రెడ్డి, జిల్లా పరిషత్తు ఛైర్మన్ బండారి భాస్కర్, ఎంపీలు ఏపీ జితేందర్‌రెడ్డి, కసిరెడ్డి నారాయణ రెడ్డి పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.



రాయినిపేట స్టేజ్ వద్ద ప్రారంభానికి సిద్ధమవుతున్న రాజాబహద్దూర్ వెంకట్రామారెడ్డి విగ్రహం

అధికార లాంఛనాలతో ఎస్‌ఐకి వీడ్కోలు



అంత్యక్రియల ఊరేగింపు.. అంతర చిత్రంలో మృతదేహం

గుండుమాల్ (కోస్గి గ్రామీణం), న్యూస్‌టుడే : రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎస్ఐ ఖలీల్‌కు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. కోస్గి మండలం గుండుమాల్ గ్రామానికి చెందిన ఖలీల్ వికారాబాద్‌లో ఎస్‌బీలో ఎస్ఐగా విధులు నిర్వహిస్తుండగా శనివారం రాత్రి హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. ఆదివారం మృతదేహాన్ని గుండుమాల్‌కు తరలించారు. కుటుంబసభ్యులు, గ్రామస్థులు మృతదేహాన్ని చూసి కన్నీటి పర్యంతమయ్యారు. స్థానిక మసీదులో ప్రార్థనలు నిర్వహించిన అనంతరం ఊరేగింపుగా శ్మశానవాటికకు తీసుకెళ్లారు. అంత్యక్రియలను వికారాబాద్ ఎస్ఐ భాగప్ప ఆధ్వర్యంలో పోలీసు బ్యాండు మోగిస్తూ తుపాకులతో గౌరవ వందనం చేశారు. గాలిలో కాల్పులు జరిపి లాంఛనంగా అంత్యక్రియలు నిర్వహించారు. వికారాబాద్ జిల్లాకు చెందిన ఎస్ఐలు, పోలీసులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సర్పంచి సురేష్‌రెడ్డి, ఎస్ఐ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



గాలిలో కాల్పులు జరుపుతున్న పోలీసులు

ఏటీఎం కార్డులు మార్చి చోరీలు..

నిందితుడి అరెస్టు

గద్వాల న్యూటౌన్, న్యూస్‌టుడే : గద్వాల పట్టణంతోపాటు పలు ప్రాంతాల్లో నిరక్షరాస్యులు, అమాయకులను లక్ష్యంగా చేసుకొని ఏటీఎం కార్డులు మార్చి డబ్బులు డ్రా చేసిన కేసుల్లో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. గద్వాల ఇన్‌ఛార్జి సీఐ సురేశ్ కథనం ప్రకారం.. కర్నూలుకు చెందిన సిద్దేశ్‌రెడ్డి గద్వాల పట్టణంలోని ఎస్‌బిహెచ్ ప్రాంతంలో అనుమానాస్పద రీతిలో తచ్చాడుతుండగా ఎస్సై శ్రీనివాసులు అదుపులోకి తీసుకొని విచారించారు. దీంతో ఏటీఎం కార్డులు మార్చి చోరీలు చేసిన విషయం వెలుగులోకి వచ్చింది. కొంతకాలంగా నిరక్షరాస్యులు, అమాయకులను లక్ష్యంగా చేసుకొని ఏటీఎంలో వారికి సాయపడేవాడు. వారి పిన్ నంబరు తెలుసుకుని వారికి తన వద్ద ఉన్న పాత కార్డు ఇచ్చి వారి కార్డు తనవద్దే ఉంచుకునేవాడు. అనంతరం పిన్ నంబరు ద్వారా వారి ఖాతాల్లోని సొమ్మును తీసుకునేవాడు. విచారణ అనంతరం కేసు నమోదు చేసినట్లు సీఐ సురేశ్ తెలిపారు. ఎక్కడెక్కడ చోరీలకు పాల్పడిన విషయాలను ఆధారాలతో సహా బయట పెట్టడం కోసం నిందితుడిని విచారిస్తున్నట్లు చెప్పారు.



నిందితుడి వివరాలు వెల్లడిస్తు న్న సీఐ, ఎస్సైలు

పల్లె గడపన మేలుజాతి పశువులు

గోపాలమిత్రల అవిరళకృషి ● సత్ఫలితాలు ఇస్తున్న కృత్రిమ గర్భధారణ


కృత్రిమ గర్భధారణతో పుట్టిన లేగదూడతో అల్లమయ్య

న్యూస్‌టుడే, మహబూబ్‌నగర్(వ్యవసాయం)

ఉమ్మడి జిల్లాలో మేలుజాతి పశు సంపద విస్తరిస్తోంది. వీటి వల్ల పాల ఉత్పత్తి గణనీయంగా పెరుగుతుండటంతో పశుపోషకులు మంచి ఆదాయం పొందుతున్నారు. కృత్రిమ గర్భధారణలతో మేలుజాతి పశు సందప వృద్ధి చెందడంలో గోపాలమిత్రల కృషి ఎంతో ఉంది. 2000-01 సంవత్సరంలో ప్రయివేటు సంస్థల సహకారంతో చేపట్టిన కృత్రిమ గర్భధారణతో పాడి సంపద పెరిగింది. ఉమ్మడి జిల్లాలో ఏటా సరాసరి 15 వేలకుపైగానే జెర్సీ, హెచ్‌ఎఫ్, ఒంగోలు. క్రాస్ జెర్సీ వంటి జాతి ఆవులు, గేదెలు ఉత్పత్తి అవుతున్నాయి. ప్రస్తుతం జిల్లాలో 2011 సంవత్సర పశుగణన లెక్కల ప్రకారం ఉమ్మడి జిల్లాలో 8.44 లక్షల గోజాతి ఉంది. ఇప్పటికే ఆ లెక్కల సంఖ్య దాదాపు పది లక్షలకుపైగా చేరి ఉంటుందని అధికారుల అంచనా. ఉమ్మడి జిల్లాలో 70 శాతం మేలు జాతిరకం ఉందని పశు సంవర్ధక శాఖ అంచనా. 16 ఏళ్లలో పశు సంవర్ధక శాఖ, గోపాల మిత్రలు కలిసి సరాసరి మూడు లక్షలకుపైగా మేలుజాతి రకం పశు సంతతికి బాటలు వేశారు. వీటి ద్వారా ఒక్కో ఆవు, గేదె ఆరు నుంచి ఎనిమిది లీటర్ల పాల ఉత్పత్తి అవుతోంది.

● ఉమ్మడి జిల్లాలో 253 మంది గోపాలమిత్రలు సేవలు అందిస్తున్నారు. రైతుల ఇళ్లల్లో ఉన్న నాటురకం ఆవులు, గేదెలకే జెర్సీ, హెచ్ ఎఫ్, ఒంగోలు తదితర జాతికి చెందిన సెమెన్‌ను ఇస్తూ కృత్రిమ గర్భధారణ చేయిస్తున్నారు. వీటి ప్రభుత్వం కరీంనగర్ నుంచి సరఫరా చేస్తోంది. కేవలం పాల ఉత్పత్తిని పెంచాలన్న ఉద్దేశంతో చేపట్టిన కృత్రిమ గర్భధారణ మంచి ఫలితాలను ఇస్తోంది. షాద్ నగర్ సమీపంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న సెమెన్ సెంటర్ పూర్తిస్థాయిలో రూపుదాలిస్తే.. మేలురకం జాతి పశుసంపద మరింత వృద్ధి చెందుతుందని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా.దుర్గయ్య తెలిపారు. ఇంకా గ్రామీణ ప్రాంతాలకు సేవలు విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. గోపాలమిత్రలు కృత్రిమ గర్భధారణతోపాటు ఆవులు, గేదెలకు గాలికుంటు వ్యాధి ప్రబలినా.. గొర్రెలకు పురుగు కొట్టు రోగం వచ్చినా సేవలందిస్తున్నారని చెప్పారు.


కృత్రిమ గర్భధారణతో పుట్టిన జెర్సీ లేగదూడ

విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు పెంపొందించాలి

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న త్రీఆర్ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు పెంచేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరారు. ఆదివారం ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆడమ్స్, ఉపాధ్యక్షుడు ప్రకాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజునాయక్, పండిత పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీష్, టీఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు సతీష్‌కుమార్, బీటీఏ జిల్లా అధ్యక్షుడు చెన్నయ్య మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల్లో సామర్థ్యాలు లేకపోవడానికి ప్రాథమిక పాఠశాలలపై ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, ఉన్నత పాఠశాలలపై ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు తప్పులను నెట్టుకునే వారని అన్నారు. ప్రస్తుతం కార్యక్రమం అమలు చేస్తున్న నేపథ్యంలో విద్యార్థుల్లో చదవడం, రాయడం వంటి అంశాల్లో అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమం విజయవంతం అయితే ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల నమ్మకం పెరుగుతుందని అన్నారు.

నేటి ప్రజావాణి రద్దు

కలెక్టరేట్, న్యూస్‌టుడే : ఈ నెల 14న సోమవారం ప్రభుత్వ సెలవు దినం కావడంతో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ పరిష్కార దినం సందర్భంగా సోమవారం కలెక్టరేట్ రెవెన్యూ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి కె.వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. సెలవు దినం కావడంతో అధికారులెవరూ అందుబాటులో ఉండరని, వినతులు, ఫిర్యాదులు అందించేందుకు ప్రజలు కలెక్టరేట్‌కు రావద్దని ఆయన పేర్కొన్నారు.

ఎస్టీయూ జిల్లా కార్యవర్గం ఎన్నిక


వెంకటేశ్వర్లు


శశిధర్

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) జిల్లా కార్యవర్గాన్ని ఆదివారం ప్రకటించారు. సంఘ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు భుజంగరావు, సదానందంగౌడ్ ఎన్నికల పర్యవేక్షకులుగా, కరుణాకర్ రెడ్డి ఎన్నికల పరిశీలకులుగా, నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు పర్వత్‌రెడ్డి ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా వెంకటేశ్వర్లు, శశిధర్, కోశాధికారిగా రాజేష్‌కుమార్, అసోసియేట్ అధ్యక్షులుగా ఖుద్‌రతుల్లా, విజయేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా జెర్మియ, అదనపు ప్రధాన కార్యదర్శులుగా వై.సి.శేఖర్, వెంకన్‌గౌడ్, కార్యదర్శిగా రాజేష్‌లను ఎన్నుకున్నారు.

సమస్యలు పరిష్కరించకపోతే మెరుపు సమ్మె

సెర్ప్ మండల స్థాయి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఫరూఖ్


సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేస్తున్న సెర్ప్ ఉద్యోగులు

పాలమూరు, న్యూస్‌టుడే : డీఆర్‌డీఏ-ఐకేపీ ఆధ్వర్యంలోని మండల మహిళా సమాఖ్యలలో పని చేస్తున్న సెర్ప్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే ఈ నెల 16వ తేదీ నుంచి మెరుపు సమ్మె చేపడతామని సెర్ప్ మండల స్థాయి ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఫరూఖ్ హెచ్చరించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో సెర్ప్ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెర్ప్ ఆధ్వర్యంలో నడిచే మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్లు, ఖాతా నిర్వాహకులు, అటెండర్ తదితరులు అనేకేళ్ల నుంచి తక్కువ వేతనంపై పని చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తోందన్నారు. సమస్యలపై ఈ నెల 1వ తేదీన సెర్ప్ సీఈవో పౌసమీ బసుకు వినతి పత్రం ఇచ్చామని, ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇంకా రెండు రోజుల సమయం ఉందని, నిర్ణీత గడువులోగా సమస్యలను పరిష్కరించకపోతే మెరుపు సమ్మె చేయడానికి ఉద్యోగులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. 12 ఏళ్ల నుంచి విధులు నిర్వర్తిస్తున్న తమకు 2013లో అప్పటి ప్రభుత్వం హెచ్‌ఆర్ పాలసీని వర్తింప చేస్తూ ఉత్తర్వులు ఇచ్చినా వాటిని అమలు చేయడం లేదని, కనీస వేతనం రూ.18,500 ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఆరోగ్య భద్రత, బీమా, ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని తదితర డిమాండ్లను సీఈవో దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. జిల్లాలో కూడా సమ్మె గురించి డీఆర్‌డీవో, ఏపీఎంలకు ఈ నెల 4వ తేదీన వినతి పత్రాలు ఇచ్చినట్లు వివరించారు. కార్యక్రమంలో సెర్ప్ మండల స్థాయి ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా కోశాధికారి కవిత, నాయకులు శంకర్, రాజు, అనూష, అరుణ, రవి కుమార్, రుక్మిణి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

త్రోబాల్ సబ్‌జూనియర్స్ బాలుర జట్టుకు కాంస్యం



మూడో బహుమతి అందుకుంటున్న త్రోబాల్ బాలుర జట్టు

మహబూబ్‌నగర్ (క్రీడలు), న్యూస్‌టుడే : త్రోబాల్ జూనియర్స్ రాష్ట్రస్థాయి టోర్నీలో జిల్లా బాలుర జట్టు మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకం అందుకొంది. ఈ నెల 12, 13 తేదీల్లో హైదరాబాద్ అమీర్‌పేట ఉన్నత పాఠశాలలో నిర్వహించిన టోర్నీలో బాలుర జట్టు మూడో స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా జిల్లా జట్టును త్రోబాల్ సంఘం చీఫ్ ప్యాట్రన్ బి.రాంరెడ్డి, ప్యాట్రన్ సయ్యద్ తఖియుద్దీన్, సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సాదత్‌ఖాన్, మహ్మద్ జియాఉద్దీన్ ఆదివారం అభినందించారు. భవిష్యత్తులో మరింత సాధన చేసి విజయాలు సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు.

ADMISSION NOTIFICATION

Applications are invited for admission into B.Pharmacy course for the acedemic year 2017-18 under the 'B' category for the academic year 2017-18

KOTTAM INSTITUTE OF PHARMACY

Erravally 'X' Roads, Itikyal (M), Jogulamba Gadwal District-509 125

Affiliated to Palamuru University, Recognized by PCI, New Delhi

Convener- 42 seats, Management-18 seats

For further details Contact:

Kottam Institute of Pharmacy, Erravally 'X' Roads, Itikyal (M), Jogulamba Gadwal District-509 125,

Ph: 9490197704 / 9885918888

SVS SCHOOL OF NURSING

YENUGONDA, MAHABUBNAGAR

GNM ADMISSINS 2017-2018

SVS School of Nursing MAHABUBNAGAR GNM-3 years కోర్సు నందు 2017-18 సం॥నికి పరిమిత సీట్లు కలవు

అర్హతలు: ఇంటర్‌మీడియట్ BI.P.C, Vocational MPHW(F) / ఇంటర్ Any Group

SC, ST-40% MARKS, BC, OC-45% MARKS

Contact Numbers: 9441628035, 08542-231144

పురపాలక సంఘ కార్యాలయము, గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లా

లేఖ నెం. E1/SBM/2017 తేది: 13.08.2017

ప్రాథమిక ప్రకటన

ఇందుమూలముగా గద్వాల పురపాలక సంఘం పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా, గద్వాల పట్టణమును ప్రాథమిక బహిరంగ మల మూత్ర విసర్జన రహిత పట్టణముగా ప్రకటించుచున్నాము. ఇందుమూలముగా ఏమైనా ఆక్షేపణలు అభ్యంతరములు, సూచనలు చేయదలిచినచో, ఈ దిగువ సంతకము దారులకు తేది: 29.08.2017 లోపు వ్రాత పూర్వకముగా పంపవలెను. అందిన సలహాలు సూచనలు అభ్యంతరాలు పరిశీలించి శాశ్వత బహిరంగ మల విసర్జన రహిత పట్టణముగా ప్రకటించబడును.

సం/- **కమిషనర్**, పురపాలక సంఘం, గద్వాల

ఈనాడు పెళ్లిపందిరి.నెట్

ఆగష్టు 27న మహబూబ్‌నగర్‌లో

వాల్మీకి (బోయ) వధూవరుల వివాహ పరిచయ వేదిక

వాల్మీకి (బోయ) కమ్యూనిటీలో సంబంధాలను అన్వేషించే వారి సౌకర్యార్థం ఈనాడు పెళ్లిపందిరి.నెట్ మహబూబ్‌నగర్‌లో పరిచయ వేదిక నిర్వహిస్తుంది. రిజిష్ట్రేషన్స్ దిగువ చిరునామాల్లో/ఆన్‌లైన్ www.eenadupellipandiri.net లో కూడా చేసుకోవచ్చు.

వేదిక : వి. వి. కన్వెన్షన్ హాల్, సుభాష్‌నగర్, తెలంగాణ చౌరస్తా, బోయినపల్లి గేట్ రోడ్, మహబూబ్‌నగర్.

తేది : ఆగష్టు 27, 2017 ఆదివారం

సమయం : ఉదయం గం. 9:00 ల నుండి



10% Discount ముందుగా రిజిష్ట్రేషన్ చేసుకునేవారికి 10% తగ్గింపు కలదు. 10% తగ్గింపు పొందుటకు ఆఖరు తేది : 17-08-2017.

మరిన్ని వివరాలకు సంప్రదించండి : ఫోన్: 8008551130, 8008529393

ఇంటి నెం. 1-6-72/6, రైల్వే స్టేషన్ రోడ్, తెలంగాణ నాన్ గెజిటెడ్ భవన్ ఎదురుగా, తెలంగాణ చౌరస్తా, మహబూబ్‌నగర్.

ప్రత్యేకతలివీ:-
- వధువు / వరుడు వారి ఇష్టాఇష్టాల పరిచయం.
- వధువు / వరుడు వివరాలతో కూడిన సి.డి. పంపిణీ.
- ఈనాడు పెళ్లిపందిరి.నెట్ వెబ్‌సైట్ ద్వారా మీకు నచ్చిన 10 "కాంటాక్ట్ నంబర్స్" 30 రోజుల కాల వ్యవధిలో పూర్తి ఉచితంగా చూసుకునే అవకాశం.
- ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ద్వారా వివాహం జరిగిన వారు 3 నెలల లోపు తెలియచేస్తే రూ॥ 2500/- విలువ గల గిఫ్ట్ వోచర్ అందచేయబడును.
- పరిచయ వేదికకు వచ్చిన వధువు/వరుడు తో కలిపి ముగ్గురు వ్యక్తులకు భోజన వసతి.
- రిజిష్ట్రేషన్ల సంఖ్య పరిమితం. రుసుము రూ॥ 1,900/- మాత్రమే.

ఈనాడు

(ఈ క్రింద ఇచ్చిన ఈనాడు కార్యాలయాలలో (మ॥ గం. 02.00 ల నుండి సాయంత్రం గం. 05.30 ల వరకు) వివరాలు నమోదు చేసుకోవచ్చు.)

రిజిష్ట్రేషన్ కోసం వచ్చునపుడు వధువు/వరుడుల ఐ.డి. ప్రూఫ్ తీసుకురాగలరు.

KURNOOL : 8008551140 | KARIMNAGAR : 8008551132 | KHAMMAM : 8008550131 | WARANGAL : 8008550132 | NIZAMABAD : 8008551131 | SURYAPETA : 7331106041 | HYDERABAD : 8008426161

యువశక్తి.. చైతన్యదీప్తి

- సామాజిక రుగ్మతల నివారణపై దృష్టి
- యునిసెఫ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు
- మెరుగైన సమాజ నిర్మాణమే లక్ష్యం
- ప్రయోజనకరమంటున్న యువత



ఊర్కొండ : పోషకాహారం ప్రాధాన్యంపై శిక్షణ పొందుతుతన్న అంగన్‌వాడీ కార్యకర్తలు

న్యూస్‌టుడే, కల్వకుర్తి పట్టణం

ప్రజల సంక్షేమాన్ని ఆకాంక్షించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలను ప్రవేశపెడుతున్నాయి. ప్రజల అభివృద్ధి, సామాజిక రుగ్మతల నివారణకు ప్రభుత్వాలు ఎన్నో నిధులను కేటాయిస్తున్నాయి. అయినా.. ప్రజల అభివృద్ధి, సామాజిక రుగ్మతల నివారణ ఎక్కడి గొంగళి అక్కడే అన్న చందంలా మారుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ లింగవివక్ష రాజ్యమేలుతోంది. మూఢనమ్మకాలు పెచ్చుమీరుతున్నాయి. శిశుమరణాల రేటు అధికంగా ఉంటుంది. పౌష్టికాహార లోపంతో చిన్నారులు చిక్కిశల్యమవుతున్నారు. బాల్యవివాహాలు తగ్గుముఖం పట్టడంలేదు. కరవుతో వలసలు పెరిగిపోతున్నాయి. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొన్న కేంద్ర ప్రభుత్వం సామాజిక రుగ్మతలను నివారిస్తూ మెరుగైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రజల్లో అవగాహన కల్పించాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది. ఈ బాధ్యతలను కేంద్రం యూనిసెఫ్‌కు అప్పగించింది. ఈ సంస్థ ద్వారా ఉమ్మడి జిల్లాలో 'యువశక్తి' అనే సంస్థ ప్రజల్లో అవగాహన కల్పిస్తోంది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినా క్షేత్ర స్థాయిలో పథకాలు సద్వినియోగమవడం లేదు. దీంతో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం కింద ఉమ్మడి జిల్లాను ఎంపికచేసి ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించే బాధ్యతను యూనిసెఫ్ సంస్థకు అప్పగించింది. ప్రయోగాత్మకంగా దేశంలోని పశ్చిమ బంగాలోని ఒక జిల్లా, తెలంగాణలోని ఉమ్మడి పాలమూరు జిల్లాను ఎంపిచేశారు. సోషల్ అకౌంటెబిలిటీ ఫర్ అడాలసెంట్ ప్రాజెక్టు సహకారంతో యువశక్తి పేరిట సామాజిక రుగ్మతల నివారణ కార్యకలాపాలను జిల్లాలోని ఇందిరాప్రియదర్శిని అనే మహిళా సంక్షేమ సంస్థ నిర్వహిస్తుంది. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీ వేయడం, ప్రతి రోజు ఒక గ్రామంలో కార్యక్రమాలు నిర్వహించడం, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం ఈ సంస్థ బాధ్యత.. ఈ సంస్థ ఉమ్మడి జిల్లాలోని 10 నుంచి 19 సంవత్సరాల వయసుగల బాలబాలికలకు బాల కార్మిక వ్యవస్థ, బాల్యవివాహాల నిర్మూలన, బాలల హక్కుల పరిరక్షణ, పౌష్టికాహారం, ఆరోగ్యం, నిర్బంధ విద్య అంశాలపై అవగాహన కల్పిస్తుంది.

కమిటీ స్వరూపం.. విధులు : గ్రామీణ ప్రాంతాల్లో నేటికి ప్రజలు లింగ వివక్ష చూపుతున్నారు. మూఢమ్మకాలు పెరిగిపోతున్నాయి. శిశు మరణాల రేటు అధికంగా ఉంటుంది. పౌష్టికాహార లోపంతో బాలబాలికలు బలహీనంగతా మారుతున్నాయి. బాల్యవివాహాలు, వలసలు అధికమవుతున్నాయి. వీటిపై ప్రజల్లో చైతన్యం నింపడానికి ఇందిరా ప్రియదర్శిని సంస్థ ప్రతి గ్రామంలో కమిటీలను వేస్తుంది. గ్రామ సర్పంచి, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, ఒక జర్నలిస్టు, 19 సంవత్సరాలలోపు వయసుగల విద్యార్థులు కమిటీలో సభ్యులుగా ఉంటారు. కమిటీ సభ్యులు గ్రామంలోని ప్రధాన సామాజిక సమస్యలను చర్చిస్తారు. అనంతరం ఓ నిర్ణయానికి వచ్చి సమస్యల పరిష్కారానికి ఎలా ముందుకెళ్లాలి, ప్రజలకు ఏవిధంగా అందుబాటులో ఉండాలి అని తుది నిర్ణయానికి వస్తారు. ఈ సమస్యలను జర్నలిస్టు గోడపత్రిక రూపంలో వెలుగులోకి తీసుకొస్తారు. అనంతరం ఉన్నతాధికారులకు ఈ విషయాన్ని తెలియజేస్తారు. ఉన్నతాధికారుల చొరవతో సమస్యలు పరిష్కారమయ్యేలా కమిటీ సభ్యులు వెంటపడతారు.

హక్కులు, బాధ్యతలను తెలియజేయడం : యూనిసెఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటైన యువశక్తి ద్వారా కేవలం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలన పరిష్కరించడమే కాకుండా యువతకు రాజ్యాంగం కల్పిస్తున్న హక్కులు, బాధ్యతలను తెలియజేస్తారు. వీటిని తెలియజేయడానికిగాను ప్రతి మండలానికి ఓ వలంటీరును నియమిస్తారు.

యువతకు అవగాహన కల్పిస్తున్నాం..



యువశక్తి ప్రాజెక్టు ద్వారా ప్రతి గ్రామంలో ప్రజలు, యువతకు పలు అంశాలపై అవగాహన కల్పిస్తున్నాం. రాష్ట్రంలోని 72 మండలాల్లో ఈ కార్యక్రమాల ద్వారా అవగాహ కల్పిస్తుండగా.. ఉమ్మడి జిల్లాలోని అన్ని మండలాల్లో కమిటీలు నిర్వహించి కార్యకలాపాలను కొనసాగిస్తున్నాం. బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలు, మూఢనమ్మకాలతో దుష్ఫలితాలు, శిశుమరణాలు తదితరాలపై ప్రజలకు వివరిస్తున్నాం.

- గోవర్ధిని, ఇందిరా ప్రియదర్శిని సంస్థ నిర్వాహకురాలు

కొత్త విషయాలు తెలుసుకుంటున్నాం



యూనిసెఫ్ నిర్వహిస్తున్న యువశక్తి కార్యక్రమం ద్వారా చాలా కొత్త విషయాలు తెలుసుకొంటున్నాం. ఈ కార్యక్రమం కింద మహిళల హక్కులు, చట్టాలు, బాల్యవివాహాల నిర్మూలన, లింగవివక్ష తదితర అంశాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తున్నాం. వీటిని తెలుసుకోవడం ద్వారా యువతులమైన మేం పలు అవరోధాలను అధిగమించి సమాజంలో నిలదొక్కుకోగలమన్న భావన కలుగుతుంది. అదేవిధంగా మాతోటి యువతులు, మహిళలకు హక్కులు, చట్టాలను వివరిస్తూ వారిని చైతన్యపరచేలా మావంతు కృషి చేస్తాం.

- నిషాతాఖాతూన్, కల్వకుర్తి

సమస్యల పరిష్కారానికి వేదిక

ప్రజలను చైతన్యవంతులను చేయడంలో గ్రామ కమిటీలు ఎంతో దోహదం చేస్తున్నాయి. గ్రామాల్లో నెలకొన్న ఎన్నో సమస్యలు, ప్రజలను వేధిస్తున్న సామాజిక రుగ్మతలను గ్రామకమిటీ సభ్యుల ఆధ్వర్యంలో చర్చిస్తున్నాం. అనంతరం వీటి పరిష్కారానికి కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాం. వివిధ సమస్యలను గోడపత్రికల ద్వారా వెలుగులోకి తీసుకువస్తూ పరిష్కరించడానికి యువశక్తి మాకు ఓ వేదిక కల్పించినట్లయింది.



- జి.అనిత, బైరాపూర్, వెల్దండ మండలం



నవనీత చోరుడు.. నంద కిశోరుడు.. చిన్ని కృష్ణుడు. అష్ట గర్భమందు అవతరించిన ఆది పురుషుడైన కృష్ణుడిని తలచుకొంటేనే.. ఓ ఆనందం. అంతకు మించి అణువణువునా ఏదో తెలియని ధైర్యం. ద్వాపరయుగమున ధర్మమును స్థాపించిన శ్రీకృష్ణుడంటేనే భక్తిభావన 'ఉట్టి'పడుతుంది. కారుణ్యమూర్తి, చైతన్య దీప్తి.. సకల జనులకు స్ఫూర్తి అయిన అయిన జగద్రక్షకుడు పుట్టినరోజు. ఆబాలగోపాలం కనుల పండువగా కొలిచే రోజు ఇది. అదే శ్రీకృష్ణజన్మాష్టమి. ఈ సందర్భంగా ప్రత్యేక కథనం..

– న్యూస్‌టుడే, మహబూబ్‌నగర్ సాంస్కృతికం

- కలియుగంలో ఆదర్శమూర్తిగా
- ఆబాలగోపాలాన్ని అలరించే ఆనందదీప్తి
- భక్తిభావన 'ఉట్టి'పడే పండుగ
- నేడు శ్రీకృష్ణ జన్మాష్టమి

ఆదౌ దేవకిదేవి గర్భజననం
గోపి గృహేవర్ధనం
మాయాపూతన జీవితాపహరణం
గోవర్ధనోద్ధారణం
కంసచ్ఛేదన కౌరవాదిహననం
కుంతీసుత పాలనం
ఏతత్ భాగవతం పురాణకతీతం
శ్రీకృష్ణ లీలామృతం

నవనీత చోరా.. నందకిశోరా!

శ్రావణమాసంలోని బహుళ అష్టమిని కృష్ణాష్టమి అని పిలుస్తారు. ఈ రోజు రాత్రి 12 గంటలకు దేవకీ వసుదేవులకు అష్టమగర్భంలో శ్రీకృష్ణుడు అవతరించాడు. పుట్టిన వెంటనే శ్రీకృష్ణుడిని సంరక్షించాలని నందున్ని యశోదమ్మ గారాభంగా పెంచుకుంటుంది. చిన్ననాటి నుంచే ఎంతో మహిమాన్వితాన్ని కలిగిన నవనీతచోరుడు.. అనేకమంది రాక్షసులను అవలీలగా చంపేసి లోకకల్యాణం జరిపించాడు. అందుకే శ్రీకృష్ణుడిని భక్తులు జగద్రక్షకుడిగా కొలుస్తారు. అప్పటి నుంచే ఆయనకు 'కృష్ణం వందే జగద్గురుం' అన్న పేరు వచ్చింది. శ్యామసుందరుడు అవతరించిన రోజునే కృష్ణాష్టమి వేడుకగా జరుపుకుంటారు. 'దుష్టశిక్షణ.. శిష్టరక్షణ' అన్న గీతోపదేశంతో మానవాళికి దిశానిర్దేశనం చేశాడు కృష్ణ పరమాత్ముడు. మహాభారత యుద్ధాన్ని నడిపించిన మార్గదర్శి. కృష్ణపరమాత్మ నుంచే భగవద్గీత, భారతంలాంటి గొప్పగ్రంథాలు అవతరించాయని పురాణాలు పేర్కొంటున్నాయి. మహాభారత కథలను విన్నా, దృశ్యాలను తిలకించినా జీవితానికి సరిపడా విలువలెన్నో బోధపడుతాయి. ద్వాపర యుగంలో జన్మించిన కృష్ణుడిని నేటి కలియుగంలో అందరూ ఆదర్శంగా పూజిస్తూ కృష్ణాష్టమిని నిర్వహిస్తారు. ఆయన్ను వివిధ రూపాల్లో భక్తితో కొలుస్తారు.

- కృష్ణాష్టమి రోజున భక్తులు ఉపవాస దీక్షలు ఉంటారు. సాయంత్రం కృష్ణభగవానుడిని పూజించి అల్పాహారంతో దీక్ష విరమిస్తారు. శ్రావణమాసంలో లభించే పండ్లు, అటుకులు, బెల్లం, కలిపిన వెన్న, పెరుగు, మీగడను స్వామికి నైవేద్యంగా నమర్పిస్తారు. ఊయలకట్టి అందులో శ్రీకృష్ణుడి విగ్రహాన్ని పడుకోబెట్టి రకరకాల పాటలు పాడుతూ కీర్తనలను ఆలపిస్తారు. కలియుగంలో కల్మశాన్ని హరించి, పుణ్యాలను ప్రసాదించే మహాత్కార్యంగా ఈ పర్వదినాన్ని వైభవంగా నిర్వహిస్తారు. శ్రీకృష్ణ జయంతి రోజున వ్రతం ఆచరిస్తే అనంత ఫలితం. కురుక్షేత్రంలో సువర్ణదానం చేసిన ఫలం ఈ వ్రతం ద్వారా దక్కుతుందని పురాణం చెబుతుందని వేద పండితులు పేర్కొంటున్నారు. కృష్ణాష్టమిరోజున ఇంటిముంగిళ్లలో కళ్లాపి చల్లి శుద్ధి చేస్తారు. చిన్ని కృష్ణుడు ఇంట్లోకి రావాలని ఆహ్వానిస్తూ బాలగోపాలుడి పాదాల రూపంలో ముంగిళ్లలో ముగ్గులు వేస్తారు. కృష్ణాష్టమి రోజున చాలామంది తమ చిన్నారులను గోపిక, కృష్ణుల రూపాల్లో అలంకరిస్తారు. ఇళ్లల్లో, దేవాలయాల్లో పూజలు చేస్తారు.





ఉట్ల వేడుక..

కృష్ణాష్టమి అంటేనే ఉట్ల వేడుక గుర్తుకొస్తుంది. ఊరువాడ ఏకమై సమష్టిగా సంబరాన్ని నిర్వహిస్తారు. పుర వీధుల్లో ఎత్తుగా ఉట్లు కట్టి పోటీపడి కొడతారు. అందుకే ఈ పండుగను ఉట్ల పండుగ, ఉట్ల తిరునాళ్లు అని పిలుస్తారు. ఉట్లవేడుకలో యువత పాలుపంచుకుంటుంది. ఉల్లాసంగా పోటీ పడి ఉట్లను కొట్టేందుకు యువత పోటీ పడుతుంది. చిన్నికృష్ణుడికి పాలు, పెరుగు, వెన్న అంటే మహాఇష్టం. ఆయనకు చిరుప్రాయంలో వెన్నదొంగగా పేరుంది. ఎత్తున ఉండే ఉట్టిపై పెరుగు కుండను పగులగొట్టి బాలకృష్ణుడు ఇష్టంతో తినేవాడని ప్రతీతి. కృష్ణాష్టమి సందర్భంగా కొన్ని ప్రాంతాల్లో ఉట్టికుండలో పెరుగన్నం, తదితర తీపి పదార్థాలను ఉంచి వాటిని ఎత్తైన కర్ర స్తంభాలకు వేలాడదీసి పోటీపడి కొడుతుంటారు. కొన్ని ప్రాంతాల్లో కృష్ణుడి వేషాధారణతో ఈ మహోత్సవాన్ని నిర్వహిస్తారు. కృష్ణలీలలకు గుర్తుగా ఈ మహోత్సవాన్ని జరుపుకుంటారు.

వైభవంగా కృష్ణాష్టమి నిర్వహణ

జిల్లావ్యాప్తంగా కృష్ణాష్టమి పర్వదినాన్ని వైభవంగా నిర్వహించనున్నారు. సోమవారం నుంచి అనేక ప్రాంతాల్లో ఉత్సవాలను ప్రారంభించనున్నారు. ఇందుకు పలు ప్రాంతాలోన్లి దేవాలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. జిల్లాలో ప్రధానంగా వైష్ణవాలయాలు, కృష్ణాలయాలు, రామాలయాల్లో, కృష్ణభజన మందిరాల్లో ఈ పర్వదినాన్ని అంగరంగవైభవంగా నిర్వహిస్తారు. నారాయణపేటలోని కృష్ణదేవాలయం, సత్యనారాయణస్వామి ఆలయం, మక్తల్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి, వేణుగోపాలస్వామి ఆలయం, మాగనూరులో లక్ష్మీనరసింహస్వామి ఆలయం, కొందుర్గులో గ్రామంలో, ధన్వాడలో, నాగర్‌కర్నూల్‌లోని రామాలయం, మన్యంకొండ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం, మహబూబ్‌నగర్‌లోని లక్ష్మీగోశాల, లక్ష్మీనర్సింహ్మస్వామి ఆలయం, పద్మావతికాలనీలోని కృష్ణమందిరం, యాదవ సంఘం కార్యాలయంలో, తలకొండపల్లిలోని దేవునిపడకల్‌లో, కల్వకుర్తిలో శ్రీఆంజనేయస్వామి ఆలయం, జడ్చర్లలో కృష్ణమందిరంలో ప్రత్యేకంగా కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించనున్నారు. భక్తులకు తగిన ఏర్పాట్లు కల్పించారు.

తితిదే, హిందూ ధర్మప్రచార పరిషత్తు ఆధ్వర్యంలో..

ఉమ్మడి జిల్లాలోని 14 ప్రాంతాల్లో తితిదే హిందూ ధర్మప్రచార పరిషత్తు ఆధ్వర్యంలో కృష్ణాష్టమి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు తితిదే జిల్లా సమన్వయకర్త ఉత్తరపల్లి రామాచారి తెలిపారు. మిడ్జిల్ మండలం మున్ననూరులో సీతారామాంజనేయస్వామి ఆలయం, కోస్గీ మండలం హకీంపేటలో రాకమకొండ వెంకటేశ్వరస్వామి ఆలయం, ధన్వాడలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం, అడ్డాకుల మండలం జానంపేటలో, మక్తల్‌లోని వేణుగోపాలస్వామి ఆలయం, ఖిల్లాఘణపురంలోని వేణుగోపాలస్వామి ఆలయం, గద్వాలలోని చెన్నకేశవస్వామి ఆలయం, వెల్దండ శ్రీరంగనాయకస్వామి ఆలయం, ఇటిక్యాల మండలం పెద్దదిన్నె శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం, బిజినేపల్లి మండలం వట్టెం వేంకటేశ్వరస్వామి ఆలయం, అచ్చంపేట శ్రీకృష్ణమందిరం, కొల్లాపూర్ మాధవస్వామి ఆలయం, ఫరూక్‌నగర్ రామాలయం, మహబూబ్‌నగర్ కొమ్ముగేరిలో లక్ష్మీనర్సింహ్మస్వామి ఆలయంలో సోమవారం ఉట్ల వేడుక నిర్వహించనున్నారు. సాయంత్రం గోపూజ అనంతరం సంప్రదాయబద్ధంగా ఉట్ల వేడుకను ఘనంగా నిర్వహించనున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహించే ఈ వేడుకల్లో భక్తులు పాల్గొనాలని రామాచారి కోరారు.

ఇంటింటా కృష్ణుడు..



కృష్ణాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఈ పర్వదినం రోజున చిన్నికృష్ణుడు తమ ఇళ్లల్లోకి రావాలని పూజిస్తూ తీపిగుర్తుగా బాలగోపాలుడి చిన్ని పాదాల చిహ్నాలను ఇంటి ముంగిళ్లల్లో ముగ్గులుగా అలంకరిస్తారు. అలాగే రుక్మిణి వ్రతం చేస్తారు. కొందరు తమ చిన్నారులను కృష్ణుడు, రాధ, రుక్మిణి వేషాధారణతో అలంకరించి ముచ్చట పడుతారు.

మహబూబ్‌నగర్ : ఉత్సాహంగా ఉట్లు కొడుతున్న చిన్నారులు

గ్రామభారతి.. హరితప్రగతి

- ఏటా ఉత్సాహంగా మొక్కలు నాటే కార్యక్రమం
- ప్రజలను భాగస్వాములను చేస్తున్న వైనం
- ఇంటింటా పెరిగి పెద్దవైన మొక్కలు
- ఆహ్లాదానికి చిరునామాగా మారేపల్లి



మొక్కలను నాటకపోవడం, అడవులు అంతరిస్తుండటంవల్ల పర్యావరణానికి హాని కలిగి కరవు కాటకాలు సంభవిస్తున్నాయని నిత్యం పత్రికల్లో వచ్చే వార్తలు వారిని కదిలించేవి. మొక్కలను నాటితేనే కరవు కాటకాలు దూరమై పంటలు పండి ప్రజలు సుభిక్షంగా ఉంటారన్న పర్యావరణ నిపుణుల మాటల వారి ఆలోచింపజేసేవి. దీంతో ఎలాగైనా మొక్కలను నాటి కరవుకాటకాలను దూరం చేయాలని ఆ యువకులు నిర్ణయించుకొన్నారు. ఆలోచన వచ్చిందే తడవుగా.. నాలుగేళ్ల క్రితం గ్రామభారతి సేవా సంస్థను ఏర్పాటు చేశారు. ఈ సంస్థ ఆధ్వర్యంలో గ్రామంలో మొక్కలను నాటుతూ పెంచుతున్నారు. విద్యార్థులు, యువకులు, మహిళలు, వృద్ధులతో నాటిస్తూ వాటి ప్రాధాన్యతను వివరించి ఆదర్శంగా నిలుస్తున్నారు నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలంలోని మారేపల్లి గ్రామ యువకులు.

– న్యూస్‌టుడే, తిమ్మాజిపేట

పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా తిమ్మాజిపేట మండలం మారేపల్లి గ్రామ యువకులు గ్రామభారతి అనే సేవా సంస్థను ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం మొక్కలను నాటుతున్నారు. ప్రతి సంవత్సరం వర్షాలు కురవగానే సంస్థ సభ్యులు పండ్లు, నీడను ఇచ్చే మొక్కలను తీసుకొస్తారు. అనంతరం వాటిని విద్యార్థులు, యువకులు, మహిళలు, వృద్ధులకు అందజేసి నాటిస్తారు. మొక్కలను నాటగానే విద్యార్థులతో సమావేశం నిర్వహించి వాటిని కాపాడేలా అవగాహన కల్పిస్తారు. విద్యార్థులు మొక్కను నాటే సమయంలో ఏ విద్యార్థి.. ఏ మొక్కను ఏ తేదీన.. ఎక్కడ నాటారో రిజిస్టరులో నమోదు చేస్తారు. అనంతరం ఆ మొక్కకు నాటిన విద్యార్థి పేరుతో నామకరణం చేసి వారే పెంచేలా చొరవ చూపుతారు. నాటిన రోజు నుంచి మొక్కలను కాపాడే బాధ్యతను విద్యార్థులకే అప్పగిస్తారు. అదేవిధంగా విద్యార్థులు తమ ఇళ్ల ఆవరణల్లోనూ మొక్కలను నాటేలా ప్రోత్సహిస్తూ అందజేస్తున్నారు. గ్రామభారతి సేవా సంస్థ సభ్యులు గ్రామంలో ఇప్పటి వరకు 8 వేల మొక్కలను నాటించారు. వాటిని కంటికి రెప్పలా కాపాడటంతో అవి ప్రస్తుతం పెరిగి పెద్దవై గ్రామస్థులకు ఆహ్లాదరకమైన వాతావరణాన్ని అందిస్తున్నాయి. గ్రామంలోని ప్రతి ఇంటి ఆవరణలో గతంలో గ్రామభారతి సేవా సంస్థ ఆధ్వర్యంలో నాటి మొక్కలు పచ్చని పందిళ్లుగా కళకళడుతున్నాయి.

విద్యార్థులే సైన్యం : భావిభారత పౌరులైన విద్యార్థులనే గ్రామభారతి సేవా సంస్థ సభ్యులు ఈ బృహత్కార్యక్రమంలో సైన్యంగా చేశారు. ప్రధానంగా వారితోనే గ్రామంలో మొక్కలను నాటించారు. విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై స్పృహ కలిగిస్తూ మొక్కల ప్రాధాన్యాన్ని తెలియజేసేలా వారికి వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహిస్తున్నారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తున్నారు. గ్రామంలో ప్రతి సంవత్సరం విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తూ ప్రజల్లోనూ పర్యావరణంపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ సంవత్సరమూ గ్రామ భారతి సేవా సంస్థ సభ్యులు రాజమౌళి, వివేక్, ఆంజనేయులు, శ్రీశైలం, శ్రీరాం, రవి, ఎల్లయ్య, మహేష్ తదితరులు ప్రతిరోజూ 3 నుంచి 5 గంటలపాటు సమయాన్ని వెచ్చించి మొక్కల పెంపకంపై ప్రజలకు వివరిస్తున్నారు.

ప్రాణంగా చూసుకుంటున్నా..

గ్రామభారతి సేవా సంస్థ సభ్యుల ప్రోత్సాహంతో నేను అయిదో తరగతిలోనే మొక్కలను నాటా. అప్పటి నుంచి నేను నాటిన మొక్కలను ప్రాణప్రదంగా చూసుకుంటున్నా. ప్రతి రోజు నీటిని అందించి పెంచడంతోనే అవి ప్రస్తుతం పెరిగి పెద్దవయ్యాయి. ఈ చెట్లకిందే నేను ప్రతి రోజూ రాసుకుంటూ చదువుకుంటున్నా. నేను నాటిన మొక్క పెరిగి ఎద్దవుతున్నందుకు గర్వంగా ఉంది. ఇదేస్ఫూర్తితో ప్రతి సంవత్సరం నా వంతు బాధ్యగా మొక్కలను నాటుతూ వాటిని కాపాడుతున్నా.

- విజయ్‌కుమార్, 8వ తరగతి, మారేపల్లి



మూడేళ్ల క్రితం తాను నాటిన మొక్కతో విద్యార్థి విజయ్‌కుమార్



మారేపల్లిలోని ఇళ్ల ఎదుట పెరిగిపెద్దవైన చెట్లు

అందరి సహకారంతోనే...



గ్రామంలోని ప్రతి ఒక్కరి సహకారంతోనే గ్రామంలో ఎక్కువసంఖ్యలో మొక్కలను నాటాం. నాటిన ప్రతిమొక్కనూ మేం కాపాడటమేకాదు.. గ్రామంలోని ప్రతి ఒక్కరికీ ఈ విషయంపై అవగాహన కల్పిస్తున్నాం. దీంతో ప్రతిఒక్కరూ మొక్కలను నాటుతూ వాటిని కాపాడుతున్నారు. ఇలా.. గ్రామస్థుల అందరి కృషితోనే గతంలో నాటిన మొక్కలు ప్రస్తుతం పెరిగి పెద్దవై గ్రామంలో ఆహ్లాదకర వాతావరణం సాధ్యమైంది. నిండు వేసవిలోనూ గ్రామంలోని ఏ ఇల్లు చూసినా పచ్చదనంతో కళకళలాడుతూ గ్రామస్థులు చల్లదనాన్ని ఆస్వాదిస్తున్నారు. భవిష్యత్తులోనూ గ్రామంలో ఇదే స్ఫూర్తితో వేలాది మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణలో మావంతు పాత్ర పోషిస్తాం.

- బాలస్వామి, గ్రామ భారతి సమన్వయకర్త, మారేపల్లి

హాయ్! బుజ్జీ!!

కృష్ణా ముకుందా ముకుందా!

చిన్ని కన్నయ్య పుట్టిన రోజు కృష్ణాష్టమి. ఈ పండగ వచ్చిందంటే మన దేశమంతా సందడే సందడి. వీధి వీధినా ఉట్లు కొడుతూ, గోపాలుణ్ని భక్తిగా ఆరాధిస్తూ అన్ని చోట్లా వేడుకలే. ఈ సందర్భంగా కృష్ణుడికి సంబంధించిన కొన్ని విశేషాలు తెలుసుకుందామా!



ఎత్తైన గుడి!

- ప్రపంచంలోనే ఎత్తైన కృష్ణుడి గుడిగా 'బృందావన చంద్రోదయ మందిర్' రికార్డులకెక్కింది.
- దీని ఎత్తు 700 అడుగులు అంటే దాదాపు 70 అంతస్తుల భవనమంత ఎత్తు.
- ఇదున్నది ఉత్తర్‌ప్రదేశ్ లోని బృందావన్‌లో.
- 2014లో ప్రారంభమైన దీని నిర్మాణం మరికొంత కాలంలోనే పూర్తికానుంది.
- పండగ సందర్భంగా ఇక్కడి రాధాకృష్ణుల విగ్రహ మూర్తులకు భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తారు.



శ్రీకృష్ణునికీ ఉందో మ్యూజియం

- ఈ మ్యూజియం పేరు 'శ్రీకృష్ణ సంగ్రహాలయ్.'
- హరియాణాలోని కురుక్షేత్రలో ఉంది.
- రకరకాల కృష్ణుడి ప్రతిమల్ని ఇక్కడ చూడొచ్చు. కళాకారులు వేసిన కళాఖండాలు ఓవైపు కనువిందు చేస్తాయి. శిలలతో చెక్కిన శిల్పాలొకవైపు; మట్టి, కంచుతో తయారుచేసిన రకరకాల విగ్రహాలు మరోవైపు దర్శనమిస్తాయి.
- అర్జునుడికి కృష్ణుడు భగవద్గీతను బోధించడం, అంపశయ్యపై ఉన్న భీష్ముడు... లాంటి మహాభారతంలోని సన్నివేశాలు ఇక్కడ నిలువెత్తు బొమ్మల రూపంలో కనువిందుచేస్తాయి.

మీకు తెలుసా?

- ఈ పండగను మనతోపాటు నేపాల్, బంగ్లాదేశ్, ఫిజీ, పాకిస్థాన్... దేశాల్లోనూ చేసుకుంటారు.

చేత వెన్నముద్ద!

- చిన్ని కృష్ణుడి వెన్న ముద్ద తమిళనాడులోని మహాబలిపురంలో ఉంది.
- వాస్తవానికి ఇది ఓ పెద్ద రాయి. దీని పేరే 'కృష్ణుని వెన్న ముద్ద'.
- కన్నయ్య ఓసారి అమ్మ మజ్జిగ కుండలోని వెన్నముద్దను దొంగిలించి తెచ్చాడని, అదే ఇక్కడ రాయి రూపంలో మారిందని చెబుతారు.



- దాదాపు ఆరు మీటర్ల ఎత్తు, ఐదు మీటర్ల వెడల్పు ఉన్న ఇది 250 టన్నులకు పైగా బరువుంటుందట.
- పూర్తిగా ఏటవాలు ప్రదేశంలో కొంచెం మాత్రమే భూమిపై ఆనుకుని ఉంటుందిది. చూస్తే అమ్మో కిందికి దొర్లి పడిపోతుందేమోనని భయమేస్తుంది. అలా ఎప్పుడైనా జారిపోతుందేమోనని దీన్ని ఇక్కడి నుంచి కదల్చడానికి చాలా ప్రయత్నించారు. 1908లో ఒకసారి ఏడు ఏనుగులతో దీన్ని పక్కకి లాగించారు. అంతకంటే ముందు పల్లవ రాజైన నరసింహ వర్మన్ సైతం దీన్ని జరిపించేందుకు ప్రయత్నించారు. అయితే 1200 ఏళ్లుగా ఇది ఒక్క అంగుళమైనా కదలకుండా అలానే ఉంది.



ఐదు తేడాలు కనుక్కోండి





కలలుకంటూ కూర్చుంటే
పని అణువంతైనా ముందుకు
సాగదు, కష్టపడితేనే
పూర్తవుతుంది
\- భగవద్గీత

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- flute = వేణువు
- నవనీతం = తాజావెన్న

నవ్వుల జల్లులు!

మొదటివ్యక్తి: నాలుగో నెంబరు ప్లాట్‌ఫారానికి ఎలా వెళ్లాలండీ?
రెండో వ్యక్తి: ప్లాట్‌ఫారం టిక్కెట్టు కొనుక్కుని!
\- దండెం రాజయ్య, డోర్నకల్

టీచర్: గోపీ అదేంటి? సగం పుస్తకం చింపేశావు?
గోపి: మీరే కదా టీచర్ పొదుపుగా ఉండాలన్నారు. అందుకే మరో సగం ఇంట్లో దాచా.
\- ఎం. లింగమూర్తి, నల్లగొండ

చిలిపి ప్రశ్న

వేగంగా పరిగెత్తే నది?
\- రెడ్డి రామలక్ష్మి, కాకినాడ

చెప్పగలరా?

మాటలో ఉన్నా కానీ ఆటలో లేను,
ధరంలో ఉన్నా కానీ వరంలో లేను,
ఆవులో ఉన్నా కానీ ఆకులో లేను,
పాడులో ఉన్నా కానీ పాములో లేను.
ఇంతకీ నేనెవరో చెప్పగలరా?

కిట్టయ్యవే అన్నీ!

ఇక్కడున్న సినిమా పేర్లు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి.

శ్రీకృష్ణ పాండవీయం, శ్రీకృష్ణ విజయం, శ్రీకృష్ణ సత్య, శ్రీకృష్ణమాయ, శ్రీకృష్ణతులాభారం, కృష్ణ లీలలు. ముకుంద, మురారి, గోపాల గోపాల, కన్నయ్యకిట్టయ్య, శ్రీకృష్ణార్జునయుద్ధము

గో	శ్రీ	కృ	ష్ణ	స	త్య	శ్రీ	ము
పా	కృ	ష్ణ	కు	క	ణి	రా	ద్ధ
ల	ష్ణ	లీ	య	న్న	రి	శ్రీ	యు
గో	తు	ల	మా	య్య	ము	కృ	న
పా	లా	లు	ష్ణ	కి	కుం	ష్ణ	ర్జు
ల	భా	రా	కృ	ట్ట	ద	వి	ష్ణా
రు	రం	ధ	శ్రీ	య్య	స	జ	కృ
శ్రీ	కృ	ష్ణ	పాం	డ	వీ	యం	శ్రీ

కృష్ణయ్య నామాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

L	H	R	S	H	I	K	E	S	H	A
Y	M	A	F	X	Y	T	Q	Y	Q	P
Z	U	L	C	T	R	V	K	A	H	A
F	R	Z	L	Y	G	N	D	M	R	R
P	L	M	U	K	U	N	D	A	D	M
T	I	G	N	L	I	T	D	L	B	A
Z	D	G	F	V	M	O	A	V	L	D
X	H	L	O	C	M	R	Z	R	D	H
K	A	G	G	A	Y	K	R	L	G	A
L	R	Q	D	C	N	R	M	D	G	V
M	A	D	H	U	S	U	D	A	N	A

GOVINDA, MUKUNDA, HRSHIKESHA, MADHAVA, MURLIDHARA, ACYUTA, DAMODARA, MADHUSUDAN

జవాబులు: చిలిపిప్రశ్న: గంగా! చెప్పగలరా: మాధవుడు
ఐదు తేడాలు కనుక్కోండి: మురళి, నెమలీక, వెన్న, కుండ, కడియం

తల్లిదండ్రుల కష్టానికి కానుక

కలాం స్ఫూర్తితో శాస్త్రవేత్తగా ఎంపిక

రైతు బిడ్డకు ఇస్రోలో ఉద్యోగం

న్యూస్‌టుడే,మరికల్ తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని చూసి ఓ రైతు బిడ్డ కసిదీరా చదివి ఇస్రోలో ఎలక్ట్రానిక్స్ విభాగంలో శాస్త్రవేత్తగా ఉద్యోగం సాధించి వారి కలలను నిజం చేశారు.. మరికల్ మండలం అప్పంపల్లికి చెందిన విష్ణువర్ధన్ రెడ్డి, చంద్రకళ దంపతుల కుమారుడు నిరంజన్‌రెడ్డి .. మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం మాటలను స్ఫూర్తిగా తీసుకొని శాస్త్రవేత్తగా ఉద్యోగం సాధించి ఆదర్శంగా నిలిచారు. . వివరాలు ఇలా.. నిరంజన్‌రెడ్డిది మధ్య తరగతి కుటుంబం. రెండెకరాల పొలం ఉంది. ఆ పొలంలో కూరగాయలు పండించి వివిధ ప్రాంతాల్లో జరిగే సంతలో కూరగాయలను విక్రయించగా వచ్చిన ఆదాయంతో చదివించారు. వారు పడిన కష్టానికి కానుకగా ప్రతిష్ఠాత్మకమైన ఇస్రోలో ఉద్యోగం సాధించి వారు రుణం తీర్చుకున్నారు..



తల్లిదండ్రులు విష్ణువర్ధన్‌రెడ్డి, చంద్రకళ

● **విద్యాభ్యాసం :** నిరంజన్‌రెడ్డి ఒకటి నుంచి ఏడో తరగతి మరికల్‌లోని రవితేజ ఉన్నత పాఠశాల, 8 నుంచి పదో తరగతి వరకు మరికల్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో చదువుకున్నారు. ఇంటర్ హైదరాబాద్‌లోని శ్రీచైతన్య కళాశాలలో 2009లో పూర్తి కాగా 2013లో ఇంజినీరింగ్ హైదరాబాద్‌లోని ఘట్‌కేసరిలోని ప్రిన్స్‌టన్ కళాశాలలో చదువుకున్నారు. బీటెక్ చదువుకుంటూ ఏడాదిన్నర పాటు ఇంజినీరింగ్ చదువుకుంటున్న విద్యార్థులకు ట్యూషన్లు చెపి వచ్చిన ఆదాయంతో ఇస్రోలోని ఉద్యోగం కోసం పుస్తకాల కొనుగోలుకు ఉపయోగించారు. మొదటిసారిగా 2014లో ఇస్రోలో ఉద్యోగం కోసం ఇంటర్వ్యూ వరకు వెళ్లి అక్కడ వెనుదిరిగారు. 2015 నుంచి 2017 వరకు ఎంటెక్ పూర్తి చేశారు. ఎలాగైనా ఇస్రోలో ఉద్యోగం సాధించాలని కసితో చదివి మళ్లీ పరీక్ష రాయగా అన్నింటిలో ఉత్తీర్ణుడు కావడంతో మూడు నెలల కిందట ఎలక్ట్రానిక్స్ విభాగంలో శాస్త్రవేత్తగా ఉద్యోగం సాధించారు. ప్రస్తుతం గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లోని స్పేస్ అప్లికేషన్స్ సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్నారు.

సాధించే వరకు పోరాడాలి..



తల్లిదండ్రులు పడిన కష్టానికి కానుక ఇచ్చా.. లక్ష్యం పెట్టుకొని చదువుకుంటే రానిది ఏమి ఉండదు. సాధించగలననే నమ్మకం ఉండాలి. దానికి తగ్గట్టు కష్టపడి చదవాలి. ఒకసారి ఫెయిల్ అయ్యామని నిరాశ చెందకుండా నిరంతరం శ్రమిస్తూ అనుకున్న లక్ష్యం సాధించే వరకు పోరాడాలి. తల్లిదండ్రులు కష్టార్జితంతో ఈ ఉద్యోగం సాధించా. వారికి ఎప్పుడూ రుణపడి ఉంటా.

- నిరంజన్‌రెడ్డి, అప్పంపల్లి

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి



సమావేశంలో మాట్లాడుతున్న పురుషోత్తం

మాగనూరు, న్యూస్‌టుడే : రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని జిల్లా రజక సంఘం అధ్యక్షుడు పురుషోత్తం డిమాండ్ చేశారు. ఆదివారం మాగనూరులోని లక్ష్మీ నరసింహస్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన రజక సంఘం సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంతకు ముందు చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ గోడపత్రిక విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రజకుల సంక్షేమం కోసం రూ. 250 కోట్లు మంజూరు చేసిందన్నారు. రజకులను ఆదుకోవడానికి పలు రకాల యూనిట్లు కేటాయించినట్లు తెలిపారు. రాష్ట్రంలో రజకులు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలంటే రజకులను ఎస్సీలుగా గుర్తించాలన్నారు. రజకులు ఐకమత్యంగా ఉండి సాధించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా రజక ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, ఆంజనేయులు, వాబయ్య, కృష్ణా, మాగనూరు మండలాల్లోని అధ్యక్ష , కార్యదర్శులు పాల్గొన్నారు.

ఛార్జింగ్ బ్యాటరీల పేరుతో మోసం

5 నిమిషాలకే మూడు పేలాయి ● మోసపోయిన 380 మంది లబ్ధిదారులు

కోడేరు, న్యూస్‌టుడే : రాత్రి వేళ కరెంటు పోయినా, వ్యవసాయ పొలాలకు వెళ్ళిన నిత్యం చార్జింగుతో పాటు వెలుతురు కూడా బాగా ఉంటుందని తక్కువ ధరకే కొనండంటూ ఓ వ్యాపారి ఎలక్ట్రానిక్ బ్యాటరీలు విక్రయాలు 380 మంది విక్రయాలు చేశాడు. ఇకేముంది చార్జింగ్ పెట్టిన 5 నిమిషాలకే అవి పేలిపోయాయి. నాణ్యత లేని నాసిరకం బ్యాటరీలు విక్రయాలు చేసి మోసపోయిన సంఘటన కోడేరులోని శనివారం రాత్రి చోటు చేసుకోగా ఆదివారం వెలుగులోకి వచ్చినవైనం. బాధితుల కథనం మేరకు వివరాలిలా.. శనివారం సాయంత్రం 5 నుంచి 7 గంటల మధ్యన కోడేరు బస్టాండుకు ఓ ఎలక్ట్రానిక్ వ్యాపారి వచ్చాడు. తన వద్ద తక్కువ ధరకు బ్యాటరీలు ఉన్నాయంటూ రూ. 50 కే విక్రయించి 380 మంది టోకరా వేసి వెళ్ళిపోయాడు. కొన్న వారు రాత్రి చార్జింగ్ పెట్టి చూడగా అవి పేలిపోయాయి. చివరికి తాము మోస పోయామని మంగలి శేఖర్, బాలపీరు, నరసింహ, రాజులు వాపోయారు. ఈ విషయంపై తమకు ఇంకా ఎవరు రాత పూర్వకంగా ఫిర్యాదు చేయలేదని పోలీసులు తెలిపారు.



పేలిపోయిన చేతి బ్యాటరీలను చూపుతున్న బాధితులు

గోల్కొండ పరేడ్‌కు ఎంపిక

స్వాతంత్ర్య వేడుకలకు పేట డిగ్రీ విద్యార్థి

నారాయణపేట పట్టణం, న్యూస్‌టుడే : రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఆగస్టు 15న జరిగే స్వాతంత్ర్య వేడుకల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ పరేడ్‌కు నారాయణపేట సూర్యలక్ష్మి డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్ మీరాజ్ పాషా ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డా. రజిత సింహారెడ్డి, ఎన్‌సీసీ అధికారి జైపాల్‌రెడ్డి తెలిపారు. ఈ పరేడ్‌కు రాష్ట్ర వ్యాప్తంగా 131 మంది ఎన్‌సీసీ క్యాడెట్లు ఎంపిక కాగా పేట డిగ్రీ కళాశాల నుంచి మీరాజ్ పాషా ఎంపిక అయినట్లు చెప్పారు. వారం రోజులుగా గోల్కొండ మైదానంలో శిక్షణ పొందుతున్నట్లు జైపాల్‌రెడ్డి పేర్కొన్నారు.



మీరాజ్ పాషా

ప్రభుత్వ పాఠశాలల మూసివేత సరికాదు

డీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిష్టయ్య



సమావేశంలో మాట్లాడుతున్న కిష్టయ్య

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందన్న సాకుతో పాఠశాలలను మూసి వేయడం సరికాదని డీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిష్టయ్య అన్నారు. ఆదివారం టీఎన్జీవోస్ భవనంలో ఏర్పాటు చేసిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. డీఎస్సీ ప్రకటించి వెంటనే ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. ఏకీకృత సర్వీసు నిబంధనలను రూపొందించి ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని కోరారు. పాఠశాలలన్నింటిలో మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. విద్య ప్రైవేటీకరణను నిరోధించి, ప్రభుత్వ రంగ విద్యను బలోపేతం చేయాలని పేర్కొన్నారు.. ప్రజల తరఫున నిలబడి ప్రశ్నించే ఆచార్య కోదండరాంను ప్రభుత్వం వేధించడం తగదని అన్నారు. నూతన విద్యా విధానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న డిటెన్షన్ విధానం, పాఠశాలల విలీనం విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

జిల్లా కార్యవర్గం ఎన్నిక..: డీటీఎఫ్ జిల్లా కార్యవర్గాన్ని ఆదివారం ప్రకటించారు. అధ్యక్ష, కార్యదర్శులుగా వామన్ కుమార్, శ్రీశైలం, ఉపాధ్యక్షులుగా సూర్యప్రకాష్, సంధ్యారాణి, చంద్రారెడ్డి, కార్యదర్శులుగా ఆదిత్య, శేఖర్‌రెడ్డి, బుచ్చన్న, జహంగీర్‌జీ, రాష్ట్ర కౌన్సిలర్లుగా వెంకట్రాములు, శాంతాకుమారి, వెంకటేశ్వర్లు, ఎస్. వెంకటేశ్వర్లను ఎంపిక చేశారు.

పద్మశాలీలు అన్నిరంగాల్లో ముందుకు సాగాలి

పులిమామిడి(ఊట్కూరు), న్యూస్‌టుడే : నేటి సమాజంలో పద్మశాలీ కులస్థులు అన్ని రంగాల్లో ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాబూరావు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని పులిమామిడిలో ఆ సంఘం మండలాధ్యక్షుడు రాజా రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చేనేత వృత్తులకు గ్రామీణ ప్రాంతాల్లో ఆదరణ కోల్పోయి వేరే ప్రాంతాలకు వలసలు వెళ్లి దుర్భర జీవనంను గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత రంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రోత్సాహకాలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వేల మంది చేనేత కార్మికులు ఉపాధి అవకాశాలు కోల్పోయి వేరే రంగాల్లో కార్మికులుగా జీవనం కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర , జిల్లా నాయకులు అరుణ, స్వామి, అక్కల సత్యనారాయణ, శ్రీనివాస్, చెన్నయ్య, తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచి జ్యోతి రాజ్ గౌడ్, బి. చెన్నయ్య, శోభన్‌బాబు, నర్సింహులు పాల్గొన్నారు.

బాలికపై అత్యాచారయత్నం ఘటనలో

ఇద్దరి అరెస్టు

పెద్దకొత్తపల్లి, న్యూస్‌టుడే : మండలంలోని చిన్నకొత్తపల్లిలో గతనెల 18న బాలికపై అత్యాచారయత్నం సంఘటనలో పరారీలో ఉన్న ఉపాధ్యాయుడు నర్సింహాను అరెస్ట్‌చేసి రిమాండుకు పంపినట్లు ఎస్సై వెంకటరమణ తెలిపారు. పరారీలో ఉన్న నర్సింహాకు సహకరించిన అదే గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ మురళీధర్‌ను కూడా అరెస్ట్ చేసి రిమాండుకు పంపినట్లు ఆయన తెలిపారు. ఇద్దరినీ గద్వాల మెజిస్ట్రేటు ముందు హాజరుపర్చి మహబూబ్‌నగర్ జిల్లా జైలుకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

పేద విద్యార్థులకు విద్యను దూరంచేసే కుట్ర

ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్



మాట్లాడుతున్న ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్

పాలమూరు, న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు విద్యను అందకుండా దూరం చేయడానికి కుట్ర పన్నుతోందని, అందులో భాగంగానే డిటెన్షన్ విధానాన్ని అమలులోకి తేవడానికి ప్రయత్నిస్తోందని ఎస్‌ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్ ఆరోపించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎస్‌ఎఫ్ఐ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో 5లక్షల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉండగా, వాటిని భర్తీ చేయకుండా పేద, దళిత, మైనార్టీ విద్యార్థులను చదువుకు దూరం చేయడానికే ఈ నూతన విధానాన్ని ప్రవేశ పెడుతున్నారని అన్నారు. 2010లో అమలులోకి వచ్చిన విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయకుండా, ఆ చట్టానికి తూట్లు పొడుస్తున్న కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వత్తాసు పలుకుతున్నాయని అన్నారు. అనేక ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నా వాటిని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు భర్తీ చేయడం లేదన్నారు. 5, 8వ తరగతులలో డిటెక్షన్ విధానాన్ని ప్రవేశ పెడితే అనేక మంది విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. విద్యా రంగంపై న్యూజిల్యాండ్ 20.50 శాతం, బ్రెజిల్ 19.20 శాతం, దక్షణ కోరియా 16.50 శాతం నిధులను ఖర్చు చేస్తుంటే.. ఇక్కడ మాత్రం కేంద్రం 1.50 శాతం మాత్రమే నిధులు కేటాయించడం దురదృష్టకరమన్నారు. విద్యారంగానికి అధిక నిధులను కేటాయించి, అన్ని ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి, అన్ని రకాల సౌకర్యాలను కల్పించిన తరువాత డిటెక్షన్ విధానాన్ని ప్రవేశ పెడితే బావుంటుందన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు రామ్, ధన్‌సింగ్, నరేందర్, రాజ్యలక్ష్మి, నిర్మల, శ్యామ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ



ఆధునిక కాలంలో సార్వభౌమ దేశాలన్నింటిలోనూ కేంద్ర బ్యాంక్‌ను ఒక ముఖ్య ద్రవ్య సంస్థగా భావిస్తున్నారు. ఆ దేశాల్లో జరిగే అన్ని బ్యాంకింగ్ కార్యకలాపాలను అది నియంత్రిస్తుంది. దేశ ఆర్థిక విధానాలను అమలు పరచడంలో కేంద్ర బ్యాంకు ప్రముఖ పాత్ర వహిస్తుంది. మన దేశంలో స్వాతంత్ర్యానంతరం ప్రణాళికాబద్ధమైన ఆర్థికాభివృద్ధిని త్వరితగతిన సాధించడానికి ప్రభుత్వ స్వాధీనంలో ఉండే కేంద్ర బ్యాంక్ అవసరమని భావించి, ఆర్‌బీఐని ఏర్పాటు చేశారు.

అంతిమ రుణదాత ఎవరు...?

భారత రిజర్వ్ బ్యాంక్, ద్రవ్య విధానం

ఆర్థిక వ్యవస్థ ఉత్పాదక రంగంలో అవసరమైన పెట్టుబడులను పొదుపు ద్వారా సమీకరించడంలో బ్యాంకులు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలకు అవసరమైన పెట్టుబడులను అందించడానికి వాణిజ్య బ్యాంకులు పరపతిని సృష్టిస్తున్నాయి. ఈ ప్రక్రియలో అప్పుడప్పుడు వ్యాపార కార్యకలాపాల్లో వచ్చే ఒడిదొడుకుల ఫలితంగా వ్యాపార చక్రాలు ఏర్పడతాయి. ద్రవ్యోల్బణం, నిరుద్యోగ సమస్యలు కూడా తలెత్తుతాయి. ధరల స్థాయిల్లోని ఒడిదొడుకులను అదుపులో పెట్టడానికి పరపతి, ద్రవ్య పరిమాణాలను నియంత్రించడం అవసరం. కాగితపు ద్రవ్యం, దాని మార్పిడి రేటును స్థిరీకరించడం కూడా అవసరం. తద్వారా మొత్తం బ్యాంకింగ్ వ్యవస్థ, ద్రవ్య వ్యవస్థ చివరికి ఆర్థికాభివృద్ధికి దారితీయాలి. దీన్ని సాధించడానికి, బ్యాంకింగ్ వ్యవస్థను నియంత్రించడానికి అధికారం కలిగి ఉన్న అత్యున్నత సంస్థ అవసరం. భారతదేశంలో భారత రిజర్వ్ బ్యాంక్ అనే కేంద్ర బ్యాంకు ఈ కార్యకలాపాలను నిర్వహిస్తుంది.

పుట్టు పూర్వోత్తరాలు

మొట్టమొదటి కేంద్ర బ్యాంక్ 1656 లో స్వీడన్ రిక్స్ బ్యాంకు స్థాపనతో మొదలైనా, కేంద్ర బ్యాంక్ అనే భావన ఈ మధ్యకాలంలో బాగా ప్రసిద్ధి చెందింది. 1694 లో స్థాపించిన 'బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్' ఒక కేంద్ర బ్యాంక్ నిర్వహించాల్సిన అన్ని విధులను నిర్వహించింది. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్‌ను అనుసరించి 19 వ శతాబ్దంలో యూరప్‌లో మరెన్నో కేంద్ర బ్యాంకులు పుట్టుకొచ్చాయి.

1800 లో స్థాపించిన 'బ్యాంక్ ఆఫ్ ఫ్రాన్స్' దేశ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన అన్ని కార్యకలాపాలను నిర్వహించింది. బ్యాంక్ ఆఫ్ నెదర్లాండ్స్‌ను 1814 లో, 'బ్యాంక్ ఆఫ్ రష్యా'ను 1860 లో ఏర్పాటు చేశారు. దేశీయ ద్రవ్య పద్ధతిని క్రమపరచడానికి 1882 లో 'బ్యాంక్ ఆఫ్ జపాన్'ను స్థాపించారు. 'ఇటలీ సెంట్రల్ బ్యాంకు' 1893 లో ఏర్పడగా, స్విస్ జాతీయ బ్యాంకు 1907 లో స్థాపితమైంది. ప్రపంచంలో అతి పెద్ద పెట్టుబడిదారీ దేశమైన అమెరికాలో 'ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్'ను 1913 లో, కెనడాలో 1934 లో స్థాపించారు.

1920 లో బ్రెస్సెల్స్‌లో జరిగిన అంతర్జాతీయ విత్త సమావేశంలో కేంద్ర బ్యాంకు లేని దేశాల్లో వీలైనంత తొందర్లో కేంద్ర బ్యాంకులను స్థాపించాలని తీర్మానించారు. దీనికి అనుగుణంగా చాలా దేశాల్లో కేంద్ర బ్యాంకులను స్థాపించారు.

కేంద్ర బ్యాంకు నిర్వచనం

కేంద్ర బ్యాంకు నిర్వచనం అది నిర్వహించే విధులను అనుసరించి ఉంటుంది. కేంద్ర బ్యాంకు విధులు వివిధ దేశాల్లో వివిధ రకాలుగా ఉంటాయి. ఒకే దేశంలో వివిధ కాలాల్లో వివిధ రకాలుగా ఉంటాయి. అందువల్ల కేంద్ర బ్యాంకుకు అందరికీ ఆమోదయోగ్యమైన నిర్వచనాన్ని ఇవ్వడం కష్టం.

- కేంద్ర బ్యాంకు ప్రధానమైన విధి స్థిరత్వాన్ని కాపాడటం. అంటే ద్రవ్య ప్రవాహాన్ని నియంత్రించడం. - కిచ్, ఎల్‌కిన్
- ప్రజల శ్రేయస్సు దృష్ట్యా ఆర్థిక వ్యవస్థలోని ద్రవ్య పరిమాణాల పెరుగుదల, తరుగుదలను అజమాయిషీ చేయడం కేంద్ర బ్యాంకు ముఖ్య విధి - కెంట్
- కేంద్ర బ్యాంకు అనేది వాణిజ్య బ్యాంకులకు అంతిమంగా రుణాలిచ్చి ఆదుకునే వ్యవస్థ - హాట్రే
- ద్రవ్య విధానాన్ని అమలు పరచడం కేంద్ర బ్యాంకు ముఖ్యవిధి - సేయర్స్
- కేంద్ర బ్యాంకు ద్రవ్య, బ్యాంకింగ్ నిర్మాణంలో శిఖరం ఆక్రమిస్తున్న బ్యాంకు. ఇది కరెన్సీ నోట్లను జారీ చేయడంలో గుత్తాధిపత్యాన్ని కలిగి ఉండటంతోపాటు అంతిమ రుణదాతగా వ్యవహరిస్తుంది - డికాక్

భారత రిజర్వ్ బ్యాంక్

- భారతదేశ కేంద్ర బ్యాంక్ రిజర్వ్ బ్యాంక్. దీన్ని RBI చట్టం 1934 కు అనుగుణంగా 1935 ఏప్రిల్ 1 న రూ. 5 కోట్ల మూలధనంతో వాటాదార్ల బ్యాంకుగా (Share holders bank) స్థాపించారు.

జనరల్ స్టడీస్
ఇండియన్ ఎకానమీ

- 1949 జనవరి 1 న రిజర్వ్ బ్యాంక్‌ను జాతీయం చేశారు. ప్రారంభంలో రిజర్వ్ బ్యాంక్ కేంద్ర కార్యాలయం కలకత్తాలో ఉండేది. 1937 లో దీన్ని శాశ్వతంగా ముంబయికి మార్చారు. సమర్థవంతంగా విధులను నిర్వహించడానికి వీలుగా కోల్‌కతా, దిల్లీ, బెంగళూరు, నాగ్‌పూర్, చెన్నై, హైదరాబాద్, పట్నా నగరాల్లో శాఖలను ఏర్పాటు చేశారు. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. నలుగురికి మించకుండా ఉపగవర్నర్లు ఉంటారు. ఆర్‌బీఐ ప్రస్తుత గవర్నర్ ఉర్జిత్ పటేల్.

ఆర్‌బీఐ లక్ష్యాలు

ఎ) కరెన్సీని క్రమబద్ధం చేయడం
బి) ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య స్థిరత్వాన్ని, సుస్థిరతను సాధించడం
సి) పటిష్టమైన ద్రవ్య విధానాన్ని అమలుపరుస్తూ, పరపతిని నియంత్రించడం ద్వారా ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం.
డి) దేశంలో వాణిజ్య బ్యాంకులకు స్నేహితుడిగా, తత్వవేత్తగా, మార్గదర్శకుడిగా వ్యవహరించడం.
ఇ) దేశవ్యాప్తంగా ఒకే రీతిలో పరపతి విధానాన్ని అమలు చేయడం.
ఎఫ్) దేశ ఆర్థిక, కోశ విధానాల్లో ప్రభుత్వానికి సలహాదారుగా వ్యవహరించడం.

ఆర్‌బీఐ విధులు

ఆదర్శమైన ఒక కేంద్ర బ్యాంక్ నిర్వహించే అన్ని ప్రాచీన, ఆధునిక విధులను భారత రిజర్వ్ బ్యాంక్ నిర్వహిస్తుంది. భారత రిజర్వ్ బ్యాంక్ చట్టం 1934 ప్రకారం ఆర్‌బీఐ ఈ కింది విధులను నిర్వహిస్తుంది.

1. ద్రవ్యాన్ని ముద్రించి, చలామణీ చేసే గుత్తాధిపత్యం:

భారత రిజర్వ్ బ్యాంక్ చట్టం 1934 సెక్షన్ 22 ప్రకారం కరెన్సీ నోట్లను ముద్రించే గుత్తాధిపత్య అధికారం భారత రిజర్వ్ బ్యాంకుకు ఉంటుంది. రెండు రూపాయల కరెన్సీ నుంచి రూ. 2 వేల నోట్ల వరకు ఆర్‌బీఐ ముద్రించి, పంపిణీ చేస్తుంది.

- ఒక రూపాయి నోటు, ఒక రూపాయి నాణేలను భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ జారీ చేసినా, వాటి పంపిణీ బాధ్యత మాత్రం ఆర్‌బీఐదే.
- 1956 కు ముందు ఆర్‌బీఐ కరెన్సీ నోట్ల జారీకి అనుపాత నిల్వల పద్ధతిని పాటించింది. 1956 లో అనుపాత నిల్వల పద్ధతిని రద్దు చేసి, 'కనిష్ఠ నిల్వల పద్ధతి' (Minimum Reserve System) ప్రవేశపెట్టింది.
- కరెన్సీ జారీకీ రూ. 400 కోట్లు కనీస నిల్వలుగా నిర్ణయించారు. ఇందులో రూ. 200 కోట్ల మేర బంగారం, రూ. 200 కోట్ల విదేశీ మారక ద్రవ్యం ఉండాలి. 1957 లో కరెన్సీ నిల్వల పరిమాణాన్ని రూ. 400 కోట్ల నుంచి రూ. 200 కోట్లకు తగ్గించారు. ఇందులో రూ. 115 కోట్ల మేరకు బంగారం నిల్వలు, రూ. 85 కోట్ల మేరకు విదేశీ మారక ద్రవ్యం ఉండాలి.

2. ప్రభుత్వ బ్యాంకు:

ఆర్‌బీఐ నిర్వహించే రెండో ముఖ్య విధి- ప్రభుత్వ బ్యాంకుగా వ్యవహరించడం. కేంద్ర ప్రభుత్వానికి, జమ్మూ కశ్మీర్ రాష్ట్రాన్ని మినహాయించి మిగిలిన అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రభుత్వ బ్యాంకుగా, ప్రభుత్వ ఏజెంటుగా ఇది వ్యవహరిస్తుంది. ఆర్థిక, ద్రవ్య విధానాల విషయాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాదారుగా ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తరపున రుణాలను స్వీకరిస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు 90 రోజుల కాలపరిమితితో స్వల్పకాలిక రుణాలను మంజూరు చేస్తుంది. వీటిని 'వేస్ అండ్ మీన్స్' అడ్వాన్స్ అంటారు. కొన్ని అత్యవసర పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యాన్ని కూడా కల్పిస్తుంది.

3. బ్యాంకులకు బ్యాంకు:

వాణిజ్య బ్యాంకులకు నాయకత్వం వహించి, వాటి కార్యకలాపాలను నియంత్రిస్తుంది. వాణిజ్య బ్యాంకులు తమ లావాదేవీలను ఎప్పటికప్పుడు ఆర్‌బీఐకి పంపాల్సి ఉంటుంది. ఒక కొత్త బ్యాంకు ఆవిర్భవించాలన్నా, ఒక కొత్త శాఖను ఏర్పాటు చేయాలన్నా వాణిజ్య బ్యాంకులు ఆర్‌బీఐ నుంచి లైసెన్సు పొందాల్సి ఉంటుంది.

4. అంతిమ రుణదాత:

అర్హత కలిగిన బిల్లులను రీ-డిస్కౌంట్ చేయటం ద్వారా గానీ, అర్హమైన సెక్యూరిటీల మీద రుణాలు, అడ్వాన్సుల రూపంలో వాణిజ్య బ్యాంకులు రిజర్వ్ బ్యాంక్ నుంచి ఆర్థిక సహాయం పొందవచ్చు. బ్యాంకింగ్ వ్యవస్థలో సంక్షోభం ఏర్పడే పరిస్థితుల్లో వాణిజ్య బ్యాంకులను ఆదుకోవటానికి ఆర్‌బీఐ అందుబాటులో ఉంటుంది. అందుకే ఆర్‌బీఐని అంతిమ రుణదాత అంటారు.

5. పరపతి నియంత్రణ ద్వారా ఆర్థిక స్థిరత్వం:

వాణిజ్య బ్యాంకులు సృష్టించే పరపతి పరిమాణం ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణ, ప్రతిద్రవ్యోల్బణానికి దారితీసి ఒడిదొడుకులు ఏర్పడవచ్చు. పరిమాణాత్మక, గుణాత్మక పరపతి నియంత్రణ సాధనాలను ఉపయోగించడం ద్వారా ఆర్‌బీఐ పరపతి నియంత్రణ చేస్తుంది.

6. అంతర్జాతీయ ద్రవ్యనిధుల పరిరక్షణ:

విదేశీ ద్రవ్య వ్యవహారాలన్నీ ఆర్‌బీఐ ద్వారానే నడుస్తాయి. అంతర్జాతీయ చెల్లింపుల శేషంలో ఏర్పడే లోటును పూరించడానికి విదేశీ మారకంగా ఉపయోగించే బంగారు నిల్వలను, విదేశీమారక ద్రవ్య నిల్వలను పరిరక్షించడం ఆర్‌బీఐ విధుల్లో ఒకటి.

7. క్లియరింగ్ హౌస్‌ల నిర్వహణ:

బ్యాంకుల నిత్యావసరాల్లో పనులను సులభతరం చేసే నిమిత్తం కొన్ని ముఖ్య కేంద్రాల్లో ఆర్‌బీఐ క్లియరింగ్ హౌస్‌లను నిర్వహిస్తోంది. క్లియరింగ్ హౌస్‌ల ద్వారా జరిగిన వ్యవహారాల వల్ల ఏయే వాణిజ్య బ్యాంకులు ఎక్కువ రుణాలు ఇస్తున్నాయో ఆర్‌బీఐకి తెలుస్తుంది.

8. పర్యవేక్షక విధులు:

భారతదేశ బ్యాంకింగ్ వ్యవస్థలో రిజర్వ్ బ్యాంకు శిఖరాగ్ర సంస్థ. బ్యాంకింగ్ సంస్థలపై నియంత్రణ, పర్యవేక్షణ ద్వారా డిపాజిటర్ల ప్రయోజనాలను కాపాడుతుంది. ఆర్థిక వ్యవస్థలో మోసపూరిత కార్యకలాపాల నియంత్రణకు అవసరమైన విధివిధానాలను అమలుపరచడం ద్వారా బ్యాంకు నిధులు సమర్థవంతంగా ఆర్థికాభివృద్ధికి ఉపయోగపడేలా చూస్తుంది.

9. అభివృద్ధిపరమైన విధులు:

భారతీయ రిజర్వ్ బ్యాంక్ అనేక అభివృద్ధిపరమైన, ప్రగతి పూర్వకమైన విధులను నిర్వహిస్తుంది. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి, అవస్థాపన సౌకర్యాల కల్పనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా అవసరమైన చర్యలను ఆర్‌బీఐ చేపడుతుంది.

- వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి కోసం 1963 లో వ్యవసాయ పునఃవిత్త కార్పొరేషన్‌ను, 1982 లో నాబార్డ్‌ను స్థాపించారు.
- పారిశ్రామికాభివృద్ధి సాధించడానికి 1948 లో భారత పారిశ్రామిక విత్త కార్పొరేషన్‌ను, 1953 లో రాష్ట్ర విత్త కార్పొరేషన్‌లు, 1964 లో భారత పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు (ఐడీబీఐ), భారతదేశ యూనిట్ ట్రస్ట్ (యూటీఐ)ను ఆర్‌బీఐ స్థాపించింది.



రచయిత
-సి.హెచ్.వెంకట్ రెడ్డి
అసిస్టెంట్ ప్రొఫెసర్

ఆర్‌బీఐ ద్రవ్యవిధానం

ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య పరిమాణం ముఖ్యంగా పరపతి రూపంలో బ్యాంకులు సృష్టించే ద్రవ్యం ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుంది. కానీ, అదే సమయంలో ద్రవ్యోల్బణం, స్పెక్యులేటివ్ కార్యకలాపాలకు, ఆదాయ అసమానతలు పెరగడానికి, వ్యాపార చక్రాలు ఏర్పడటానికి ద్రవ్య పరిమాణం కారణం అవుతుంది. కాబట్టి ఈ సమస్యలను అధిగమించి, నిర్దిష్ట లక్ష్యాలను సాధించడానికి భారత రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య విధానాన్ని అమలు చేస్తుంది.

ద్రవ్య విధానం ముఖ్య లక్ష్యాలు:

ఎ) ధరల స్థాయి నియంత్రణ, వ్యాపార చక్రాల నియంత్రణ
బి) సంపూర్ణ ఉద్యోగిత సాధించడం
సి) త్వరిత ఆర్థికాభివృద్ధికి తోడ్పడటం
డి) ఆదాయ అసమానతలు తగ్గించడం
ఇ) విదేశీ మారకపు రేట్ల స్థిరత్వానికి కృషి చేయడం
ఎఫ్) చెల్లింపుల శేషంలో సమతౌల్యం సాధించడం
జి) ప్రాంతీయ సమానాభివృద్ధికి కృషి చేయడం

ద్రవ్య విధాన/ పరపతి నియంత్రణ సాధనాలు

రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య పరిమాణం, ఉపయోగాలను నియంత్రించడానికి చేపట్టే విధానాన్నే 'ద్రవ్యవిధానం' అంటారు. ద్రవ్య విధాన సాధనాలు లేదా పరపతి నియంత్రణ సాధనాలు రెండు రకాలు: అవి.

1. పరిమాణాత్మక పరపతి నియంత్రణ సాధనాలు
2. గుణాత్మక పరపతి నియంత్రణ సాధనాలు

- పరిమాణాత్మక పరపతి నియంత్రణలో భాగంగా రిజర్వ్ బ్యాంక్ దేశంలో పరపతి పరిమాణాన్ని, ద్రవ్య సరఫరాను నియంత్రిస్తుంది.
- గుణాత్మక పరపతి విధానం అంటే పరపతి, ద్రవ్య సరఫరా ఉపయోగాన్ని నియంత్రించడం. దీనికోసం మార్జిన్లను మార్చడం, విచక్షణాత్మక వడ్డీరేటు, వినియోగదారుల పరపతి నియంత్రణ, పరపతి రేషనింగ్, నైతికోద్బోధ, ప్రత్యక్ష చర్యలు లాంటి విధానాలను ఆర్‌బీఐ పాటిస్తుంది.

ఉద్యోగాలు Jobs

గెస్ట్ ఫ్యాకల్టీ

హైదరాబాద్‌లోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: గెస్ట్ ఫ్యాకల్టీ/ పార్ట్ టైమ్ లెక్చరర్
- సబ్జెక్టులు: తెలుగు, ఇంగ్లిష్, హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, స్టాటిస్టిక్స్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్, బోటనీ, జువాలజీ, మైక్రోబయాలజీ, బయో టెక్నాలజీ, కామర్స్
- అర్హత: సంబంధిత సబ్జెక్టులో కనీసం 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. నెట్/ సెట్, ఎంఫిల్/ పీహెచ్‌డీ ఉన్నవారికి ప్రాధాన్యం లభిస్తుంది.
- ఎంపిక: అకడెమిక్ మెరిట్, డెమో/ ఇంటర్వ్యూ ఆధారంగా.
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో. చివరి తేది: 18 ఆగస్టు

వెబ్‌సైట్: www.tgtwgurukulam.telangana.gov.in

IBPS - RRBs Recruitment

No. of Questions: 80 Maximum Marks: 80 Time: 45 Mts.

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

Reasoning Ability

Directions (1-5): In each of the following questions, relationship between different elements is shown in the statements. The statements are followed by two Conclusions numbered I and II. Study the Conclusions based on the given statements and mark the appropriate answer: Give answer

1) If both the Conclusion I and Conclusion II are true
2) If either Conclusion I or Conclusion II is true
3) If neither Conclusion I nor Conclusion II is true
4) If only Conclusion I is true
5) If only Conclusion II is true

1. Statements: $A \le R \le N = G \ge T > S$
Conclusions: I. $A < S$ II. $A = S$

(2 - 3):
Statements: $C > R \le E = T$; $R < Y$; $U \ge E$

2. Conclusions: I. $C > Y$ II. $U \ge Y$

3. Conclusions: I. $U \ge R$ II. $T \le U$

(4-5):
Statements: $P \ge R = B \le S$; $C \le B > Z$

4. Conclusions: I. $Z = P$ II. $S \le Z$

5. Conclusions: I. $C < S$ II. $C = S$

Directions (6 - 7): These questions are based on the position of English alphabets.

6. Four of the following five are alike in a certain way and so form a group. Which is the one that does not belong to the group?
1) LOJ 2) FID 3) RUP
4) ILN 5) CFA

7. Which of the following will be the next letter in the following letter series?
B C E H L ?
1) Q 2) P 3) O
4) Cannot be determined 5) None of these

Directions (8 - 10): Study the following information to answer the given questions:

A building has seven floors numbered one to seven, in such a way that the ground floor is numbered one, the floor above it, number two and so on such that the topmost floor is numbered seven. One out of seven people viz. A, B, C, D, E, F and G lives on each floor. A lives on fourth floor. E lives on the floor immediately below F's floor. F does not live on the second or the seventh floor. C does not live on an odd numbered floor. B does not live on a floor immediately above or below C's floor. D does not live on the top-most floor. G does not live on any floor below E's floor.


8. Who lives on the topmost floor?
1) B 2) C 3) E 4) G
5) Cannot be determined

9. Who lives immediately above D's floor?
1) A 2) B 3) C 4) F 5) G

10. Four of the following five are alike in a certain way and so form a group. Which is the one that does not belong to that group?
1) F 2) D 3) B 4) G 5) C

Directions (11 - 15): Study the following information to answer the given questions:

In a Group of 5, each person has an exclusive and different preference (has/ likes) for a pen, a watch and a car. Pen preferences are



Parker, Lamy, Pointer, Lexi and Cello. Car preferences are WagonR, Swift, Santro, Mica and City. Watch preferences are Timex, Titan, Fastrack, Samay and Citizen. Suman has Mica and Parker but does not prefer among watches -Titan or Fastrack. The one who has Swift, likes Fastrack. Mrudula has preference for City, Cello and Citizen. Amit has preference for Lamy and Timex. Veena prefers WagonR and Lexi. Harsh's preference for a watch is not Titan.

11. Which watch is Suman's preference?
1) Titan 2) Fastrack 3) Samay
4) Cannot be determined 5) None of these

12. Which pen is Harsh's preference?
1) Lamy 2) Pointer 3) Lexi
4) Cannot be determined 5) None of these

13. Which watch is Harsh's preference?
1) Samay 2) Fastrack 3) Timex
4) Cannot be determined 5) None of these

14. Who's preference is Swift?
1) Harsh 2) Amit 3) Veena
4) Cannot be determined 5) None of these

15. Which watch is Veena's preference?
1) Samay 2) Fastrack 3) Titan
4) Cannot be determined 5) None of these

Directions (16 - 18): In each question below is given a statement followed by two assumptions numbered I and II. An assumption is something supposed or taken for granted. You have to consider the statement and the following assumptions and decide which of the assumptions is implicit in the statement. Give answer

1) If only assumption I is implicit.
2) If only assumption II is implicit.
3) If either assumption I or II is implicit.
4) If neither assumption I nor II is implicit.
5) If both assumptions I and II are implicit.

16. Statement: Please send an official letter rather than semiofficial on this subject this time.
Assumptions:
I. The format and emphasis of different types of letters is different.
II. We can send different types of letters on the same subject.

17. Statement: Please check the availability of 2 tickets from Delhi to Lucknow.
Assumptions:
I. Person checking knows the desired mode of travel.
II. Person checking knows the details of the person travelling.

18. Statement: If you want to increase your writing speed, use 0.7 pen.
Assumptions:
I. There are different types of pens available.
II. The person being told understands what is 0.7 pen.

Directions (19 - 20): Each of the questions below consists of a question and two statements numbered I and II given below it. You have to decide whether the data provided in the statements are sufficient to answer the question. Read both the statements and Give answer

1) If the data in statement I alone is sufficient to answer the question, while the data in statement II alone is not sufficient to answer the question.
2) If the data in statement II alone is sufficient to answer the question, while the data in statement I alone is not sufficient to answer the question.
3) If the data either in statement I alone or in statement II alone is sufficient to answer the question.
4) If the data in both the statements I and II together are not sufficient to answer the question.
5) If the data in both the statements I and II together are necessary to answer the question.

19. On which day was Yasir born? (His date of birth is February 29)
I. He was born between year 2005 and 2011.
II. He will complete 4 years on February 29, 2012.

20. Out of 64 students, 38 play both chess and cricket. How many students play only chess?
I. Out of 64 students, 22 students don't play any game. 4 students play only cricket.
II. Out of 64 students, 20 are girls and 10 of them don't play any game.

Directions (21 - 25): Study the following information carefully and answer the questions given below:

Nine persons – P, Q, R, S, T, U, V, W and X - are seated in a straight line facing north but not necessarily in the same order. T sits fourth to the left of W. Neither T nor W sits at the extreme ends of the line. Only one person sits between X and R. Neither X nor R is an immediate neighbour of W. P sits second to the right of X. Only two persons sit between P and S. Q is not an immediate neighbour of S or P. V is not an immediate neighbour of X.

21. What is the position of V with respect to Q?
1) Fifth to the right
2) Immediate neighbour
3) Second to the right
4) Third to the right
5) Other than those given as options

22. Which of the following represents persons seated at two extreme ends of the line?
1) S, R 2) Q, S 3) R, P
4) X, Q 5) V, X

23. How many persons are seated between R and P?
1) One 2) Two 3) Three
4) Four 5) None

24. If T is related to V and Q is related to P in a certain way, to which of the following would X be related to following the same pattern?
1) Q 2) T 3) R 4) S 5) W

25. Who amongst the following sits exactly in the middle of the persons who sits seventh from the left and the person who sits sixth from the right?
1) P 2) Q 3) T 4) S 5) V

Directions (26 - 30): Study the following information carefully and answer the questions given below :

Seven persons namely, M, N, O, P, Q, R and S attended seminars in seven different cities viz, London, Paris, Bangkok, New York, Madrid, Tokyo and Seoul on seven different days of the same week starting from Monday to Sunday, but not necessarily in the same order. S attended Seminar on Wednesday. Only one person attended Seminar between S and the person who attended Seminar in Seoul. Only three persons attended Seminars between R and the person who attended Seminar in Seoul. Only one person attended Seminar between Q and the person who attended Seminar in Seoul. O attended Seminar immediately before P. Only two persons attended Seminars between P and the person who attended Seminar in Bangkok. M did not attend Seminar on Saturday. M attended Seminar immediately before the person who attended Seminar in Tokyo. N attended Seminar immediately before the person who attended Seminar in London. O did not attend Seminar in New York. N attended Seminar in Madrid but not on Monday.

26. Four of the following five are alike in a certain way as per the given arrangement and hence form a group. Which is the one that does not belong to that group?
1) O – Wednesday 2) N – Friday
3) M - Thursday 4) Q – Saturday
5) S - Tuesday

27. Which of the following represents the day on which N attended a Seminar?
1) Saturday 2) Sunday 3) Thursday
4) Tuesday
5) Other than those given as options

28. Who amongst the following attended Seminar in Seoul?
1) M 2) O 3) Either M or P 4) P
5) Cannot be determined

29. Which of the following combinations of Day-Person-City is definitely true?
1) Monday – Q – Bangkok
2) Friday – M – London
3) Saturday – R – Tokyo
4) Tuesday – N – Madrid
5) Thursday – O – Paris

30. Which of the following statements is true as per the given arrangement?
1) The one who attended Seminar in New York attended on Tuesday.
2) N attended Seminar on Saturday immediately after P.
3) M attended Seminar exactly between S and O
4) P attended Seminar on Tuesday in Paris
5) None of the given statements is true

Key

1-3	7-1	13-2	19-3	25-1
2-3	8-4	14-1	20-1	26-3
3-1	9-3	15-3	21-5	27-1
4-3	10-5	16-5	22-2	28-4
5-2	11-3	17-1	23-3	29-5
6-4	12-2	18-5	24-4	30-2.

(మిగతా ప్రశ్నలు రేపటి పేజీల్లో)

Mail your feedback to..
pratibhadesk@eenadu.net

ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ఉద్యోగుల ఐకాస అధ్యక్షుడు శ్రీనివాసులు




శ్రీనివాస్.. హర్షకుమార్

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : సర్వశిక్షా అభియాన్ పరిధిలో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఉద్యోగుల ఐకాస జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఆదివారం బీఈడీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఉద్యోగులందరినీ వెంటనే క్రమబద్ధీకరించాలని కోరారు. ఉద్యోగ భద్రత కల్పించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నారు. మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని చెప్పారు. సమస్యలపై స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అనంతరం జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించారు. ఐకాస గౌరవ అధ్యక్షుడిగా మొగులయ్య, అధ్యక్ష, కార్యదర్శులుగా శ్రీనివాసులు, హర్షకుమార్, ఉపాధ్యక్షులుగా గంగ్యానాయక్, ఖాజ, సహాయ కార్యదర్శులుగా విక్టర్, శిరీష, జ్యోతి, ఇంతియాజ్, కోశాధికారిగా రాఘవేందర్ నాయుడు, ప్రచార కార్యదర్శిగా మంజుల, మహిళా అధ్యక్షురాలిగా పద్మ, ముఖ్య సలహాదారులుగా శ్రీనివాస్, ఎల్లగౌడ్, కృష్ణారెడ్డిలను ఎన్నుకున్నారు.

మూడు ట్రావెల్ బస్సులు సీజ్

పాలమూరు, న్యూస్‌టుడే : జిల్లాలో అనుమతి పత్రాలు లేకుండా మార్నింగ్ స్టార్ పేరుతో తిరుగుతున్న పాండిచ్చేరికి చెందిన మూడు ప్రైవేట్ ట్రావెల్ బస్సులను కృష్ణా చెక్‌పోస్టు వద్ద పట్టుకొన్నట్లు ఆర్టీఏ అధికారులు ఆదివారం తెలిపారు. ఈ బస్సులను శనివారం మహబూబ్‌నగర్-కర్ణాటక సరిహద్దులోని కృష్ణా చెక్‌పోస్టు వద్ద ఎంవీఐ వై.స్వామి ఆధ్వర్యంలో ఏఎంవీఐ సురేష్‌కుమార్, సిబ్బంది బస్సుల తనిఖీ చేశారు. తెలంగాణకు చెల్లించాల్సిన రాష్ట్ర పన్నులను చెల్లించకుండా తిరుగుతున్నాయని గుర్తించారు. తనిఖీల సమయంలో బస్సు డ్రైవర్ల దగ్గర ఎలాంటి ధ్రువపత్రాలు కూడా లేకపోవడంతో వాటిని సీజ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆర్టీఏ కార్యాలయానికి మూడు బస్సులను తరలించినట్లు డీటీసీ మమత తెలిపారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: స్పెషల్ ఆరాధన శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ద్వారకలోని శ్రీకృష్ణ ఆలయ విశేషాలు, బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ ప్రత్యేక ప్రవచనం 'శ్రీకృష్ణ శరణంమమ', 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: స్పెషల్ శుభమస్తు: అనుకున్నపనులు జయప్రదం కావాలంటే శ్రీకృష్ణుడిని ఎలా పూజించాలి...? బ్రహ్మశ్రీ చాగంటి విశేష ప్రవచనం? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: ఆడుతూ పాడుతూ... (శ్రీకాంత్, గాయత్రి).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': ఘుమఘుమలు 'గసగసాలరైస్', మీచేతివంట 'మూంగ్‌దాల్ కోఫ్తాకర్రీ', 'కొబ్బరి పెసరపొంగలి', జస్ట్ ఎమినిట్ 'పల్లీపోహ' తయారు చేసే విధానం. ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: ఢీ 10 (సుప్రీండాన్స్‌షో) (రిపీట్), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఆలీతో సరదాగా: హీరోయిన్ రకుల్‌ప్రీత్‌సింగ్‌తో..., 10-30: సినీవారం: (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్

01:00 మైకేల్ మదన్ కామరాజు రిపీట్

01:15 ది బ్రేకప్ కన్సల్టెంట్ రిపీట్

01:30 పటాస్ రిపీట్

02:00 అల్లరే అల్లరి రిపీట్

02:30 సరదాగా కాసేపు రిపీట్

03:00 తారక్ మామా అయ్యో రామ రిపీట్

03:30 హంగామా రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం

05:00 జిల్ జిల్ జిగా

06:00 అమృతం రిపీట్

06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ

08:00 ఈ-జంక్షన్

09:00 పటాస్

09:30 అల్లరే అల్లరి

10:00 సరదాగా కాసేపు

10:30 తారక్ మామా అయ్యో రామ రిపీట్

11:00 పటాస్ రిపీట్

11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
- ★ డా.ఈటీవీ – (ఉ.6:30, 11:00, మ. 3:30, సా. 7:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా. 5:00, రా. 10:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, మ. 03:00, సా. 4:00, రా. 9:00)
- ★ ఆయుష్ (ఉ. 9:30)
- ★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (ఉ. 10:00)
- ★ అందరికి ఆరోగ్యం (ఉ.10:30)
- ★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
- ★ హెల్దీ డయాబెటిక్ - (మ. 1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (మ. 2:00, రా. 7:00)
- ★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (మ. 2:30, రా. 9:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: ముద్దమందారం (ప్రదీప్, పూర్ణిమ), 10-00: మార్నింగ్ షో: గోవుల గోపన్న (ఏఎన్నార్), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: శ్రీవారికి ప్రేమలేఖ (నరేశ్, పూర్ణిమ), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: అనుబంధం (ఏఎన్నార్, సుజాత), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: శ్రీకృష్ణావతారం (ఎన్టీఆర్), 10-00: సెకండ్‌షో: అమాయకుడు కాదు అసాధ్యుడు (కృష్ణ).

ఈటీవీ అభిరుచి

కృష్ణాష్టమి స్పెషల్

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోవా ఉండల పాయసం & చుక్కకూర పెరుగు వడలు, ఉ.6.30: టేస్ట్ ఆఫ్ ఇండియా - తిల్ గుల్ వాడి & మటర్ కారాంజీ, ఉ.7.00: వావ్ ఏమి రుచి – టమోట సాస్ & ఇటాలియన్ పాస్తా, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – అంజీర్ కొబ్బరి బర్ఫీ & పప్పు చెక్కలు, ఉ.9.30: మమ్మీస్ కిచెన్ – రాగి లడ్డులు, ఉ.9.45: ప్రముఖ గేయ రచయిత రఘు కుంచె తో "చట్‌పట్" – జామకాయ పచ్చడి, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – బ్రౌన్ రైస్ కిరాన్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – రాగి కుడుములు, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - వెన్న ఉండలు & శ్రీ ఖండ్, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - అంజీర్ ఆల్మండ్ కి కట్లీ, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – అటుకుల ప్రసాదం విత్ జబర్దస్త్ ఆర్టిస్ట్ నిహాంత్, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - ధనియ బర్ఫీ, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - అరికెల పాయసం, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (స్కివర్స్ స్పెషల్) – చికెన్ పెప్పర్ స్కివర్స్ & ఫ్లావర్డ్ యోగర్ట్ అసోర్టెడ్ వెజిటబుల్స్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఓట్స్ పాయసం, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – ట్రెస్ లిచి, మ.2.15, రా.10.30: చెఫ్స్ స్పెషల్ – మెంతి పులిహోర, మ.2.30: చోటా షెఫ్ – స్వీట్ పోహా, మ.3.15: ఈవారం – మిక్స్ రవ్వ కిచిడి, సా.5.15: స్నాక్స్ – చిట్టి ఆవడలు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ కృష్ణాలయం, ఉడిపి, కర్ణాటక, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ కృష్ణాలయం, ఉడిపి, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 14-08-2017

SVBC: **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం - నిత్య పూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తోమాలసేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - శివుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 గోపాలుడే గోవిందుడు, 03-30 విష్ణుపురాణం, **సాయంత్రం:** 04-30 శ్రీమహాలక్ష్మి వైశిష్ట్యం - మైలవరపు శ్రీనివాసరావు, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 భక్తిచైతన్యం, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 శ్రీకృష్ణ ఆలయ వైభవం, 09-30 శ్రీ కృష్ణతత్వం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీకృష్ణ జయంతి - వద్దిపర్తి.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీశివసహస్రం, 06-30 నమకంచమకం, 07-00 అర్చన, 07-30 శ్రావణసోమవార వైభవం (లైవ్), 08-00 పుణ్యక్షేత్రం, 08-30 లక్ష్మీవైభవం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శివస్తోత్రం, 05-30 శ్రీశివసహస్రం, 06-00 నమకంచమకం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 భజరే నందబాలం, 08-30 హరే రామ.. హరే కృష్ణ, 09-00 శ్రీకృష్ణతత్వం, 09-30 ద్వారక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

Zee తెలుగు: **ఉదయం:** 07-30 ఓంకారం, 08-00 సినిమా: తడాఖా, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: బాబు బంగారం.

maa: **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు, 08-30 ఫన్‌టైమ్, 09-00 సినిమా: చూడాలని ఉంది, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్‌బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌బాస్ రిపీట్, 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్‌బాస్, 10-30 బిగ్‌బాస్ రిపీట్.

GEMINI: **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: మేజర్ చంద్రకాంత్, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావు (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: శౌర్యం, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వునాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు. 10-00 సినిమా: పటాస్.

HBO: **ఉదయం:** 06-00 ఎనీగివెన్ సన్‌డే, 08-22 ఎంపైర్ ఆఫ్ ది సన్, 11-04 10000 బీసీ, 12-59 విస్కీ ట్యాంగో ఫాక్స్‌ట్రాట్, **మధ్యాహ్నం:** 12-14 గెట్ స్మార్ట్, 02-47 కుంగ్ ఫూ పాండా, **సాయంత్రం:** 04-21 13 అవర్స్, **రాత్రి:** 09-00 మిషన్ ఇంపాజిబుల్ రోగ్ నేషన్, 11-22 షావొలిన్ సాకర్.

అన్నదాతలో...
రేపు ఉదయం 6.30 గం.లకు
1. వర్షాకాలంలో అరటి తోటల్లో యాజమాన్యం
2. ప్రస్తుతం చెరకు పంట నాశించే పురుగులు - సమగ్ర నివారణ
3. చేపల పట్టుబడి సమయంలో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు
ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు.

రైతేరాజు

ETV తెలంగాణ జైకిసాన్‌లో...
నేటి సాయంత్రం 6.30 గంటలకు
1. మల్చింగ్ విధానంలో కూరగాయల సాగు ఆదర్శంగా నిలుస్తున్న తిమ్మాపూర్ రైతులు
2. పత్తిపై గులాబీ పురుగు దాడి - ఆందోళన వద్దంటున్న విస్తరణ సంచాలకులు డాక్టర్ దండా రాజిరెడ్డి
జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

పత్తిని ప్రస్తుతం ఆశిస్తున్న తెగుళ్లు - నివారణ చర్యలు

ప్రస్తుతం పత్తిని ఆశిస్తున్న తెగుళ్లను గుర్తించి, నివారణకు చర్యలు చేపట్టడం ద్వారా అధిక దిగుబడులు పొందే అవకాశం ఉందని వైరా కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ జే.హేమంత్ కుమార్, డాక్టర్ ఎన్.కిశోర్‌కుమార్ తెలిపారు.

వేరుకుళ్లు తెగులు: భూమిలో తేమ అధికంగా ఉన్నప్పుడు, వర్షం బాగా పడి ముంపునకు గురైనప్పుడు ఈ తెగులు వ్యాప్తి చెంది, లేతాకులు పసుపు రంగుకు మారి ఎండిపోతాయి. ఈ తెగులు పంట అన్ని దశల్లో ఆశిస్తుంది. అర్ధంతరంగా మొక్క పూర్తిగా ఎండిపోవటం దీని లక్షణం. ఒక్క రోజులోనే మొక్క ఎండిపోతుంది. తెగులు తీవ్రమైనప్పుడు వ్యాధి సోకిన మొక్కలు పొలంలో గుంపులుగా ఎండిపోతాయి. దీని నివారణకు, ముందు జాగ్రత్త చర్యగా.. వేసవి కాలంలో పొలాన్ని లోతుగా దున్నాలి. పొలంలో సేంద్రియ పదార్థాన్ని, పశువుల ఎరువును ఎక్కువగా వాడాలి. సిఫారసు మేరకు పొటాష్ ఎరువులను తప్పక వాడాలి. కిలో విత్తనానికి 2 గ్రా. కార్బండజిమ్ లేదా 10 గ్రా. ట్రైకోడెర్మావిరిడితో విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి. కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా. లేదా కార్బండాజిమ్ 1 గ్రా. లీటరు నీటికి కలిపిన ద్రావణాన్ని తెగులు సోకిన మొక్కల మొదళ్ల చుట్టూ నేలపై పోయాలి. అంతర పంటల సాగుతో కూడా తెగులు తీవ్రతను తగ్గించవచ్చు. పత్తి విత్తే సమయాన్ని మార్చి కూడా తెగుళ్ల బారి నుంచి పంటలను కాపాడుకోవచ్చు.

ఎండు తెగులు: పత్తిని ఆశించే ఎండు తెగులుకు ఫ్యుజేరియం, వర్టిసీలియం వంటి శిలీంధ్రాలు ప్రధాన కారణం. పంటను ఫ్యుజేరియం వడలు తెగులు ఆశించినప్పుడు తెగులు సోకిన మొక్కల ఆకులు వాడిపోయి మొదట ఈనెల మధ్య పసుపు రంగుకు తర్వాత ఎర్రగా మారి ఆకుల కింది నుంచి పైకి ఎండుకుంటూ రాలిపోతాయి. ఈ తెగులు పుష్పించే దశలో ఎక్కువగా కన్పిస్తుంది. కాండాన్ని చీల్చి చూస్తే లోపల నల్లని బూజుతో చారలు కన్పిస్తాయి.

ఆకుమచ్చ తెగులు: పత్తి పంటను ఆశించే తెగుళ్లలో ఆకుమచ్చ తెగులు ప్రధానమైనది.



పత్తి ఆకుపై బ్యాక్టీరియా తెగులు మచ్చలు

ఆల్టర్‌నేరియా, సెర్కోస్పోరా, హెల్మింథోస్పోరియం, శిలీంధ్రజాతులు, జాంతోమోనాస్ ఆకుముడత బ్యాక్టీరియా నల్లమచ్చ తెగులు, బ్యాక్టీరియా ఆకుమాడు తెగులు ప్రధానమైనవి.

ఆల్టర్‌నేరియా ఆకుమచ్చ తెగులు: ఆశించిన మొక్కల ఆకుల మీద గోధుమరంగు మచ్చలు వలయాకారపు సుడులుగా ఏర్పడతాయి. తెగులు ఉధృతి అధికంగా ఉన్నప్పుడు తర్వాత దశలో కాయల మీద కూడా మచ్చలు ఏర్పడతాయి.

సెర్కోస్పోరా ఆకుమచ్చ తెగులు: ఆకుల మీద ముదురు గోధుమ రంగులో గుండ్రని మచ్చలు ఏర్పడి చుట్టూ ఎరుపు రంగు కలిగి మధ్యభాగం తెల్లగా ఉంటుంది. ఈ తెగులు ఎక్కువగా ముదురు ఆకుల మీద పంట చివరి దశలో కన్పిస్తుంది.

హెల్మింథో స్పోరియం ఆకుమచ్చ తెగులు: ఈ తెగులు సోకిన ఆకుల మీద తేలికపాటి గోధుమరంగు గుండ్రని మచ్చలు ఏర్పడి, మధ్య భాగం బూడిద రంగుతో, చుట్టూ ఎర్రటి అంచులు ఏర్పడతాయి. తెగులు తీవ్రమైనప్పుడు వ్యాధి సోకిన ఆకుల మధ్యలో ఆకారం లేనటువంటి తూటాల వంటి రంధ్రాలతో రాలిపోతాయి.

ఆకుమచ్చ తెగుళ్ల అదుపు: తెగులు ఆశించిన భాగాలను పీకి నాశనం చేయాలి. లీటరు నీటికి ప్రొపికొనజోల్ 1 మి.లీ. లేదా కాప్టాన్ + హెక్సాకొనజోల్ 1 గ్రా. 2-3 సార్లు 15 రోజుల వ్యవధిలో పిచికారీ చేయాలి. పొలాన్ని ఎప్పటికప్పుడు కలుపు మొక్కలు లేకుండా శుభ్రంగా ఉంచాలి. తప్పనిసరిగా నత్రజని పొటాష్ ఎరువులను సిఫారసు మేరకు అందించాలి.

బ్యాక్టీరియా నల్లమచ్చ తెగులు: మొక్క వివిధ దశల్లో వివిధ రూపాల్లో కన్పిస్తుంది. ఆకులపై కోణీయాకారంలో నూనె రంగు మచ్చలు ఏర్పడి తర్వాత నల్లగా మారి మూడో దశలో ఆకుల ఈనెల ద్వారా తెగులు వ్యాపించి నల్లగా మారుతుంది. తెగులు ఉధృతంగా ఉన్నప్పుడు కొమ్మలకు కూడా వ్యాపించి కొమ్మలు నల్లగా మారతాయి. దీనినే బ్లాక్ ఆర్మ్ అని పిలుస్తారు. తెగులు ఉధృతి ఎక్కువైతే ఆకు పండి రాలిపోతుంది. తెగులు పువ్వులకు, కాయలకు సోకినప్పుడు పరిపక్వత చెందకుండానే రాలిపోతాయి.

ఈ తెగులు నివారణకు.. తెగులు సోకిన మొక్కలను, పీకి నాశనం చేయాలి. పొలంలో కలుపు మొక్కలు లేకుండా చూడాలి. కిలో విత్తనానికి 10 గ్రా. సుడోమోనాస్ ఫ్లోరెసెన్స్‌తో విత్తనశుద్ధి చేయాలి. ఉధృతిని బట్టి 3-4 సార్లు 15 రోజుల వ్యవధిలో 10 లీ. నీటికి స్ట్రెప్టోసైక్లిన్ లేదా పోషామైసిన్ 1 గ్రా., + కాపర్ ఆక్సీక్లోరైడ్ 30 గ్రా. కలిపి పిచికారీ చేయాలి.

–న్యూస్‌టుడే, ఖమ్మం (వ్యవసాయం)



సాదాబైనామాలు

నత్తకే నడక నేర్పుతున్న సాదాబైనామా క్రమబద్ధీకరణ

- ప్రభుత్వ ఆశయానికి తూట్లు పొడుస్తున్న రెవెన్యూ యంత్రాంగం
- పట్టాలకు ఏడాదిగా అన్నదాతల పడిగాపులు

న్యూస్‌టుడే, మహబూబ్‌నగర్ అర్బన్

భూ వివాదాలకు చరమగీతం పాడాలని.. ఏళ్లనాటి సమస్యలకు పరిష్కారం చూపేందుకు రాష్ట్ర ప్రభుత్వం సాదాబైనామాకు క్రమబద్ధీకరణతో చట్టబద్ధత కల్పించేందుకు చర్యలు చేపట్టింది. ఈ ప్రక్రియ జిల్లాలో మాత్రం నత్తనడకన కొనసాగుతోంది. భూములు కొనుగోలు చేసి, వాటిని చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ చేయించుకునే స్తోమత లేక సాదాబైనామాలపై రాసుకున్న రైతులు ఆర్‌వోఆర్, పట్టాదారు పాసుపుస్తకాల్లేక పడుతున్న ఇబ్బందులపై ప్రభుత్వం స్పందించింది. సాదాబైనామాలు కలిగి భూమి సాగు చేస్తున్నా.. పంట రుణాలు, రాయితీపై విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాలు పొందడానికి సన్న, చిన్నకారు రైతులకు అర్హత ఉండదు. ప్రకృతి విపత్తులతో పంటలకు నష్టం వాటిల్లితే పరిహారం పొందే అవకాశమూ లేదు. ఇవి గుర్తించిన ప్రభుత్వం సాదాబైనామా ఒప్పందాలను క్రమబద్ధీకరించి, ఉచిత రిజిస్ట్రేషన్లతో సహా పట్టా పాసుపుస్తకాలు ఇవ్వాలని నిర్ణయించింది. ఈ క్రమంలో ఆయా భూములపై కొనుగోలు చేసుకున్న రైతులకు శాశ్వత హక్కులను కల్పించాలని ప్రభుత్వం 2016 జూన్‌లో సాదాబైనామా పథకాన్ని ప్రారంభించింది. ఈ ప్రక్రియ ఏడాది దాటినా నేటికీ ఓ కొలిక్కి కాలేదంటే అతిశయోక్తి కాదు.

- సాదాబైనామా పేరిట ఉచిత పట్టా, రిజిస్ట్రేషన్లకు శ్రీకారం చుట్టిన ప్రభుత్వ లక్ష్యానికి జిల్లా రెవెన్యూ యంత్రాంగం గండికొడుతోంది. తెల్లకాగితాలపై జరిపిన భూ క్రయవిక్రయాలకు చట్టబద్ధత కల్పించాలన్న సదాశయానికి అధికారుల నిర్లక్ష్యం చిన్న, సన్నకారు రైతులకు లబ్ధి చేకూర్చలేకపోతోంది. జిల్లాలో ఆయా సర్వే నంబర్లలోని తమ భూములకు చట్టబద్ధత కలించాలని దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటి వరకు కొన్నింటికి మాత్రమే ఆమోదించినా పట్టాల కోసం పేరుమార్పిడి (మ్యూటేషన్) చేసినా ఏ ఒక్కరికి రిజిస్ట్రేషన్ కాకపోవడం అధికారుల సమన్వయలోపానికి అద్దం పడుతోంది.

అన్నదాతల ఆశలకు గండి : పట్టాలు ఇస్తే బ్యాంకు రుణాలు పొందుతామన్న అన్నదాతల ఆశయాలకు గండిపడింది. రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించి ఏడాది దాటినా ఇప్పటి వరకు ఏ ఒక్క రైతుకు పట్టాలు ఇచ్చిన దాఖలాలు లేకపోవడం సాదాబైనామాల చట్టబద్ధత ప్రక్రియలో కొనసాగుతున్న నత్తనడకకు తార్కాణంగా చెప్పొచ్చు. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో రైతులకు అన్యాయం జరుగుతోంది. గ్రామాల్లో చాలామంది పూర్వకాలం నుంచే ఇతరుల భూములను కొనుగోలు చేసి సాగు చేసుకుంటున్నారు. అవగాహన లోపం, రిజిస్ట్రేషన్ ఛార్జీల భారం వల్ల ఆ కాలంలో గ్రామ పెద్దల సమక్షంలో కేవలం తెల్లకాగితాలపై ఒప్పందం రాసుకునే వారు. రెవెన్యూ రికార్డుల్లో పేర్లు మారేవి కావు. దీంతో కాలక్రమంలో అవి వివాదాలకు దారి తీస్తున్నాయి. దీంతో రైతులు తహశీల్దారు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

పైసలిస్తేనే పనిలో వేగం పెరుగుతోంది : సాదాబైనామా క్రమబద్ధీకరణకు దరఖాస్తుల పరిష్కారంలో కొందరు రెవెన్యూ సిబ్బంది తమ చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. చాలా మండలాల్లో కొన్ని దరకాస్తుల ఆమోదం వెనక కొంతమంది కిందిస్థాయి రెవెన్యూ సిబ్బంది హస్తం ఉన్నట్లుగా విమర్శలు వినిపిస్తున్నాయి. రెవెన్యూ దస్త్రాల్లో పాత తేదీల్లో ఆయా భూములను సాగుచేస్తున్నట్లుగా పత్రాలు సృష్టించి దరఖాస్తుదారుల నుంచి భారీగా డబ్బు వసూలు చేశారన్న ఆరోపణలు లేకపోలేదు. ఇప్పుడు కూడా ఆమోదించిన దరఖాస్తుల్లో కొందరు అర్హులుగా ఉన్నప్పటికీ విచారణ పేరిట జాప్యం చేస్తున్నారనే వాదన ఉంది. మరో వైపు డబ్బులు ఇచ్చిన వారికి పట్టాలు ఇచ్చేలా అవి పక్కన బెడుతున్నారని రెవెన్యూ వర్గాల్లోనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

జిల్లాలో ఇదీ పరిస్థితి

జిల్లావ్యాప్తంగా మొత్తం 8,184 సర్వే నంబర్ల పరిధిలో 5,674 సాదాబైనామా దరఖాస్తులు అందాయి. వీటిలో 8,184 సర్వే నంబర్ల పరిశీలన పూర్తి అయ్యింది. 7 సర్వే నంబర్ల పరిధిలో వచ్చిన దరఖాస్తులు మొదట్లోనే తిరస్కరించగా 5 అంతర్జాలంలో డబుల్ ఎంట్రీలుగా నమోదు అయ్యాయి. 8172 సర్వే నంబర్ల పరిధిలో అధికారులు నోటీసులు జారీ చేశారు. ఇందులో 5170 సర్వే నంబర్లు తిరస్కరించారు. 3014 సర్వే నంబర్ల పరిధిలో వచ్చిన దరఖాస్తుల క్రమబద్ధీకరణకు అధికారులు పచ్చజెండా ఊపారు. దీనిలో ఇప్పటి వరకు 3019 ఫాం-13 బీ జనరేట్ చేయగా.. అందులో 2952 అంతర్జాలంలో అప్‌లోడ్ చేశారు. యాజమాన్య హక్కు పత్రాలు అందజేసేందుకు ఇప్పటి వరకు 2014 దరఖాస్తులను పట్టామార్పిడి ప్రక్రియ పూర్తి చేయగా.. ఇంకా ఒక వెయ్యి దరఖాస్తులను పట్టామార్పి చేయాల్సి ఉంది. ఇందులోనూ పట్టామార్పిడికి అంతర్జాలంలో సమగ్ర వివరాలు పొందుపర్చే వాటిలో తప్పుల తడకగా కొన్నింటిని నివేదించినట్లు తెలుస్తోంది.



- ఈ చిత్రంలో కన్పిస్తున్న వ్యక్తి పేరు రాయిని మాసన్న. తండ్రి రాయిని చిన్నసాయన్న 35 ఏళ్ల కిందట గండీడ్ మండలం కొండాపూర్ గ్రామంలోని సర్వే నంబరు 10లో రెండు ఎకరాల భూమి ఇద్దరి వద్ద కొనుగోలు చేశారు. అప్పట్నుంచి ఆ భూమి కాస్తులో ఉన్నారు. సాదాబైనామాల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం అవకాశం కల్పించడంతో దరఖాస్తు చేసుకుని సమగ్ర వివరాలు అందించారు. అధికారులు విచారణ చేసి సాదాబైనామా క్రమబద్ధీకరణకు అర్హుడిగా తేల్చుతూ అంతర్జాలంలో 13బీ కూడా అప్‌లోడ్ చేశారు. పట్టామార్పిడి చేసే సందర్భంలో తాత్సారం చేస్తున్నారు. దీంతో రాయిని మాసన్న సాదాబైనామా క్రమబద్ధీకరణకు ఏడాదిగా అధికారుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ప్రస్తుతం రాయిని మాసన్న జిల్లా కేంద్రంలోని దొడ్డలోనిపల్లిలో ఉంటూ హమాలీ పనిచేస్తూ తన ఇద్దరు కుమార్తెలను చదివిస్తున్నారు. గండీడ్ మండల తహశీల్దారు కార్యాలయం చుట్టూ తిరిగేందుకు నానా పాట్లు పడుతున్నాడు.

అందరికీ న్యాయం చేస్తాం.. : ప్రస్తుతం రెవెన్యూశాఖ సిబ్బంది భూమి వివరాల సమగ్ర సర్వేలో ఉన్నారు. దీంతో సాదాబైనామాల పరిష్కారంలో జాప్యం అవుతోంది. అర్హత ఉన్న అందరికీ న్యాయం చేస్తాం. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

- కె.వెంకటేశ్వర్లు, డీఆర్వో, మహబూబ్‌నగర్

ఫతేక్లబ్ జట్టుకు ఇద్దరు జిల్లా క్రీడాకారులు

మహబూబ్‌నగర్ (క్రీడలు), న్యూస్‌టుడే : హైదరాబాద్ ఫతేక్లబ్ అండర్-13 జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించేందుకు జిల్లా నుంచి ఇద్దరు ఫుట్‌బాల్ క్రీడాకారులు ఎంపికయ్యారు. జిల్లా కేంద్రానికి చెందిన సాయి కృష్ణ, సాయిరాం అండర్-13 ఫతేక్లబ్ తరఫున పోటీల్లో పాల్గొనేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. వీరిని ఆదివారం ఫుట్‌బాల్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్పీ వెంకటేశ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గజానంద్, సీనియర్ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు వడెన్న, నగేశ్, నికేశ్, భాను కిరణ్ అభినందించారు.

బీసీల సమస్యలు కేంద్రం దృష్టికి

బీసీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణుడు

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం దృష్టికి బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలను తీసుకెళ్లామని బీసీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణుడు అన్నారు. ఆదివారం ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసనలు, బీసీ ఉద్యోగ, ఉపాధ్యాయులతో సదస్సులతో పాటు ప్రధానమంత్రిని కలిసి వినతి పత్రం అందించామన్నారు. ఓబీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్ కల్పించాలని, బీసీలకు ఉన్న రిజర్వేషన్‌లను 52 శాతానికి పెంచాలని కోరినట్లు చెప్పారు. వివిధ శాఖల్లో పని చేస్తున్న బీసీ ఉద్యోగులు అంతా సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. పదోన్నతుల్లో రిజర్వేషన్‌లతో పాటు క్రిమిలేయర్ విధానం రద్దు కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. సమావేశంలో సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివకుమార్, గురుప్రసాద్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాములు, రమేష్, కార్యనిర్వాహక కార్యదర్శి రాఘవేందర్, నాయకులు గంగాధర్, రాజు, గోపాల్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ సంక్షేమ నిధి రుణాలకు 27 గడువు

కలెక్టరేట్ : ఉద్యోగ సంక్షేమ నిధి నుంచి 2017-18 ఆర్థిక సంవత్సరానికి రుణాలు పొందేందుకు గాను ఖజానా శాఖ నుంచి వేతనాలు పొందే నాలుగు జిల్లాల్లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా కోశాగార ఉప సంచాలకుడు బి.వెంకన్న ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుల స్వీకరణకు ఈ నెల 27 వరకు గడువు ఉందని, ఆ రోజు సాయంత్రం లోపు దరఖాస్తులు జిల్లా ఖజానా కార్యాలయం, మహబూబ్‌నగర్‌కు చేరేలా పంపాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

సెప్టెంబర్ 1న సామూహిక సెలవులు

సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు బాలస్వామి

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : కాంట్రిబ్యూటరీ పింఛను పథకం వర్తిస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు అందరూ సెప్టెంబర్ 1వ తేదీన సామూహిక సెలవులు పెడుతున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు బాలస్వామి తెలిపారు. ఆదివారం ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సామూహిక సెలవుల గోడపత్రికను విడుదల చేశారు. ప్రభుత్వం వెంటనే పాత పింఛను విధానం అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం డెత్ కమ్ రిటైర్‌మెంట్ గ్రాట్యూటీ ప్రకటించి చనిపోయిన సీపీఎస్ ఉద్యోగుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని అన్నారు. 1వ తేదీన జిల్లా కేంద్రంలో నిర్వహించే నిరసన కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే 653, 654, 655 ఉత్తర్వులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామస్థాయి నుంచి ఆందోళనలు నిర్వహించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి రాఘవేంద్రాచారి, అసోసియేట్ అధ్యక్షుడు జ్ఞానేశ్వర్‌రెడ్డి, నాయకులు పాండుగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, ప్రవీణ్‌కుమార్, విష్ణువర్ధన్, రఘువరెడ్డి, ఖాదర్, పరమేష్, రమేష్, గోపాల్, మల్లేష్, కృష్ణరెడ్డి, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

నీళ్లు, నిర్వాసితుల కోసం సంఘటిత పోరాటాలు

నేడు అన్ని పార్టీలు, సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం ➪ రాజకీయ ఐకాస ఛైర్మన్ రాజేందర్‌రెడ్డి

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : జిల్లాకు రావల్సిన సాగునీరు.. భూములు కోల్పోయిన నిర్వాసితులకు పరిహారం విషయంలో సంఘటిత పోరాటాలకు సిద్ధం అవుతున్నట్లు రాజకీయ ఐకాస ఛైర్మన్ రాజేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం టీఎన్జీవోస్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దీనిపై చర్చించేందుకు సోమవారం రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీనికి రాజకీయ ఐకాస ఛైర్మన్ ఆచార్య కోదండరామ్, పాలమూరు అధ్యయన వేదిక అధ్యక్షుడు ఆచార్య హరగోపాల్ హాజరు అవుతున్నట్లు చెప్పారు. అన్నపూర్ణ గార్డెన్‌లో నిర్వహించే కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీలు, సంఘాలను ఆహ్వానించామన్నారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం రెండుగా విభజించి పనులు చేపట్టాలని కోరారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎత్తిపోతలు, ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేయాలని అన్నారు. ప్రాజెక్టుల కోసం భూములు కోల్పోయిన రైతులకు భూమికి భూమితో పాటు ఇంటికి ఒక ఉద్యోగం ఇవ్వాలని డిమాండ చేశారు. డిండి ద్వారా నల్గొండ జిల్లాకు నీళ్లు తీసుకెళ్లే ప్రయత్నాన్ని అడ్డుకోవాల్సిన అవసరం ఉందని వక్కాణించారు. కృష్ణా నీటిని ఎక్కువగా నల్గొండ జిల్లా వాడుకుంటోందని, మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలకు న్యాయమైన వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇది వరకు అన్ని పార్టీలు, సంఘాలు ఎవరికి వారు ఆందోళనలు చేశాయని, ఇక కలిసి సంఘటిత పోరాటాలు చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువస్తామని అన్నారు. పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ రాఘవాచారి మాట్లాడుతూ... కృష్ణా నది నీటిలో ఎక్కువ భాగం నల్గొండ వాడుకుంటుందని, ఇప్పుడు మళ్లీ డిండి ద్వారా జిల్లాకు నీరు తీసుకెళ్లడం సరికాదని అన్నారు. ఇక్కడ సాగునీరు లేక రైతు కుటుంబాలు వలస వెళ్తున్న పరిస్థితులను పాలకులు గుర్తించాలని చెప్పారు. ఇది వరకు కట్టిన ప్రాజెక్టులలో భూములు సేకరించి సరైన పరిహారం ఇవ్వపోవడంతో పాటు కనీసం ఉద్యోగాలు సైతం ఇవ్వలేదని అన్నారు. ఫలితంగా శ్రీశైలం ముంపు బాధితులు ఇప్పటికీ ఆందోళన చేస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో శాస్త్రీయంగా ప్రాజెక్టుల నిర్మాణం జరగడంతో పాటు పరిహారం సైతం అందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. సమావేశంలో పాలమూరు అధ్యయన వేదిక సహ కన్వీనర్ వెంకటేశ్వర్లు, రాజకీయ ఐకాస సహ ఛైర్మన్ బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాజేందర్‌రెడ్డి

ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలి

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి సర్వీసు నిబంధనలు రూపొందించి వెంటనే పదోన్నతుల ప్రక్రియ చేపట్టాలని బహుజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు పి.చెన్నయ్య కోరారు. ఆదివారం ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. డీఎస్సీ నిర్వహించి వెంటనే ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులు ఉన్నత చదువులు చదివేందుకు అవకాశం ఇవ్వాలని అన్నారు. కాంట్రిబ్యూటరీ పింఛను విధానం రద్దు చేసి పాత విధానం అమలు చేయాలని కోరారు. పీఆర్సీని వెంటనే ఏర్పాటు చేసి సకాలంలో ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులను నేరుగా సస్పెన్షన్ చేయకుండా సీసీఏ నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వెల్‌నెస్ కేంద్రాలను ఏర్పాటు చేసి, పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందే విధంగా చూడాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు ఉన్నత చదువులు చదివేందుకు అవకాశం ఇవ్వాలని జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట నిరసన తెలుపడంతో పాటు ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని అన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కె.చెన్నయ్య, గౌరవ అధ్యక్షుడు అబ్దుల్ బారి, ఉపాధ్యక్షులు ఇసువయ్య, రమేష్, రాములు, సత్తయ్య, ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్ పాల్గొన్నారు.









పర్యాటక లోకం.. త్రివర్ణ శోభితం

- రామోజీ ఫిల్మ్‌సిటీలో ఫ్రీడం ఫెస్ట్ వేడుకలు
- 15వ తేదీ వరకు ప్రత్యేక సంబరాలు



Freedom Fest 11th-15th Aug
RAMOJI FILM CITY
మరిన్ని వివరాలకు..
హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్ : 80080 35525, 93913 64912
● టోల్ ఫ్రీ నంబరు : 1800 4250 9999లో సంప్రదించవచ్చు.
www.ramojifilmcity.com సందర్శించవచ్చు.

అబ్దుల్లాపూర్‌మెట్, న్యూస్‌టుడే: వినోదం.. విహారానికి తోడు ప్రత్యేక కార్యక్రమాల సందడితో రామోజీ ఫిల్మ్‌సిటీలో ఫ్రీడం ఫెస్ట్ వేడుకలు ఆకాశాన్నంటుతున్నాయి. ఈ నెల 11వ తేదీన ప్రారంభించిన సంబరాల్లో ఆబాలగోపాలం ఆహ్లాదకరంగా గడుపుతున్నారు. స్వాతంత్ర్య స్ఫూర్తిని చాటే ప్రత్యేక కార్యక్రమాలలో పర్యాటకులు పాలుపంచుకొంటూ ఆనంద తీరాలను చవిచూస్తున్నారు. ప్రకృత రమణీయ అందాలను వీక్షిస్తూ ప్రత్యేక వినోద కార్యక్రమాలను సందర్శకులు ఆస్వాదిస్తున్నారు.



మైమరపించేలా.. స్వాతంత్ర్య స్ఫూర్తిని చాటేలా కళాకారుల ప్రదర్శనలు.. సంభ్రమాశ్చర్యాలకు గురిచేసే వినోద కార్యక్రమాలు.. బాహుబలి ఫేం గాయకుల గానామృతం.., ఢీ జోడి నృత్యాలు, దూల్ బీట్స్, థిమాటిక్ పాటలు, నృత్యాలతో రామోజీ ఫిల్మ్‌సిటీలో స్వేచ్ఛా వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. దేశ నలుమూలల నుంచి పర్యాటకులు తరలివచ్చి ఈ వేడుకల్లో పాలుపంచుకుంటూ మరిచి పోలేని మధురానుభూతిని సొంతం చేసుకుంటున్నారు. ఇంకెందుకు ఆలస్యం మీరు సైతం ఈ ఫ్రీడం ఫెస్ట్ సంబరాలలో భాగస్వాములై ఆనందోత్సవాలను ఆస్వాదించేందుకు తరలిరండి మరి..

సందర్శనకు ఎన్నెన్నో అవకాశాలు... రామోజీ ఫిల్మ్‌సిటీ ఫ్రీడం ఫెస్ట్ సంబరాలలో పర్యాటకులు పాలుపంచుకొని ఆనందించేందుకు వీలుగా పలు ప్రత్యేక ప్యాకేజీల్లో ఫిల్మ్‌సిటీకి ఆహ్వానిస్తున్నారు. ఫ్రీడం ఫెస్ట్ రామోజీ స్టార్ ఎక్స్‌పీరియన్స్ ప్యాకేజీ, ఫ్రీడం ఫెస్ట్ డే టూర్ ప్యాకేజీలతో పాటు ఫిల్మ్‌సిటీలోనే ఉంటూ వేడుకల సందడిని ఆద్యంతం ఆనందించేందుకు పలు ప్రత్యేక ప్యాకేజీలు పర్యాటకుల కోసం అందుబాటులో ఉంచారు. లగ్జరీ హోటల్ సితార, కంఫర్ట్ హోటల్ తార, ఎకనామిలో శాంతినికేతన్‌లలో బస చేసేందుకు అవకాశం కల్పిస్తున్నారు. వెంటనే సకుటుంబ సమేతంగా వేడుకలకు తరలివచ్చి ఆనందలోకాల్లో విహరించండి.



గట్టు జలాశయం ఎడమవైపున ఎత్తు పెంచాలి

ప్రతిపాదిత ప్రాంతం పరిశీలించిన కన్సల్టెంట్



గట్టు ఎత్తిపోతల పథకం చిత్రపటాన్ని పరిశీలిస్తున్న ఇంజినీరింగ్ కన్సల్టెంట్ హన్మంత్‌రెడ్డి

గద్వాల కలెక్టరేట్, న్యూస్‌టుడే : గట్టు ఎత్తిపోతల పథకం ప్రతిపాదిత ప్రాంతం గట్టు మండలం పెంచికల్‌పాడులో ఆదివారం ప్రభుత్వ ఇంజినీరింగ్ కన్సల్టెంట్ హన్మంత్‌రెడ్డి పరిశీలించారు. రిజర్వాయర్‌కు ఎడమవైపున గుట్ట వద్ద కొద్దిగా ఎత్తు పెంచాలని సూచించారు. ఇన్‌టేక్ వెల్, పైపుల ఏర్పాటు, కాలువలు ఇతర నిర్మాణాల ప్రాంతాలను ఆయన సందర్శించి చిన్నచిన్న మార్పులు, చేర్పులను తుది అంచనాలో చేర్చాలని సర్వేను చేపడుతున్న సాయిగణేష్ ఏజెన్సీ ఇంజినీర్లను ఆదేశించారు. కన్సల్టెంట్ హన్మంతురెడ్డికి గట్టు ఎత్తిపోతల పథకం ప్రాధాన్యం, నిర్మాణం వల్ల జరిగే ప్రయోజనాలు, ఎత్తిపోతల పథకం డిజైన్ గురించి నెట్టెంపాడు డీఈఈ రహీముద్దీన్ వివరించారు. కార్యక్రమంలో ఏజెన్సీ ఇంజినీర్లు, నెట్టెంపాడు ఏఈఈలు పాల్గొన్నారు. కన్సల్టెంట్ సూచించిన వాటిని తుది అంచనాలో చేర్పులు చేసి ముఖ్య ఇంజినీర్ ఖగేందర్‌కు రోజుల వ్యవధిలోనే పంపనున్నారు. సీఈ ఆమోదం తెలుపగానే తుదిరూపం ఇచ్చేందుకు హైదరాబాద్‌లోని డిజైన్స్ విభాగానికి గట్టు ఎత్తిపోతల అంచనాను పంపుతారు. అక్కడ ఆమోదం అనంతరం ఈఎస్‌సీకి పంపనున్నారు. దీంతో గట్టు ఎత్తిపోతల పథకంకు ప్రభుత్వ మంజూరీ అనుమతి రావడానికి నెల వరకు సమయం పట్టవచ్చని ఇంజినీర్లు తెలిపారు.

స్వాతంత్ర్య వేడుకలకు మంత్రి తలసాని రాక

గద్వాల గ్రామీణం, న్యూస్‌టుడే : జిల్లా కేంద్రంలో నిర్వహించే స్వాతంత్ర్య వేడుకలకు ముఖ్య అతిథిగా పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ హాజరుకానున్నారు. సోమవారం సాయంత్రం అలంపూర్‌కు చేరుకుని జోగులాంబ అమ్మవారిని దర్శించుకోనున్నారు. అక్కడే ఉండి, 15వ తేదీన ఉదయం రోడ్డు మార్గాన జిల్లా కేంద్రంలో నిర్వహించే స్వాతంత్ర్య వేడుకలకు హాజరు కానున్నారు.

జూరాలకు స్థిరంగా వరద

ధరూరు : జూరాల జలాశయానికి వస్తున్న ప్రవాహం స్థిరంగా కొనసాగుతోంది. అధికారుల సమాచారం మేరకు.. జలాశయంలోకి 3,659 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. జలాశయం నుంచి ఎత్తిపోతలు, కుడి, ఎడమ కాల్వలకు 4,712 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. నీటి నిల్వ 7.03 టీఎంసీల నుంచి 6.93 టీఎంసీలకు తగ్గింది. ఆల్మట్టి జలాశయంలోకి వరద శనివారం ఉదయం నుంచి కొంత పెరిగింది. 6003 క్యూసెక్కుల వరద చేరుతోంది. జలాశయం నుంచి 6003 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. నారాయణపూర్ జలాశయంలోకి సైతం నీటి రాక కొంత పెరిగింది. 4,163 క్యూసెక్కుల వరద చేరుతోంది. జలాశయం నుంచి పంట కాల్వలకు మాత్రం నీటిని వదులుతున్నారు. జూరాలకు నీటి రాక మరికొంత తగ్గితే ఎత్తిపోతల పథకాల ద్వారా నీటి తోడివేత నిలిపి వేసే అవకాశం ఉందన్నారు.

VRO VRA కానిస్టేబుల్స్ Jr.Asst Forest
ఫ్రీ స్కాలర్ షిప్ టెస్ట్
హైద్రాబాద్ ఫ్యాకల్టీచే వనపర్తిలో MEGA 16-Aug-17@9.30am
DEMO MBNRలో 16-Aug-17@4pm
శ్రీ పాలమూరు
9490004450, 9885373130 ACADEMY

గుర్రంగడ్డ వద్ద బ్యారేజీ నిర్మించాలి



సమావేశంలో మాట్లాడుతున్న తెదేపా జిల్లా కన్వీనర్ రామచంద్రారెడ్డి

అయిజ, న్యూస్‌టుడే : ప్రభుత్వం ప్రజలను గొర్రె, బర్రెల పథకాల ద్వారా తాత్కాలికంగా సంతృప్తి పరచేందుకు ప్రయత్నిస్తుందే తప్ప శాశ్వత పరిష్కారాన్ని ఆలోచించడం లేదని తెదేపా జిల్లా కన్వీనర్ రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన వాటిని విస్మరించి ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తుండటం సరికాదన్నారు. కృష్ణానదిలో ద్వీపంగా ఉన్న గుర్రంగడ్డ దగ్గర బ్యారేజీ నిర్మిస్తేనే నడిగడ్డకు తాగు, సాగునీటితోపాటు రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. ఆదివారం అయిజ పాతబస్టాండు సమీపంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నడిగడ్డకు ఒకవైపు కృష్ణా, మరోవైపు తుంగభద్ర నదులు ఉన్నా తాగు, సాగునీటికి ఇబ్బందులు తప్పడం లేదని వాపోయారు. ఇలాంటి ప్రధాన సమస్యను అధిగమించాలంటే బ్యారేజీ నిర్మాణం తప్పదని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని వివరించారు. రాష్ట్రంలో ఏం జరుగుతుందనేది ప్రజలు గమనిస్తూనే ఉన్నారని వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఆయన విమర్శించారు. ఉద్యోగాల ప్రకటన చేయకుండా విద్యార్థులు, నిరుద్యోగులను మోసం చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో నిరుద్యోగుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందన్నారు. వీటన్నింటినీ ప్రజల దృష్టికి తీసుకెళ్లి చైతన్య పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు సుధాకర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు ఉప్పల వెంకటేశ్, నాయకులు దేవరాజు, వీరేశ్‌గౌడ్, మాలిక్ బాషా, శ్రీనివాసులు, విజయ్‌గౌడ్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

D.S.C-S.G.T 2వ బ్యాచ్
"ప్రకటనలు చూసికాదు ఫలితాలను చూసి చేరండి"
31 సంవత్సరములుగా జిల్లాలో పటిష్టంగా నడుస్తున్న ఏకైక సంస్థ...
T.E.T-17 ఫలితాలలో స్టేట్ 1st, 4th, 9th ర్యాంకులు సాధించిన ఏకైక సంస్థ
మా సంస్థలోనే బోధించే పర్మినెంట్ ఫ్యాకల్టీ. ప్రతిరోజు 2 పరీక్షలు నిర్వహించే ఏకైక సంస్థ
మా ఫ్యాకల్టీ
P.I.E- జంగం విశ్వనాథ్ (శ్రీ విద్యా పబ్లికేషన్), Tri-Method: శ్రీ వేణు (Young డైనమిక్ ఫ్యాకల్టీ)
Maths: శ్రీ కడియాల విశ్వనాథ్ (Short Cut స్పెషలిస్ట్). లింగదాస్, శ్రీ లక్ష్మయ్య
Social: శివకుమార్, రమణారెడ్డి, కుర్మయ్య, నగేష్, తెలుగు: శ్రీ హన్మంత్, శ్రీ గణేష్ గార్లు
English: వంశీకృష్ణ, యాదగిరి గారు, Science: ఓబులప్ప, రాము
నేటి తరగతి: P.I.E శ్రీ జంగం విశ్వనాథ్ గారిచే ఉదయం 10 గం॥లకు
S.G.T- స్పెషల్ బ్యాచ్‌లు ఉ॥10 గం॥ లకు & సాయంత్రం 5 గం॥లకు
సత్యం కోచింగ్ సెంటర్
చైతన్య జూనియర్ కాలేజి, శెట్టి కాంప్లెక్స్ దగ్గర, మహబూబ్‌నగర్, 9440744469